RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 266, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 31 - డిసెంబర్ - 2025 , వెల రూ.5/-

## శంకరగుప్తం మేజర్ డ్రెయిన్

### ఆధునికీకరణ పనులకు పవన్ కల్యాణ్ శంకుస్థాపన



- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్
- రూ. 20.77 కోట్ల అంచనా వ్యయంతో శంకరగుప్తం డ్రెయిన్ పనులకు

## ట్రాన్స్‌జెండర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

- స్వయం ఉపాధి కోసం రూ.75 వేల వరకు ఆర్థిక సాయం
- నూటికి నూరు శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు

## భారీగా ఆయుధాలు కొనుగోలు చేయనున్న భారత్

- రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన డీఏసీ సమావేశం



- రూ.79 వేల కోట్ల ఆయుధ కొనుగోళ్లకు డీఏసీ ఆమోదం
- త్రివిధ దళాలకు ఆధునిక ఆయుధాలు, యాంటీ-డ్రోన్ వ్యవస్థలు

# అవసరమైతే మరో వారం పొడిగిస్తాం

- కానీ 2, 3, 5 తేదీల్లో మరో 3 రోజులు నిర్వహణకు మాత్రమే సర్కారు సుముఖత?
- సమావేశాల నిర్వహణ తీరుపై బీఏసీ భేటీలో సుదీర్ఘ చర్చ
- 15 రోజుల పాటు జరపాలని బీఆర్ఎస్ పట్టు
- వీలైనన్ని ఎక్కువ రోజులు జరపాలన్న బీజేపీ, ఎంఐఎం
- కృష్ణా నదీ జలాలు, ఈజీఎస్ పేరు మార్పుపై చర్చించే అవకాశం



హైదరాబాద్: రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాలను వారం రోజుల పాటు నిర్వహించాలని జరిగిన అసెంబ్లీ బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. అవసరమయ్యే పక్షంలో మళ్లీ బీఏసీ సమావేశం నిర్వహించి మరో వారం పాటు పొడిగించాలని భావిస్తున్నట్లు తెలిసింది. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. స్పీకర్ చాంబర్‌లో ఆయన అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు శాసనసభా వ్యవహారాల మిగతా.. 2లో



## 2026 ప్రారంభంలోనే పీఎస్ఎల్‌వీ సీ62 ప్రయోగం!

- 2026 జనవరి 5న గాని లేదా 10న నిర్వహించేందుకు సిద్ధం
- ఈ నెల 26న ఈవోఎస్-ఎన్1 (అన్వేష్) ఉపగ్రహం షార్ కేంద్రానికి చేరుకుంది
- క్లీన్ రూమ్‌లో శాస్త్రవేత్తలు పరీక్షలు నిర్వహించి రాకెట్‌కు అనుసంధానం చేయనున్నారు

సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లోని మొదటి ప్రయోగవేదిక నుంచి పీఎస్ఎల్‌వీ సీ62 మిగతా.. 2లో



## ఢిల్లీ గగనతలంపై ‘సుదర్శన చక్రం’..

### కేంద్రం గ్రీన్ సిగ్నల్..!

- దేశ రాజధాని ఢిల్లీలోని కీలక వీఐపీ-89 జోన్‌లో గగనతల భద్రత కోసం కేంద్రం కీలక నిర్ణయం
- దేశీయ సమీకృత ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్స్ కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- ఈ గగనతల రక్షణ వ్యవస్థ విలువ దాదాపు రూ.5,181 కోట్లు ఉంటుంది

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని కీలక వీఐపీ-89 జోన్‌లో గగనతల భద్రత కోసం కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దేశీయ సమీకృత ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్స్ కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనం వెల్లడించింది. మిగతా.. 2లో



## సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఈ అంశంపై దృష్టి పెట్టారు

- సంక్రాంతి రద్దీ.. హైదరాబాద్-విజయవాడ హైవేపై ట్రాఫిక్‌జామ్ కావొద్దు: మంత్రి కోమటిరెడ్డి
- గతంలో ఎదురైన అనుభవాల దృష్ట్యా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్: సంక్రాంతి నేపథ్యంలో జాతీయ రహదారులపై ట్రాఫిక్ రద్దీ నివారణకు చేపట్టాల్సిన చర్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మిగతా.. 2లో

## గోదావరి- బనకచర్లపై గట్టిగా పోరాడింది మేమే



- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతుంది
- “బనకచర్ల విషయంలో కేంద్రం ఏర్పాటు చేసిన సమావేశానికి వెళ్లొద్దని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించాం
- సమావేశానికి వెళ్లనని చెప్పిన సీఎం.. మీటింగ్‌కు వెళ్లి సంతకం చేశారు

హైదరాబాద్: గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతుందని గట్టిగా పోరాటం చేశామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మిగతా.. 2లో

# 26 నుంచి 28కి పెరిగిన జిల్లాల సంఖ్య

### 31న తుది నోటిఫికేషన్.జనవరి 1 నుంచి పాలన

- కొత్త జిల్లాలు పోలవరం, మార్కాపురం
- అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లె
- అన్నమయ్య జిల్లాలోనే రాయచోటి నియోజకవర్గం
- కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లు, ఒక మండలం
- పలు రెవెన్యూ డివిజన్లలో మార్పులు, చేర్పులు




అమరావతి: కొత్తగా పోలవరం, మార్కాపురం జిల్లాల ఏర్పాటుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. అన్నమయ్య జిల్లాను కొనసాగిస్తూనే.. జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మార్చే ప్రతిపాదనకు పచ్చజెండా ఊపింది. ప్రస్తుతం ఈ జిల్లాలో ఉన్న రాజంపేట నియోజకవర్గాన్ని వైఎస్సార్ కడప జిల్లాలోకి, రైల్వేకోడూరును తిరుపతి జిల్లాలో కలపాలని నిర్ణయించింది. రాయచోటి నియోజకవర్గం అన్నమయ్య జిల్లాలోనే ఉంటుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన మిగతా.. 2లో

## గతేడాది కంటే అదనంగా 8 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు

- ప్రస్తుత ఖరీఫ్‌లో మొత్తం 34.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం
- ‘5.59 లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.8,206 కోట్లు చెల్లించాం
- రైతులు నష్టపోకుండా మద్దతుధర అందించాం
- కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతో అనేకమంది పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నారు



అమరావతి: గతేడాది కంటే ఈ ఖరీఫ్‌లో రైతుల నుంచి ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేశామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్‌లో మొత్తం 34.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని పేర్కొన్నారు. సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ‘5.59 లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు మిగతా.. 2లో

# పహల్గాం దాడిని కేంద్రమే జరిపించిందా?

- అమిత్ షా ఆరోపణలకు దీదీ ఘాటు కౌంటర్
- బెంగాల్‌లో ఉగ్రవాద స్థావరాలు ఉన్నాయని, ఉగ్రవాదులు ఇక్కడ ఆశ్రయం పొందుతున్నారు
- ఆ లెక్కన జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదులు లేరంటే.. పహల్గాం దాడి ఎలా జరిగింది?
- దేశ రాజధానిలో జరిగిన దాడికి కారణం ఎవరు?





ఢిల్లీ: ఉగ్రవాద నెట్‌వర్క్‌లకు పశ్చిమ బెంగాల్ అడ్డాగా మారిందన్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆరోపణలకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మిగతా.. 2లో



### చొరబాటుదారుల

## సమస్యకు కాంగ్రెసే కారణం

గువాహటి: చొరబాటుదారుల్ని ఏరివేసే ప్రభుత్వాన్నే ఎన్నుకోవాలని అస్సాం ప్రజలకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విజ్ఞప్తి చేశారు. వచ్చే ఏడాది మార్చి-ఏప్రిల్‌లలో అస్సాంలో జరగబోయే శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ మేరకు పిలుపునిచ్చారు. గువాహటిలో, నాగావ్ జిల్లాలో పలు అభివృద్ధి పనుల్ని ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బోర్దువాలో జరిగిన మరో సభలో మాట్లాడారు.

మిగతా.. 2లో

# 26 నుంచి 28కి పెరిగిన జిల్లాల సంఖ్య

మొదటి పేజి తరువాయి

సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం.. జిల్లాల పునర్విభజనపై విస్తృతంగా చర్చించి ఆమోదం తెలిపింది. కొత్తగా 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుతోపాటు.. కర్నూలు జిల్లా ఆదోని మండలాన్ని రెండుగా విభజించనున్నారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ గ్రామం పేరును వాసవీ పెనుగొండగా మార్చనున్నారు. గూడూరు నియోజకవర్గంలోని మూడు మండలాల్ని శ్రీపొట్టి శ్రీరాములు జిల్లాలో కలిపారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నుంచి కందుకూరు, బాపట్ల జిల్లా నుంచి అద్దంకి నియోజకవర్గాలు ప్రకాశం జిల్లాలో కలవనున్నాయి. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలతోపాటు పలుచోట్ల మార్పులు, చేర్పులపై ఈ నెల 31న తుది నోటిఫికేషన్ జారీ కానుంది. జనవరి 1 నుంచి పాలన ప్రారంభం అవుతుంది. మొత్తంగా రాష్ట్రంలోని జిల్లాల సంఖ్య ప్రస్తుతం ఉన్న 26 నుంచి 28కి పెరిగింది.

ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు జిల్లాలోకి.. మూడు మండలాలతో గూడూరు రెవెన్యూ డివిజన్..

ప్రస్తుతం తిరుపతి జిల్లాలోని గూడూరు రెవెన్యూ డివిజన్‌లో మార్పులు, చేర్పులు చేశారు. గూడూరు, చిల్లకూరు, కోట మండలాలతో కూడిన గూడూరు రెవెన్యూ డివిజన్‌ను నెల్లూరు జిల్లాలో కలుపుతున్నారు. ఈ డివిజన్‌లో మిగిలే మండలాల్లో.. వాకాడు, చిట్టమూరును సూళ్లూరుపేట డివిజన్‌లో, బాలాయపల్లె, దక్కిలి, వెంకటగిరి మండలాల్ని శ్రీకాళహస్తి డివిజన్‌లో కలుపుతారు. కలువాయి మండలం ఆత్మకూరు రెవెన్యూ డివిజన్‌లో, రాపూరు, సైదాపురం మండలాలు నెల్లూరు డివిజన్‌లోనే కొనసాగించనున్నారు.

రెవెన్యూ డివిజన్లలో మార్పులు, చేర్పులివే

అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం రెవెన్యూ డివిజన్‌లోని మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం మండలాలు తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం డివిజన్‌లో కలుపుతారు. కందుకూరు రెవెన్యూ డివిజన్‌లోని కొండాపురం, వరికుంటపాడు మండలాల్ని శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలి రెవెన్యూ డివిజన్‌లో విలీనం చేస్తారు. కందుకూరు రెవెన్యూ డివిజన్‌లో మిగిలే 5 మండలాల్ని ప్రకాశం జిల్లాలో విలీనం చేస్తారు. శ్రీకాకుళం జిల్లా పలాస రెవెన్యూ డివిజన్‌లోని నందిగాం గ్రామాన్ని టెక్కలి డివిజన్‌లో కలుపుతారు. సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దాపురం డివిజన్‌లో విలీనం చేయనున్నారు. చీడికాడ మండలాన్ని నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ నుంచి అనకాపల్లి రెవెన్యూ డివిజన్‌లో కలపనున్నారు. మునగపాక మండలాన్ని అనకాపల్లి డివిజన్‌లో కొనసాగించనున్నారు. కనిగిరి రెవెన్యూ డివిజన్‌లోని మర్రిపూడి, పొన్నలూరు మండలాల్ని కందుకూరు డివిజన్‌లో చేర్చనున్నారు. అద్దంకి నియోజకవర్గంలోని ఐదు మండలాల్ని బాపట్ల జిల్లా నుంచి ప్రకాశం జిల్లాలోకి చేరుస్తారు. పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని బంగారుపాళ్యం మండలాన్ని చిత్తూరు డివిజన్‌లోకి తెస్తారు. ఆమడగూరు మండలాన్ని కదిరి డివిజన్ నుంచి పుట్టపర్తి డివిజన్‌లోకి, గోరంట్ల మండలాన్ని పుట్టపర్తి డివిజన్ నుంచి పెనుకొండ డివిజన్‌లోకి కలుపుతారు.

# 2026 ప్రారంభంలోనే పీఎస్ఎల్‌వీ సీ62 ప్రయోగం!

మొదటి పేజి తరువాయి

పీఎస్ఎల్‌వీ సీ62 ప్రయోగాన్ని చేపట్టేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఈ ప్రయోగాన్ని 2026 జనవరి 5న గాని లేదా 10న నిర్వహించేందుకు సిద్ధం చేస్తోంది. ఈ నెల 26న ఈవోఎస్ -ఎన్1 (అన్వేష్) ఉపగ్రహం షార్ కేంద్రానికి చేరుకుంది. క్లీన్ రూమ్‌లో శాస్త్రవేత్తలు పరీక్షలు నిర్వహించి రాకెట్‌కు అనుసంధానం చేయనున్నారు. షార్‌లోని మొదటి ప్రయోగ వేదికకు సంబంధించి పీఎస్ఎల్‌వీ ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ బిల్డింగ్ (ఫిఫ్)లో నాలుగు దశల పీఎస్ఎల్‌వీ సీ62 రాకెట్ అనుసంధానం పనులు పూర్తి చేసి తుది విడత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. రాకెట్ అనుసంధానం తరువాత ఫిఫ్ నుంచి ఎంఎస్‌టీకి తరలించి అక్కడ ఉపగ్రహాన్ని అమర్చే ప్రక్రియ చేపట్టనున్నారు. ఈ ప్రయోగంలో ఈవోఎస్ - ఎన్1 (అన్వేష్) అనే ఉపగ్రహాన్ని కక్ష్యలోకి పంపబోతున్నారు. రాకెట్ ఆఖరి దశ అయిన పీఎస్-4 దశతో స్పెయిన్‌కి చెందిన స్పానిష్ స్టార్టప్ ఆర్బిటల్ ఫారాడైమ్‌తో ప్రయోగాత్మకంగా ఓ పరీక్షను నిర్వహించే ప్రయత్నం చేస్తున్నారు. 25 కిలోల బరువైన కెస్ట్రెల్ ఇనీషియల్ డిమాన్‌స్ట్రేటర్ (కేఐడీ) అనే క్యాప్సూల్స్‌ను పీఎస్-4 ద్వారా తిరిగి భూ వాతావరణంలోకి ప్రవేశించడం కోసం దక్షిణ పసిఫిక్ మహా సముద్రంలో ఒక స్ప్లాష్ డౌన్ జోన్‌ను గుర్తించారు. దీంతో పాటు ఇందులో 18 పేలోడ్స్‌ను కూడా పంపిస్తున్నట్లు ఇస్రో తెలిపింది.

# ఢిల్లీ గగనతలంపై 'సుదర్శన చక్రం'..

మొదటి పేజి తరువాయి

'సుదర్శన చక్ర' ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా పైలట్ ప్రాజెక్ట్ కింద దీన్ని ఏర్పాటుచేయనున్నట్లు ఆ కథనం పేర్కొంది. ఈ గగనతల రక్షణ వ్యవస్థ విలువ దాదాపు రూ.5,181 కోట్లు ఉంటుందని అంచనా. దీన్ని డీఆర్‌డీవో అభివృద్ధి చేసింది. ఇది దేశ రాజధాని చుట్టూ 30 కిలోమీటర్ల పరిధిలో ఎటువంటి గగనతల ముప్పునైనా అడ్డుకోగలదని సదరు వర్గాలు వెల్లడించాయి. సున్నితమైన ప్రాంతాల్లో డ్రోన్ల వంటి ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మిలిటరీ పోరాట సామర్థ్యాలను మరింత పెంచేలా రూ.79 వేల కోట్ల విలువైన ఆయుధ సామగ్రి కొనుగోలుకు రక్షణ మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగానే ఈ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ కొనుగోలుకు కూడా అంగీకారం తెలిపినట్లు సమాచారం. 'సుదర్శన్ చక్ర' పేరుతో దేశంలో కీలక ప్రాంతాలను గగనతల దాడుల నుంచి రక్షించేలా బహుళ అంచెల కవచాన్ని, ప్రతిదాడి వ్యవస్థను మోహరించనున్నట్లు ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేళ ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. దేశంలోని వ్యూహాత్మక, పౌర, జాతీయ ప్రాముఖ్యం ఉన్న ప్రాంతాలను రక్షించడం దీని లక్ష్యం. ఇందులో భాగంగా శత్రు క్షిపణులు, యుద్ధవిమానాలను గుర్తించి, వాటిని నేలకూల్చే వ్యవస్థలను అభివృద్ధి చేయనున్నారు. సైబర్ యుద్ధాన్ని తిప్పికొట్టే సామర్థ్యాన్ని కూడా ఈ వ్యవస్థలో అనుసంధానించనున్నారు. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో), ప్రైవేటు సంస్థలు, సైన్యం మధ్య భాగస్వామ్యంతో దీన్ని ఏర్పాటు చేసేందుకు కేంద్రం ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించింది.

## చొరబాటుదారుల సమస్యకు కాంగ్రెసే కారణం

మొదటి పేజి తరువాయి

పదేళ్ల భాజపా పాలనలో అస్సాం అభివృద్ధి చెందిందని, మరో ఐదేళ్లు కూడా అధికారమిస్తే చొరబాటుదారుల్లో ప్రతి ఒక్కరినీ గుర్తించి వెనక్కి పంపిస్తామని చెప్పారు. చొరబాటుదారుల సమస్యకు కాంగ్రెసే కారణమని ఆరోపించారు. ఓటుబ్యాంకు కోసం చొరబాట్లను కాంగ్రెస్ ప్రోత్సహించిందని, అది ఇప్పుడు అస్సాం అస్తిత్వానికి ముప్పుగా మారిందన్నారు.అస్సాం ప్రజల్ని, ఇక్కడి సంస్కృతిని, గుర్తింపును భ్రష్టుపట్టించేలా బంగ్లాదేశీ చొరబాటుదారులు తయారయ్యారని విమర్శించారు. అస్సాంలోనే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాల్లో పాగావేసిన చొరబాటుదారుల్నీ గుర్తించి తరిమేస్తామని ప్రకటించారు. అక్రమ శరణార్థుల కోసం 1983లో చేసిన చట్టంతో చొరబాటుదారులకు చట్టపరమైన రక్షణ లభించిందని, తర్వాత దానిని సుప్రీంకోర్టు కొట్టివేసిందని చెప్పారు. అక్రమ వలసదారుల వ్యతిరేక పోరాటంలో ప్రాణాలు కోల్పోయినవారికి 'శహీద్ స్మారక్ క్షేత్ర' వద్ద ఆయన నివాళులర్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను అస్సాం నుంచి రాజ్యసభకు రెండుసార్లు పంపినా ఆయన ఏడుసార్లే రాష్ట్రానికి వచ్చారని, మోదీ మాత్రం ఇప్పటివరకు 36సార్లు వచ్చారని తెలిపారు.

# భారీగా ఆయుధాలు కొనుగోలు చేయనున్న భారత్

ఢిల్లీ: త్రివిధ దళాలకు సంబంధించిన సుమారు రూ.79 వేల కోట్ల విలువైన ఆయుధాలు, పరికరాల కొనుగోలు ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సోమవారం జరిగిన రక్షణ సముపార్జన మండలి (డీఏసీ) సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం సైన్యానికి పలు కీలక ఆయుధ వ్యవస్థలు అందుబాటులోకి రానున్నాయి. శత్రు లక్ష్యాలపై అత్యంత కచ్చితమైన దాడులు చేయగల లోయిటర్ మునిషన్ వ్యవస్థను సైన్యం పొందనుంది. అలాగే తక్కువ ఎత్తులో, చిన్న పరిమాణంలో ప్రయాణించే శత్రు డ్రోన్‌లు, యూఏవీలను గుర్తించి ట్రాక్ చేసే తేలికపాటి లో లెవల్ రాడార్లను కూడా సమకూర్చనున్నారు. దీంతో యాంటీ - డ్రోన్ రక్షణ మరింత బలపడనుందని రక్షణ వర్గాలు పేర్కొంటున్నాయి. నేవీకి సంబంధించిన ప్రతిపాదనలకూ డీఏసీ ఆమోదం తెలిపింది. ఈ ఒప్పందం కింద బొల్లార్డ్ పుల్ (బీపీ) టగ్‌లను నేవీకి అందించనున్నారు. ఇవి ఓడరేవుల్లో నావిగేషన్ సమయంలో, పరిమిత ప్రదేశాల్లో నౌకలు, జలాంతర్గాములను సురక్షితంగా నడిపించేందుకు సహాయపడతాయి. అదేవిధంగా హై-ఫ్రీక్వెన్సీ సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ రేడియో (హెచ్‌ఎఫ్ ఎస్‌డీఆర్) ద్వారా బోర్డింగ్, ల్యాండింగ్ కార్యకలాపాల సమయంలో సురక్షితమైన, దీర్ఘశ్రేణి కమ్యూనికేషన్ సామర్థ్యం మరింత మెరుగుపడనుంది. వైమానిక దళానికి ఈ ఒప్పందం ప్రత్యేకంగా ప్రయోజనం చేకూర్చనుంది. అన్ని వాతావరణ పరిస్థితుల్లో టేకాఫ్, ల్యాండింగ్‌లను హై-డెఫినిషన్‌లో రికార్డ్ చేసే ఆటోమేటిక్ టేకాఫ్, ల్యాండింగ్ రికార్డింగ్ వ్యవస్థను వైమానిక దళం పొందనుంది. దీంతో విమాన భద్రత మరింత బలపడనుంది. అలాగే సుదూర శ్రేణిలో శత్రు విమానాలను గగనతలంలోనే కూల్చివేయగల అస్త్రా ఎంకె -2 క్షిపణిని కూడా వైమానిక దళంలోకి చేర్చనున్నారు. అదనంగా స్పైస్ (ఎస్‌పైసీఇ-1000) మార్గదర్శక కిట్‌ను అందించడంతో లక్ష్యాలపై కచ్చితమైన దాడుల సామర్థ్యం పెరుగుతుందని రక్షణ వర్గాలు పేర్కొన్నాయి.

# అవసరమైతే మరో వారం పొడిగిస్తాం

మొదటి పేజి తరువాయి

మంత్రి శ్రీధర్‌బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టి.హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో పాటు అసెంబ్లీ కార్యదర్శులు రెండ్ల తిరుపతి, నరసింహాచార్యులు పాల్గొన్నారు. శాసనసభ నిర్వహణ తీరుతెన్నులతో పాటు సభను ఎన్ని రోజుల పాటు జరపాలనే అంశంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. కనీసం 15 రోజుల పాటు నిర్వహించాలని బీఆర్ఎస్ పట్టుబట్టింది. బీజేపీ, ఎంఐఎం నేతలు కూడా సభను వీలైనన్ని ఎక్కువ రోజులు నిర్వహించాలని కోరారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాటించిన సభా సంప్రదాయాలను కొనసాగిస్తున్నామని ప్రభుత్వం వాదించగా, బీజేపీ, ఎంఐఎం సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. కాగా సమావేశాలు వారం రోజుల పాటు నిర్వహించి, అవసరమైన పక్షంలో మరో వారం పొడిగిస్తామని స్పీకర్ ప్రకటించారు. అయితే జనవరి 2, 3, 5 తేదీల్లో మరో 3 రోజులు మాత్రమే సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు తెలిసింది. ఈ 3 రోజుల పాటు జరిగే సమావేశాలకు సంబంధించిన షెడ్యూలు ఖరారు చేసి సభ్యులకు అందజేయనున్నారు. సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలకు సంబంధించిన ఎజెండాపై కూడా బీఏసీలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. కృష్ణా నదీ జలాల్లో తెలంగాణ వాటా, పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై చర్చను అధికార పక్షం ప్రతిపాదించినట్లు తెలిసింది. అయితే 15 అంశాలపై చర్చించాలని బీఆర్ఎస్, 23 అంశాలపై చర్చించాలని బీజేపీ ప్రతిపాదించాయి. అయితే ప్రస్తుత సమావేశాల్లో బీఆర్ఎస్ ఇచ్చిన జాబితాలోని ఒకటి, రెండు అంశాలపై మాత్రమే చర్చించేందుకు ప్రభుత్వం అంగీకరించినట్లు తెలిసింది. నదీ జలాలపై చర్చ సందర్భంగా అధికార పక్షానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇస్తే తమకు కూడా అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ కోరింది. ఈ మేరకు స్పీకర్‌కు పార్టీ నేతలు లిఖిత పూర్వకంగా లేఖను సమర్పించారు.

బీఆర్ఎస్ ప్రతిపాదించిన అంశాలు ఇవే..!

యూరియా కొరత, రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్, రైతు ఆత్మహత్యలు.. వంద రోజుల్లో ఆరు గ్యారంటీల అమల్లో వైఫల్యం, ఫ్యూచర్ సిటీ పేరిట భూములు ధారాదత్తం, కొత్త థర్మల్ ప్రాజెక్టుల్లో అవినీతి, బీసీలకు 42% రిజర్వేషన్లలో ప్రభుత్వ తప్పిదాలు, జాబ్ కేలండర్..ఉద్యోగ నోటిఫికేషన్లలో ఆలస్యం, ఉద్యోగుల సమస్యల పరిష్కారం, పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, హిల్ట్ పాలసీ, గురుకుల విద్యా సంస్థల్లో సమస్యలు, జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీల విలీనం, హైడ్రా, ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పు, శాంతిభద్రతలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చించాలని బీఆర్ఎస్ కోరింది.

# పహల్గాం దాడిని కేంద్రమే జరిపించిందా?

ఢిల్లీ: ఉగ్రవాద నెట్‌వర్క్‌లకు పశ్చిమ బెంగాల్ అడ్డాగా మారిందన్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆరోపణలకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఘాటు కౌంటర్ ఇచ్చారు. అలాంటప్పుడు పహల్గాం దాడిని కేంద్రమే జరిపించిందా? అని నిలదీశారామె. బంకురా బిర్సింగ్‌పూర్‌లో నిర్వహించిన ర్యాలీలో ఆమె మాట్లాడుతూ.. బెంగాల్‌లో ఉగ్రవాద స్థావరాలు ఉన్నాయని, ఉగ్రవాదులు ఇక్కడ ఆశ్రయం పొందుతున్నారని అమిత్ షా ఆరోపించారు. ఆ లెక్కన జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదులు లేరంటే.. పహల్గాం దాడి ఎలా జరిగింది? దాన్ని మీరే చేయించారా?.. దేశ రాజధానిలో జరిగిన దాడికి కారణం ఎవరు?(ఎర్రకోట దాడిని ఉద్దేశించి..) అని ప్రశ్నించారామె. ప్రధాని మోదీని మహాభారతంలో దుర్యోధనుడిగా.. అమిత్ షాను దుశ్శాసనుడితో ఆమె పోల్చారు. శకుని శిష్యుడైన దుశ్శాసనుడు.. ఇక్కడి నుంచి సమాచారం సేకరించేందుకు వచ్చారు. ఎన్నికల సమయంలోనే ఆ దుర్యోధన దుశ్శాసనలకు బెంగాల్ గుర్తుకు వస్తుంది. ఓట్ల కోసం ఎగబడి వచ్చేస్తుంటారు అని మండిపడ్డారామె. ఇక తీవ్ర చర్చనీయాంశమైన ఎన్నికల జాబితా వివాదం ప్రస్తావిస్తూ కేంద్రంపై టీఎంసీ అధినేత్రి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బెంగాల్ ప్రజలను కేంద్రం ఎస్ఐఆర్ పేరుతో వేధిస్తోంది. కోటిన్నర ఓట్లను తొలగించే యత్నం చేస్తోంది. ఈ ప్రయత్నంలో.. రాజ్‌బన్షీలు, మటువాలు, ఆదివాసీలు ?లక్ష్యంగా మారతున్నారని ఆవేదన వ్యక్తం చేశారామె. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో ఎస్ఐఆర్ నిర్వహించడం పెద్ద మోసం. ఇది ఇలాగే కొనసాగితే చివరికి మీరు (అమిత్ షా) మరియు మీ కుమారుడు మాత్రమే మిగిలిపోతారు అని మమతా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది మే 7వ తేదీన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ గడువు ముగియనుంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఆ రాష్ట్రంపై దృష్టిసారించింది. ఈ నెల 20న బీజేపీ అగ్రనేత, ప్రధాని నరేంద్ర మోదీ అక్కడ పర్యటించారు. తాజాగా మూడు రోజుల పర్యటన నిమిత్తం మరో అగ్రనేత, కేంద్రమంత్రి అమిత్ షా అక్కడికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో.. నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వంపై మండిపడ్డారు. హింసాత్మక రాజకీయాలను సృష్టించడంలో వామపక్షాలను టీఎంసీ అధిగమించిందని ఆరోపించారు. ఎన్నికల ప్రయోజనం కోసం టీఎంసీ పార్టీ బంగ్లాదేశీయుల చొరబాట్లను ప్రోత్సహిస్తోందని.. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేకపోతోందని ఆరోపించారు. అలాగే.. మమత పాలనలో రాష్ట్రంలో హింస, అవినీతి రాజ్యమేలాయని.. ఆమె అవినీతి వల్లే 15 ఏళ్లుగా బెంగాల్ అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు కూడా ఇక్కడి ప్రజలకు అందకుండా టీఎంసీ సర్కార్ అడ్డుపడుతోందని ఆరోపించారు. ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలంటే బీజేపీని గెలిపించాలని బెంగాల్ ప్రజలను కోరారు. 2026 ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసిన ఆయన.. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని.. అక్రమ వలసదారులను బెంగాల్ నుంచి తరిమికొడతామని హామీ ఇచ్చారు.

## గతేడాది కంటే అదనంగా 8 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు

అమరావతి: గతేడాది కంటే ఈ ఖరీఫ్‌లో రైతుల నుంచి ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేశామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్‌లో మొత్తం 34.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని పేర్కొన్నారు. సచివాలయంలోం ఆయన విలేకరులతో మాట్లాడారు. '5.59 లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.8,206 కోట్లు చెల్లించాం. రైతులు నష్టపోకుండా మద్దతుధర అందించాం. కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతో అనేకమంది పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నారు. ఎన్టీఆర్ భరోసా కింద రూ.50 వేల కోట్లు పింఛన్ల కింద ప్రజలకు అందజేశాం. గత ప్రభుత్వం గ్రామాలను నిర్లక్ష్యం చేయగా.. ప్రస్తుతం పెద్దఎత్తున రోడ్లు నిర్మిస్తున్నాం. ఇందుకోసం తాజాగా రూ.2,500 కోట్లు కేటాయించాం. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పల్లె పండగ కార్యక్రమాన్ని చేపట్టి, పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేయిస్తున్నారు. డేటా లేక్ ద్వారా ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలని సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నాం. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటోంది' అని మనోహర్ వివరించారు.

# వైకుంఠ ఏకాదశి.. తెలుగు రాష్ట్రాల్లో ఆలయాల వద్ద భక్తుల రద్దీ

ఇంటర్నెట్ డెస్క్: వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని ఆలయాల్లో రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచే భక్తులు శ్రీమహా విష్ణువు దర్శనానికి తరలివస్తున్నారు. ఉత్తర ద్వార దర్శనాలు చేసుకుంటున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో తెల్లవారుజామునే ఉత్తర ద్వారాన్ని తెరిచారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకుంటున్నారు. విజయవాడ కనకదుర్గ ఆలయం, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో ఘనంగా వైకుంఠ ద్వార దర్శనం వేడుక ప్రారంభమైంది. ఉత్తర ద్వార దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. గరుడ వాహనంపై శ్రీరామచంద్రస్వామి వారు, గజ వాహనంపై సీతమ్మ, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి దర్శనమిచ్చారు. విశాఖ జిల్లా సింహాచలం పుణ్యక్షేత్రంలో ఉత్తర ద్వార దర్శనం వైభవోపేతంగా ప్రారంభమైంది. సింహాద్రి నాథుడు వైకుంఠ నారాయణుడి అలంకరణలో భక్తులను అనుగ్రహిస్తున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు తొలి దర్శనం చేసుకున్నారు. అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ పి.గణబాబు స్వామి వారిని దర్శించుకున్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సినీనటుడు చిరంజీవి, ఆయన కుటుంబ సభ్యులు, భారత్ బయోటెక్ ఎండీ కృష్ణ ఎల్లా, తితిదే బోర్డు సభ్యురాలు సుచిత్ర ఎల్లా, సినీనటుడు నారా రోహిత్ దంపతులు, క్రికెటర్ తిలక్ వర్మ, సినీ నిర్మాత డీవీవీ దానయ్య తదితరులు దర్శించుకున్నారు.

## గోదావరి- బనకచర్లపై గట్టిగా పోరాడింది మేమే: హరీశ్‌రావు

హైదరాబాద్: గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతుందని గట్టిగా పోరాటం చేశామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "బనకచర్ల విషయంలో కేంద్రం ఏర్పాటు చేసిన సమావేశానికి వెళ్లొద్దని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించాం. సమావేశానికి వెళ్లనని చెప్పిన సీఎం.. మీటింగ్‌కు వెళ్లి సంతకం చేశారు. కేంద్ర జలవనరులశాఖ సమావేశం అజెండాలో గోదావరి-బనకచర్ల అంశం ఉంది. సమస్య పరిష్కారానికి ఇరు రాష్ట్రాలు కలిసి కమిటీ వేసుకుని ముందుకువెళ్తాయని ఏపీ మంత్రి చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి తల ఊపి బయటికి వచ్చి ప్రజలకు అబద్ధాలు చెప్పారు. బనకచర్లపై ముందుకు వెళ్లే విషయంలో ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు కమిటీలు వేశాయి.చంద్రబాబు కమిటీ వేసిన వారానికే రేవంత్‌రెడ్డి కూడా ఒక కమిటీ వేశారు. చంద్రబాబు అనుకూల అధికారి ఆదిత్యనాథ్‌దాస్ నేతృత్వంలో ఏడుగురితో రేవంత్‌రెడ్డి కమిటీ వేశారు. రేవంత్‌రెడ్డి వేసిన కమిటీలో ఆరుగురు ఏపీతో సంబంధం ఉన్నవారే ఉన్నారు. బనకచర్లను ఏపీ ప్రభుత్వం ఎందుకు వెనక్కు తీసుకుందో కూడా ఈ ప్రభుత్వానికి తెలియదు. గోదావరి నీళ్లు కృష్ణాలో కలిపితే.. ఆ మేరకు మనకు అదనంగా నీళ్లు ఇవ్వాల్సి ఉంటుంది. గోదావరి-బనకచర్లపై కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు లేఖలు రాశాయి. 64 టీఎంసీలు కోరుతూ కర్ణాటక, 21 టీఎంసీలు కోరుతూ మహారాష్ట్ర లేఖ రాశాయి. ఆ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు లేఖలు రాయడంతో బనకచర్లపై ఏపీ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. గోదావరిని కృష్ణాలో కలపకుండా నల్లమల సాగర్‌లో కలపాలనేది ఏపీ సీఎం చంద్రబాబు ఆలోచన. బచావత్ ట్రైబ్యునల్ నుంచి తప్పించుకునేందుకు మరో రూపంలో ఏపీ ప్రాజెక్టుచేపడుతోంది. గోదావరి-నల్లమల సాగర్‌కు ఏపీ ప్రభుత్వం టెండర్లు కూడా వేసింది. టెండర్ల గడువు ముగిసిన తర్వాత ఈ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఒప్పుకొని కమిటీ వేశాక.. సుప్రీంకోర్టులో కేసు వేస్తే ఏం ప్రయోజనం. ఏపీ చేపడుతున్న ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు రెండు రకాలుగా నష్టం" అని హరీశ్‌రావు వివరించారు.

# పుతిన్ నివాసంపై డ్రోన్ దాడి... తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ప్రధాని మోదీ

ఢిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసం లక్ష్యంగా జరిగిన డ్రోన్ దాడుల పట్ల భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. ప్రస్తుతం జరుగుతున్న దౌత్యపరమైన చర్చలే యుద్ధాన్ని ముగించి, శాంతిని స్థాపించడానికి సరైన మార్గమని స్పష్టం చేశారు. పుతిన్ నివాసంపై దాడి జరిగిందన్న వార్తలు తనను కలచివేశాయని, ఇలాంటి సమయంలో శాంతి చర్చల ప్రక్రియకు విఘాతం కలిగించేలా ఏ పక్షం కూడా వ్యవహరించకూడదని మోదీ సూచించారు. అందరూ చర్చలపైనే దృష్టి సారించాలని ఆయన కోరారు. రాత్రి వేళ, పుతిన్ ఉంటున్న నొవొగొరోడ్ ప్రాంతంపై ఉక్రెయిన్ 91 లాంగ్ రేంజ్ డ్రోన్లతో విరుచుకుపడిందని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ ఆరోపించారు. దీనిని ఉగ్రవాద చర్యగా ఆయన అభివర్ణించారు. అయితే రష్యా వైమానిక రక్షణ వ్యవస్థలు వాటన్నింటినీ కూల్చివేశాయని, ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదని 'టాస్' వార్తా సంస్థ వెల్లడించింది. ఉక్రెయిన్ దాడికి రష్యా తగిన సమాధానం చెబుతుందని లావ్రోవ్ హెచ్చరించారు. మరోవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆయన ఆదివారం పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడగా, ఫ్లోరిడాలోని తన నివాసంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. ఈ చర్చలు చాలా సానుకూలంగా సాగాయని, యుద్ధం ముగింపు దశకు చాలా దగ్గరగా ఉందని ట్రంప్ వెల్లడించారు. ఇలాంటి కీలక సమయంలో దాడులు జరగడం అంతర్జాతీయంగా ఆందోళన రేకెత్తిస్తోంది.

# ఇది కదా ట్విస్ట్ అంటే... 'ఐబొమ్మ' నాది అని ఎవరు చెప్పారని ప్రశ్నించిన ఐబొమ్మ రవి

హైదరాబాద్: మీడియా ప్రతినిధుల ముందే ఎదురుదాడికి దిగిన ఐ బొమ్మ రవి వ్యవహారం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారింది. తనపై వస్తున్న ఆరోపణలను పూర్తిగా ఖండించిన రవి, "నా పేరు ఐ బొమ్మ రవి కాదు. ఐ బొమ్మ నాది అని మీకు ఎవరు చెప్పారు?" అంటూ మీడియాను ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశాడు. పోలీస్ కస్టడీ ముగిసిన అనంతరం రవిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచిన పోలీసులు రిమాండ్ కోరగా, కోర్టు రిమాండ్ విధించడంతో అతడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. రవిని కోర్టుకు తరలిస్తున్న సమయంలో మీడియా ప్రతినిధులు ఆయనతో మాట్లాడే ప్రయత్నం చేశారు. మీడియా ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం కాకుండా, వారికే రవి తిరిగి ప్రశ్నలు సంధించాడు. "నేను బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేశానని మీరు ఎలా చెబుతున్నారు? మీ దగ్గర ఆధారాలేమైనా ఉన్నాయా? పోలీసులు చెబితే అదే నిజమా? మీడియా కోర్టు కాదు, నేను కోర్టులోనే మాట్లాడతాను" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించాడు. అలాగే విదేశాలకు పారిపోయారనే ఆరోపణలను కూడా ఖండిస్తూ.. తాను ఎక్కడికీ పారిపోలేదని, కూకట్‌పల్లిలోనే ఉన్నానని స్పష్టం చేశాడు. ఇక విచారణలో పోలీసులు షాక్‌కు గురిచేసే విషయాలు గుర్తించినట్లు సమాచారం. రవి తన అసలు గుర్తింపును దాచేందుకు ఇతరుల పత్రాలను దుర్వినియోగం చేసినట్లు తేలింది. మొదట తన స్నేహితుడు ప్రహ్లాద్ ధ్రువపత్రాలతో పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నానని రవి చెప్పాడు. తీరా ప్రహ్లాద్‌ను విచారించగా... అతనికి రవి ఎవరో కూడా తెలియదని వెల్లడైంది. పోలీసుల విచారణలో బయటపడిన వివరాల ప్రకారం.. రవి జిరాక్స్ ధ్రువపత్రాలను అక్రమంగా సేకరించి, ఫొటో మాత్రమే మార్చి, మధ్యవర్తుల సహాయంతో ప్రభుత్వ గుర్తింపు పత్రాలు పొందినట్లు తెలుస్తోంది. ఇదే తరహాలో బ్యాంక్ ఖాతాల విషయంలోనూ తీవ్ర అక్రమాలు జరిగినట్లు సమాచారం. రవికి చెందిన బ్యాంక్ ఖాతాలు అంజయ్య అనే పేరుతో ఉన్నాయని పోలీసులు గుర్తించారు. అయితే అంజయ్యను విచారించగా.. అతనికి రవి తెలియదని, రవికీ అంజయ్య ఎవరో తెలియదని తేలింది. దీంతో అంజయ్య ధ్రువపత్రాలను కూడా దుర్వినియోగం చేసి బ్యాంకు అధికారులను మోసం చేసి ఖాతాలు తెరిచినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు.

# ట్రంప్‌కు ఇజ్రాయెల్ అత్యున్నత పౌర పురస్కారం.. ఆ దేశ చరిత్రలోనే తొలిసారి

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇజ్రాయెల్ ప్రభుత్వం అరుదైన గౌరవాన్ని ప్రకటించింది. ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'ఇజ్రాయెల్ ప్రైజ్ ఫర్ పీస్'ను ట్రంప్‌కు ప్రదానం చేయనున్నట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వెల్లడించారు. సోమవారం ఫ్లోరిడాలోని మార్-ఎ-లాగోలో ఇరువురు నేతల మధ్య జరిగిన ద్వైపాక్షిక భేటీ అనంతరం ఈ ప్రకటన వెలువడిందని సీఎన్ఎన్ వార్తా సంస్థ పేర్కొంది. గత 80 ఏళ్ల చరిత్రలో ఈ పురస్కారాన్ని ఓ విదేశీయుడికి (నాన్-ఇజ్రాయెల్ సిటిజన్) ఇవ్వడం ఇదే తొలిసారి కాగా.. శాంతి విభాగంలో అవార్డును ప్రకటించడం కూడా ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ ఏడాది జులై లో ఇజ్రాయెల్ తమ నిబంధనలను సవరించి మరీ విదేశీయులకు ఈ అవార్డు ఇచ్చేలా మార్పులు చేసింది. ఇజ్రాయెల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరై ట్రంప్ ఈ అవార్డును స్వీకరించే అవకాశం ఉంది. "ట్రంప్ ఎన్నో సంప్రదాయాలను తిరగరాసి అందరినీ ఆశ్చర్యపరిచారు. అందుకే మేం కూడా సంప్రదాయాన్ని పక్కనపెట్టి తొలిసారి ఓ ఇజ్రాయేలేతరుడికి ఈ అవార్డును ఇస్తున్నాం. యూదు ప్రజలకు, ఇజ్రాయెల్ భద్రతకు ట్రంప్ చేసిన సేవలకు ఇది గుర్తింపు" అని నెతన్యాహు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ట్రంప్.. ఈ గౌరవం తనను ఆశ్చర్యపరిచిందని, ఇజ్రాయెల్ గుర్తింపు పట్ల ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. భేటీలో భాగంగా గాజా శాంతి ఒప్పందం రెండో దశ, వెస్ట్ బ్యాంక్ అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. వెస్ట్ బ్యాంక్ విషయంలో తమ మధ్య కొన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ.. ఇజ్రాయెల్ ఒప్పందానికి కట్టుబడి ఉందని, ఆ దేశం బలంగా ఉందని ట్రంప్ కితాబునిచ్చారు. చర్చలు ఫలప్రదంగా జరిగాయని నెతన్యాహు వెల్లడించారు.

# శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు పవన్ కల్యాణ్ శంకుస్థాపన

అమరావతి: కోనసీమ జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో మరో కీలక అడుగు పడింది. జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, కోనసీమ జిల్లా కలెక్టర్, జల వనరుల శాఖ అధికారులు, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, కోనసీమలోని కొబ్బరి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని రూ. 20.77 కోట్ల అంచనా వ్యయంతో శంకరగుప్తం డ్రెయిన్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించామని తెలిపారు. ప్రత్యేకంగా, రాజోలు పర్యటనలో 45 రోజుల్లో సమస్యను పూర్తి చేయాలని హామీ ఇచ్చినప్పటికీ, 35 రోజుల్లోపే ఈ డ్రెయిన్ సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపించింది. డ్రెయిన్ ఆధునికీకరణ ద్వారా జిల్లా అభివృద్ధిలో కొత్త దశ ప్రారంభంకానుంది. శంకరగుప్తంలోని వర్షకాల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ఇది దోహదపడనుంది.

# ట్రాన్స్‌జెండర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

హైదరాబాద్: తెలంగాణలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమాజంలో ట్రాన్స్‌జెండర్లు (హిజ్రాలు) కూడా గౌరవప్రదమైన జీవనం సాగించేలా, ఆర్థికంగా సొంత కాళ్లపై నిలబడేలా భరోసా కల్పిస్తోంది. ఇందులో భాగంగా 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి గాను ట్రాన్స్‌జెండర్లకు 100 శాతం సబ్సిడీతో రుణాలు అందించేందుకు ముందుకొచ్చింది. ఈ పథకం ద్వారా అర్హులైన వారికి రూ.75 వేల వరకు రుణం మంజూరు చేయనున్నారు. ఇది పూర్తిగా సబ్సిడీతో కూడుకున్నది కావడంతో లబ్ధిదారులు తిరిగి చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఏదైనా రంగంలో నైపుణ్య శిక్షణ పొంది, సొంతంగా చిరు వ్యాపారం ప్రారంభించాలనుకునే వారికి ఈ సాయం అందిస్తారు. 18 నుంచి 55 ఏళ్ల వయస్సు ఉన్న ట్రాన్స్‌జెండర్లు ఈ పథకానికి అర్హులని దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్ సాధికారిత శాఖ అధికారులు తెలిపారు. హైదరాబాద్ జిల్లాకు సంబంధించి ఈ పథకం కింద 30 స్వయం ఉపాధి యూనిట్లను ప్రభుత్వం కేటాయించింది. ఆసక్తి గల అభ్యర్థులు నాంపల్లిలోని మనోరంజన్ కాంప్లెక్స్‌లో ఉన్న కార్యాలయంలో అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి. లేదా www.wdsc.telangana.gov.in వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వచ్చే నెల (జనవరి) 31వ తేదీలోపు దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. అందిన దరఖాస్తులను జిల్లా స్థాయి కమిటీ పరిశీలించి అర్హులైన వారిని ఎంపిక చేస్తుంది. మరిన్ని వివరాల కోసం 9640452773 నంబర్‌ను సంప్రదించవచ్చు.

# సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఈ అంశంపై దృష్టి పెట్టారు

మొదటి పేజి తరువాయి

గతంలో ఎదురైన అనుభవాల దృష్ట్యా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఈ అంశంపై దృష్టి పెట్టారని చెప్పారు. "హైదరాబాద్-విజయవాడ హైవేపై జనవరి 8 నుంచి వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. రోజుకు సుమారు లక్ష వాహనాలు ఆ మార్గంలో వెళ్తాయి. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి. బుధవారం తూప్రాన్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తా. ప్రధానంగా ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో వేలాది వాహనాల రద్దీ ఏర్పడుతుంది. ఈ ప్రాంతాల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ ట్రాఫిక్‌జామ్ కావడానికి వీల్లేదు. పండగ రద్దీ ఉన్నన్ని రోజులూ రోడ్లు మూసేయొద్దు. భారీ యంత్రాలతో పనులు చేపట్టవద్దు. అత్యవసరమైనవి అయితే ట్రాఫిక్ తక్కువగా ఉండే రాత్రి వేళల్లో మాత్రమే చేయాలి. రోడ్లపై మట్టి, నిర్మాణ సామగ్రి, యంత్రాలను పూర్తిగా తొలగించాలి. రోడ్డు పనులు జరుగుతున్న ప్రతి చోటా పగలు, రాత్రి స్పష్టంగా కనిపించేలా ట్రాఫిక్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. హై-విజిబిలిటీ కోన్లు, బారికేడ్లు ఏర్పాటు చేసి పనులు జరిగే ప్రాంతం, ట్రాఫిక్ వెళ్లే దారి స్పష్టంగా చూపాలి. ఎక్కడా ట్రాఫిక్‌కు అయోమయం కలిగించేలా ఏర్పాట్లు ఉండకూడదు. రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లు, టోల్ ప్లాజాలు, కీలక ప్రాంతాల్లో అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలి. ట్రాఫిక్ మళ్లింపులు, నియంత్రణ అంశాల్లో స్థానిక ట్రాఫిక్ పోలీసులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలి. అన్ని సంబంధిత శాఖలు పోలీసుల సూచనలను తప్పనిసరిగా అమలు చేయాలి. అన్ని రహదారి ఘటనలను ప్రత్యేక ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పర్యవేక్షించాలి. టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా అదనపు బృందాలను ఏర్పాటు చేయాలి" అని మంత్రి ఆదేశించారు.

# అక్రిడిటేషన్, మీడియా కార్డులకు ఎలాంటి తేడా లేదు

## ఆందోళన వద్దు, మీతో నేనున్నా

## డెస్క్ జర్నలిస్టులకు మంత్రి పొంగులేటి హామీ

హైదరాబాద్(**నేటి శుభోదయ**): అక్రిడిటేషన్ కార్డులకు, మీడియా కార్డులకు ఎలాంటి తేడా లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా అక్రిడిటేషన్ కార్డుదారులకు వర్తించే ప్రతి ప్రయోజనం మీడియా కార్డు దారులకు కూడా వర్తిస్తుందని ఈ విషయంలో డెస్క్ జర్నలిస్టులు ఎలాంటి అపోహలకు గురికావద్దని జీవో 252లో మార్పులు చేసి లిఖితపూర్వకంగా ఇస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం నాడు సచివాలయంలోతనను కలిసిన డెస్క్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ప్రతినిధులతో మంత్రిగారు వివిధ అంశాలపై చర్చించి వారి సందేహాలను తీర్చారు. కొంతమంది అపోహలకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారు. మీరు వాటిని నమ్మకండి. ఎలాంటి పక్షపాతం లేదు. మీరెవరూ ఆందోళన చెందొద్దు. మీతో నేనున్నాను. రెండు విభాగాలుగా చూడాలన్న ఆలోచన కాదు. ప్రభుత్వ పరంగా అన్ని సంక్షేమ పథకాలను వర్తింపచేస్తాం. అర్హులైన, నిజమైన జర్నలిస్టులకు మేలు చేయాలన్న సంకల్పం, సదుద్దేశంతో తీసుకున్న నిర్ణయం. తెలంగాణ రాష్ట్రంలో మినహా దేశంలో ఇంత పెద్దమొత్తంలో అక్రిడిటేషన్ కార్డులు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే రాష్ట్రంలోని అన్ని జర్నలిస్ట్ సంఘాలతో సమావేశం నిర్వహిస్తామని ఆ సమావేశానికి డెస్క్ జర్నలిస్టులను కూడా ఆహ్వానిస్తామని అందరి అభిప్రాయాలను, సలహాలను సూచనలను తీసుకొని జర్నలిస్టులకు మరింత ప్రయోజనం చేకూరే విధంగా జీవో 252లో మార్పులు, చేర్పులు చేస్తామని హామీ ఇచ్చారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు రాజశేఖర్, నవీన్ ఆధ్వర్యంలో మంత్రిగారిని కలిసిన వారిలో ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉపేందర్, మస్తాన్, నాయకులు నిస్సార్, విజయ, రాజారాం, స్పోర్ట్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు కృష్ణ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కుక్కడపు కృష్ణారావు(కిట్టారావు) 96వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కుమారులు



విసన్నపేట :న్యూస్-9(ప్రతినిధి కమలాకర్) : విస్సన్నపేట వాస్తవ్యులు ఆర్యవైశ్యులు ప్రముఖ చిరుధాన్యాల వ్యాపారి శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు విస్సన్నపేట చుట్టుప్రక్కల మండలాల రైతులకు సుపరిచితులు ప్రతి గ్రామంలో తాను తెలియని వారు ఉండరు అంటే అతిశయోక్తి లేదు అందరితో కలివిడిగా వ్యవహారిస్తూ తాను వ్యాపారం చేసే సమయంలో రైతులకు వ్యవసాయానికి కావలసిన పెట్టుబడులకు ముందస్తుగా డబ్బు సమకూర్చి రైతులను ఆదుకునేవారుఅలాగే చిన్నా సన్నకారు రైతుల కుటుంబాలలో జరిగే శుభకార్యక్రమాలకు అవసరాలకు అండగా నిలిచి ఆదుకునే గొప్ప వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిగా వ్యవహారిస్తూ ఫ్యాన్సీ స్టీల్ ఐరన్ మర్చంట్ అసోసియేషన్ కు 18 సంవత్సరాలు అధ్యక్షులుగా పనిచేసిన కుక్కడపు కృష్ణారావు(కిట్టారావు)గా ప్రసిద్ధి చెందిన వారి 96వ జయంతి వేడుకలను విస్సన్నపేట కేఎంఆర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కృష్ణారావు యొక్క కుమారులు కుక్కడపు శ్రీనివాసరావు, చంద్రశేఖర్, కోడళ్ళు శ్రీ లక్ష్మీ,సౌందర్యలు,కుమార్తెలు పెనుగొండ బేబీ సరోజిని,దోసపాటి లక్ష్మీ మాణిక్యాలు,మనుమలు మనుమరాళ్ళు ఈ రోజు విస్సన్నపేట గ్రామపంచాయతీ ఈవో హరి కుమార్ చేతుల మీదుగా కుకడపు కృష్ణారావు గారి కుమారులు విస్సన్నపేట గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు,మరియు బీదలకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు,వాసవి పరివార్ ఇంటర్నేషనల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు భారతీయ జనతా పార్టీ తిరువూరు నియోజకవర్గ కన్వీనర్ పెనుగొండ రామచంద్రరావు,విస్సన్నపేట మండల ఆర్యవైశ్య అధ్యక్షులు మరియు సొసైటీ చైర్మన్ కంభంపాటి బద్రరీనాథ్, తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కుక్కడపు నాగేశ్వరరావు,ఏఎంసీ డైరెక్టర్ అబ్బినేని చంద్రశేఖర్, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ చక్రవర్తి,రీజనల్ సెక్రటరీ సతీష్, వాసవి క్లబ్ సభ్యులు,భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు పులపాక బాబు, జిల్లా కార్యదర్శి తోకల శంకర్, మాజీ మండల అధ్యక్షురాలు తోకల సుమ,ఓబీసీ జిల్లా కార్యదర్శి పిల్లి యలమందరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుకడపు కృష్ణారావు గారి వ్యక్తిత్వాన్ని,ఆయన ఈ సమాజానికి చేసిన సేవలను ఒక్కలు కొనియాడారు.ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని భవిష్యత్తులో ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్బుల ఆధ్వర్యంలో నిరంతరయంగా కొనసాగాలని తన అభిప్రాయాన్ని తెలియచేసారు .

# న్యూ ఇయర్ మత్తులో డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవు

## చింతూరు సి ఐ గోపాల కృష్ణ



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): నూతన సంవత్సర వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని, కానీ ఆ ఆనందం ఇతరుల ప్రాణాలకు ప్రమాదంగా మారకూడదని జిల్లా యస్ పి అమిత్ బర్గర్ ఐ పి యస్,చింతూరు ఎ యస్ పి హేమంత్ గారు ఐ పి యస్ వారి ఆదేశాల మేరకు చింతూరు సిఐ గోపాల కృష్ణ ప్రజలకు కఠిన హెచ్చరిక జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎలాంటి సానుభూతి చూపకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. టు వీలర్ పై ముగ్గురు వ్యక్తులు ప్రయాణిస్తే కేసులు పెడతామన్నారు. అలాగే మితిమీరన వేగం తో ప్రయాణించరాదని, అలా ప్రయాణిస్తే కేసులు పెడతామన్నారు. ప్రతి సంవత్సరం న్యూ ఇయర్ వేడుకల సమయంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈసారి ముందస్తుగా చర్యలు చేపడుతున్నట్లు పోలీస్ శాఖ తెలిపింది. “సెలబ్రేషన్ కుటుంబంతో, సురక్షితంగా జరుపుకోవాలి. మత్తులో వాహనం నడిపితే నేరమే, శిక్ష తప్పదు” న్యూ ఇయర్ రాత్రి నుంచి జనవరి 1 వరకు మండల వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు చేపడతామని పోలీసులు వెల్లడించారు.డి జె లకు అనుమతి లేదని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే తక్షణమే అరెస్టు చేసి, కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు. మహిళలు, యువత, వృద్ధుల భద్రతే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. న్యూ ఇయర్ వేడుకలు సంతోషంగా ముగియాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు సూచిస్తున్నారు. మత్తు వద్దు - భద్రత ముద్దు అన్న సందేశాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని, పోలీస్ శాఖకు సహకరించాలని చింతూరు సి ఐ గోపాల కృష్ణ పేర్కొన్నారు.

# ఎంపీ వద్దిరాజు కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల తిరుపతి దేవస్థానం సందర్శన



తిరుపతి, ఖమ్మం, నేటి శుభోదయ ::: ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించు కున్నారు.వారు మంగళవారం తెల్లవారు జామున కలియుగ ఇష్టదైవం శ్రీవెంకటేశ్వర స్వామి ని చాలా విశేషమైన ముక్కోటి ఏకాదశి (పుత్రదా ఏకాదశి)రోజున ఉత్తర ద్వారా దర్శనం (వైకుంఠ ద్వారా) చేసు కున్నారు. వద్దిరాజు కిషన్-శశిరేఖ, వద్దిరాజు దేవేందర్ -ఇందిర, వద్దిరాజు రవిచంద్ర -విజయలక్ష్మీ, వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి, శీలం సత్యనారాయణ-లక్ష్మీ, డాక్టర్ జే.ఎన్.వెంకట్-సునీత,వద్దిరాజు శ్రీనివాస్ -శిల్ప,బోరిగం విజయ్-మాధవి, డాక్టర్ గంగుల



గంగాభవాని,రౌతు కనకయ్య-సుధారాణి, ఈ.వెంకటేశ్వర్లు-వసంతలక్ష్మీ,బోరిగం సోమయ్య-స్వరూపారాణి,మరికల్ పోత సుధీర్ కుమార్,ఊసా రఘు,కూసం శ్రీనివాసులు,ఎస్.విజయ్ కుమార్,ఆర్.విక్రమ్ కుమార్,కే.గణేష్,గోళ్లముడి కిరణ్,వద్దిరాజు ప్రీతమ్,వద్దిరాజు నందన్,వద్దిరాజు సుశ్రుత్,వద్దిరాజు సాన్విత్,గంగుల సనవ్, గంగుల సౌరవ్,బోరిగం హర్దిత్య తదితరులు శ్రీవెంకటేశ్వర స్వామి వారిని వైకుంఠ ద్వారా దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా వేద పండితులు ఎంపీ రవిచంద్ర తదితరులను శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు అందించారు.అలాగే, ఎంపీ రవిచంద్ర,ఆయన అన్న దేవేందర్ లు తమ తలనీలాలు సమర్పించారు.వద్దిరాజు విజయలక్ష్మీ తన పుట్టినరోజు సందర్భంగా శ్రీవెంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రంలో కేక్ కట్ చేశారు.

### తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలి-ఎంపీ వద్దిరాజు

తెలంగాణ రాష్ట్రం,ప్రజలు పాడి పంటలు,శాంతి సౌభాగ్యాలతో చిరకాలం వర్ధిల్లాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శ్రీవెంకటేశ్వర స్వామి వారిని ప్రార్థించారు.అలాగే, బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని శ్రీవెంకటేశ్వర స్వామి వారిని ఎంపీ రవిచంద్ర వేడుకున్నారు.

# కాకునూరు గ్రామంలో భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి వేడుకలు



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో గురుబోధ రంగదాసు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్ - ప్రేమావతి దంపతులు గీతా పారాయణం, విష్ణు సహస్రనామాలు, లక్ష్మీ అష్టోత్తరాలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, భజన సంకీర్తనలు భక్తి భావంతో ఆలపించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, కార్యకర్తలు పాల్గొని పుణ్యఫలం పొందారు. ప్రత్యేకంగా కిషన్ ప్రభు గీత ప్రచార సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జూలపల్లి అనసూయమ్మ ముదిరాజ్ ఆధ్వర్యంలోని మహిళా విభాగం సభ్యులు అలివేలమ్మ, ప్రేమమ్మ, సరస్వతి, రాములమ్మ, లక్ష్మమ్మ, నాగమ్మ,అంజమ్మ తదితరులు మహిళా టీమ్‌గా పాల్గొని ముక్కోటి ఏకాదశిని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. అలాగే తొమ్మిది రేకుల గ్రామం నుంచి కిషన్ ప్రభు గీతా ప్రచార సమితి ఆశ్రమం నుంచి నర్సింహారెడ్డి, సంతోష్ కుమార్ చారి, అంజయ్య చారి, గుత్తి రంగయ్య, శ్రీనివాస్ గౌడ్, నిర్దవెల్లి గీత భక్తులు హాజరై కార్యక్రమాన్ని మరింత భక్తిమయంగా మలిచారు. ఈ వేడుకలకు హరికిషన్ రెడ్డి, శంకర్ జీ, గ్రామ అధ్యక్షులు, పెద్దలు మల్లారెడ్డి, జంగారెడ్డి సార్, శంకర్ రెడ్డి , రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులందరికీ శ్రీమహావిష్ణు కృపతో ఆరోగ్యం, శాంతి, ఐశ్వర్యాలు కలగాలని నిర్వాహకులు శుభాకాంక్షలు తెలిపారు.

# సమన్వయతో చివరి వరకు పోరాడితే విజయం

## ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## క్రీడలు మనిషిలోని నైపుణ్యతను, క్రీడాస్ఫూర్తిని చాటుతుంది

## విజయ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ లీగ్ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, నేటి శుభోదయ ::: క్రీడలలో ముందుకు సాగాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని, జట్టులో క్రీడాకారుల సమన్వయంతోనే విజయం సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కొణిజర్ల లోని విజయ ఇంజనీరింగ్ కళాశాల మైదానం నందు నిర్వహిస్తున్న ఈతరం క్లబ్, ఈనాడు ఆధ్వర్యంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ క్రికెట్ లీగ్ 2025' ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల ముంగిపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఫైనల్ పోటీలలో సీనియర్ విభాగంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల, ఖమ్మం ఎస్ఆర్బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ విభాగంలో హార్వెస్ట్ జూనియర్ కళాశాల, కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టులకు విభాగాల వారిగా విజేతలకు, రన్నరఫ్ జట్టులకు ట్రోఫీలను జిల్లా కలెక్టర్ ప్రధానం చేసి, ప్రోత్సాహక బహుమతులను క్రీడాకారులకు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా





జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ యువతకు క్రీడల పట్ల మరింత అసక్తి పెరగాల్సిన అవసరం ఉందని, క్రీడల వల్ల సమయస్ఫూర్తి, ఐకత్య నేర్చుకుంటామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నైపుణ్యం గల క్రీడాకారులు బయటకు రావాలని ఆకాంక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఖమ్మం నగరంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. క్రీడల ద్వారా జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్చుకోవచ్చని, స్వీయ నియంత్రణ, టీం స్పిరిట్, ఓటమి నుంచి కోలుకొని విజయం వైపు కొనసాగడం వంటి అనేక మంచి గుణాలు నేర్పిస్తుందని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. మానసిక ఉల్లాసం, శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను మన జిల్లాలో ప్రోత్సహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఖమ్మం నగరంలో కనీస సౌకర్యాలతో పాటు పిల్లలకు క్రీడలు ఆడుకునేందుకు వసతుల కల్పన చేస్తున్నామని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, భవిష్యత్తులో ఖమ్మం నుంచి మంచి క్రీడాకారులు వస్తారని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల తహసీల్దార్ అరుణ, ఉషాకిరణ్, రవిమారుత్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా మండలంలో కోదండ రామాలయాల్లో ఏకాదశి పర్వదినం వేడుకలు

## భక్తులకు ఉత్తర ద్వారా దర్శన ప్రాప్తి



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలంలో పులిగొట్ట లక్ష్మీనరసింహస్వామి గొల్లపూడి రామాలయం గొల్లినపాడు గరికపాడు పాలడుగు తాటిపూడి గొల్లపూడి వైరా శ్రీ కోదండ రామాలయంలో శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం దాసాంజనేయ స్వామి దేవాలయం నందు ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు అష్టోత్తర పూజలు ఉదయం నాలుగున్నర గంటలకు విశేష పుణ్యప్రద వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం భక్తులకు కనువిందు చేసింది వైకుంఠనాథుడు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి పవళించిన రీతిగా శ్రీ శేష పాన్పుపై మరియు గరుడ వాహనం కొలువై ఉత్తర ద్వారాన్ని దర్శించుకుని పుణ్య ప్రాప్తి చెందారు తెల్లవారుజాము నుండి భక్తులు బారులు తీరారు అత్యంత పవిత్రమైన పర్వదినంగా భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు ఈ పవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజున శ్రీ మహావిష్ణువు దివ్య కృపతో ఆరోగ్యం శాంతి సుఖ సమృద్ధులు ప్రసాదించాలని భక్తులు మనస్ఫూర్తిగా దర్శించుకున్నారు ఆలయ పూజారి సతీష్ కుమార్ చార్యులు విశిష్టత వివరిస్తూ మార్గశిర



శుద్ధ పక్షంలో వచ్చే ఈ ఏకాదశి హరి ఏకాదశి మోక్ష ఏకాదశి సౌఖ్య ఏకాదశి ని వ్యవహరిస్తారు.



శ్రీమన్నారాయణకు సూర్యుడి కుడి కన్ను చంద్రుడు ఎడమ కన్ను నేత్రాలు వేరైనా దృష్టి ఒకటేనని సూర్యచంద్రాదులు వేరువేరుగా గోచరవుతున్న సమగ్రంగా కాంతి ఒక్కటేనని విరాట స్వరూపుడైన విష్ణు ఎన్నో రూపాల్లో వ్యక్తం అవుతున్న భగవత్ చైతన్యం ఈశ్వర తత్వం ఒకటేనని వివరించారు అందుకే ఈ ఏకాదశిని భగవదలోకి దినోత్సవం అని మోక్ష ఏకాదశి అని పేర్కొంటారు ఈ మార్గశిర ఏకాదశి నాడే అర్జునునికి శ్రీకృష్ణుడు కురుక్షేత్రంలో విశ్వరూప సందర్శిన భాగ్యాన్ని కల్పించి గీత బోధ చేశాడని తెలిపారు. అనంతరం భక్తులు దేవాలయాల్లో స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు ఈ ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా అన్ని దేవాలయాల్లో సకల ఏర్పాటు చేశారు శ్రీ కోదండ రామాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సభ్యత్వం



వైరా, నేటి శుభోదయ ::: లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినం పురస్కరించుకొని జిల్లా 320 ఈ ప్రియతమ గవర్నర్ మదన్మోహన్ రేపాల పిలుపుమేరకు మంగళవారం వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుగ్గల మాధవికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు సభ్యత్వం అందించారు. నూతన సభ్యురాలు అయిన సుగ్గల మాధవి ని క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ శ్రీమతి మాదినేని సునీత స్పాన్సర్ గా వ్యవహరించి క్లబ్బులో కి ఆహ్వానించి లయన్స్ క్లబ్ పిన్నును అందజేసి ఘనంగా సన్మానించారు అనంతరం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సర్టిఫికెట్ను సునీత అందించారు ఈ సందర్భంగా రీజన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్రావు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పుట్టినరోజున ప్రతి క్లబ్ కూడా ఒక నూతన సభ్యుడిని చేర్పించాలని ఉద్దేశంతో ఈరోజు చేర్పించడం జరిగిందని అదేవిధంగా గవర్నర్ పిలుపుమేరకు క్లబ్ ఆధ్వర్యంలో 30 వేల రూపాయలతో శ్రీ సత్య సాయి గోశాలకు



గోవులకు గో గ్రాసం అందించిసేవా కార్యక్రమం నిర్వహించమని ఈ సందర్భంగా తెలిపారు మిషన్ 1.5 భాగంగా సభ్యత నమోదును రీజన్లో ఉన్న ప్రతి క్లబ్ సభ్యత్వ నమోదు పెంచాలని సూచించారు. ప్రతి క్లబ్బులో నూతన సభ్యుడిని చేర్పించిన స్పాన్సర్ కు జనవరి 14 తారీఖు ఎం జె ఎఫ్ అభినందన కార్యక్రమంలో అవార్డును సర్టిఫికెట్ అందిస్తారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు క్లబ్ ట్రెజరర్ గద్దె నీరజ సుగ్గల మాధవి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోశాలకు గ్రాసం అందజేత





వైరా, నేటి శుభోదయ ::: వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ పుట్టినరోజు పురస్కరించుకొని ముక్కోటి ఏకాదశి నాడు భగవాన్ శ్రీ సత్య సాయిబాబా గోశాలకు గోశాల గోవులకు గో గ్రాసం వరిగడ్డిని, 30వేల రూపాయలతో దాతలు చింత నిప్పు వెంకటయ్య గోకుల వేదమూర్తి కస్తూరి దంపతులు కొణతాలపల్లి సుబ్బారావు సుజిత్ మంగళవారం అందించారు. ఈ సందర్భంగా వేద పండితులు ముక్కోటి ఏకాదశి నాడు వేదమంత్రోచ్ఛారణతో ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో కన్యధారి శ్రీనివాసరావు కన్యదారి హనుమాయమ్మ దంపతులు వేద పండితులు దుబ్బాకుల కుమార శర్మ రాధిక కామేశ్వరి దంపతులు పాల్గొన్నారు.

# గ్రామస్తులకు శాపంగా మారిన కోత రోడ్డుకు మోక్షం

## సర్పంచ్ చొరవతో తీరిన సమస్య.. ఊపిరి పీల్చుకున్న నిర్దవెల్లి గ్రామస్తులు



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: లేమామిడి నుండి నిర్దవెల్లి గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా కోతకు గురై ప్రమాదకరంగా మారింది. రోడ్డు నిర్మాణ సమయంలో వరద నీరు సాఫీగా ప్రవహించేందుకు అవసరమైన కల్వర్టు నిర్మించకపోవడంతో ప్రతి వర్షాకాలంలో రోడ్డు కోతకు



గురవుతూ గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు కలిగించేది. ఈ సమస్యపై గ్రామస్తులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. కోతకు గురైన ప్రదేశంలో ప్రమాదాలు చోటుచేసుకోవడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ఇటీవల నూతనంగా గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన చెదురువెల్లి భాస్కర్ గౌడ్ సమస్య పరిష్కారానికి ముందుకు వచ్చారు. కోతకు గురైన రోడ్డు ప్రాంతంలో ట్రాక్టర్ల సహాయంతో మట్టిని నింపించి తాత్కాలిక మరమ్మత్తులు చేయించారు. త్వరలోనే శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. ఈ చర్యలతో రాకపోకలు సులభతరం కావడంతో నిర్దవెల్లి గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ నరహరి సంఘటనా స్థలాన్ని సందర్శించి సర్పంచ్ భాస్కర్ గౌడ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ రొయ్యల మంజుల జంగేష్, చంద్రయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్త శ్రీశైలం, మాజీ డిప్యూటీ సర్పంచ్ ఖాజాపాషా, నాయకులు బద్క మల్లయ్య, దిద్దెల ముత్యాలు, కొత్త చిన్న శ్రీశైలం, ఆకుల రామకృష్ణ, దిద్దెల బాలస్వామి, ఎండి బద్రుద్దీన్, నరేష్, శివశంకర్, చంద్రశేఖర్, సురమోని బాలస్వామి, ఆకుల గోపాల్, కటికే మహేష్, దిద్దెల రాజు, బోడ రాజేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళన కరపత్రం విడుదల




చింతూరు డివిజన్ (నేటి శుభోదయ):: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్( ఆర్ఎస్ఎస్ ) ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వంద సంవత్సరాల నిరంతర కృషి, సఫల కార్యాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తు సాధన మార్గాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడమైందని, ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు అధిక సంఖ్యలో హాజరై తమ ఐక్యతను చాటాలని, చింతూరులో జనవరి మూడో తేదీన జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వహణ సమితి లో కరపత్రంలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆ సమితి కరపత్రాన్ని స్థానిక విగ్నేశ్వర ఆలయంలో విడుదల చేశారు. శనివారం క్రికెట్ గ్రౌండ్లో ఈ కార్యక్రమం జరుగుతుందని విశిష్ట అతిథిగా పూర్వ జనానంద సరస్వతి హాజరవుతారని పేర్కొన్నారు. అలాగే ముఖ్య అతిథిగా గడ్డం రాంబాబు, మహిళా వక్తగా బొమ్మా రెడ్డి రమణి గారు పాల్గొంటారని హిందు సమ్మేళన నిర్వాహణ కమిటీ తెలిపారు.

## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల డిసెంబర్ 30, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల పరిధిలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, వంటశాల, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో పరిశుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలోని వంటశాల, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంలో పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టులో పాఠ్యాంశాలు బోధించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం రామ్ నగర్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రీ ప్రైమరీ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి కంబాల లక్ష రూపాయలు విరాళం...





నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం మండలం వీర్లంకపల్లి గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ విగ్రహ నిర్మాణానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళాన్ని సోమవారం రాత్రి కమిటీ సభ్యులకు అందజేశారు. వీర్లంకపల్లి గ్రామంలో 54 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి కంబాల శ్రీనివాసరావు గతంలో 10 లక్షలు రూపాయలు విరాళం ప్రకటించారు. దీనిలో భాగంగా తొలి విడతగా ఐరన్, సిమెంట్ కోసం రెండు లక్షలు రూపాయలు విరాళం అందజేశారు. అనంతరం మూడు లక్షలు రూపాయలు అందజేశారు. తాజాగా మరో లక్ష రూపాయలు చెక్ ను విరాళాన్ని కమిటీ సభ్యులకు గోకవరం సీఎండీ కార్యాలయం వద్ద అందజేశారు. మొత్తం ఆరు లక్షల రూపాయలు విరాళం అందించారు. అనంతరం కమిటీ సభ్యులు, గ్రామస్తులు కంబాల శ్రీనివాసరావుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురి ప్రజా ప్రతినిధులు, అధికారులను కలిసిన కంబాలబి

### నూతన, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి, రామసేన 2026 డైరీలు, క్యాలెండర్లు పంపిణీ.







నేటిశుభోదయ-గోకవరం.: నూతన సంవత్సర, సంక్రాంతి సందర్భంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు తూర్పుగోదావరి జిల్లాలోని పలువురి ప్రజా ప్రతినిధులు, అధికారులను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తొలిత రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు గోరట్ల బుచ్చయ్య చౌదరి, సిటీ శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు. రామసేన (2026) డైరీ, క్యాలెండర్ ను, అందజేసారు. అనంతరం రాజమండ్రి మాజీ డిప్యూటీ మేయర్, టిడిపి నాయకులు వాసురెడ్డి రాంబాబు, బాబీ, తూర్పుగోదావరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు





పిక్కి నాగేంద్ర, జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్, కోరుకొండ డిఎస్పీ శ్రీకాంత్, రాజానగరం సీఐ వీరయ్య గౌడ్, ఎస్సైలు నారాయణమ్మ, సత్యనారాయణ, శ్రీ కుమార్ లను మర్యాదపూర్వంగా కలిసి, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి, రామసేన 2026 డైరీ, క్యాలెండర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కరిబండి వెంకటేశ్వరరావు, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, నాగ రమేష్, చింతల కన్నారావు, తాటికొండ సురేష్, మండే గౌతమ్, అంబటి శ్రీను, నందూరి దుర్గారావు, కాకర దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మున్సిపల్ ఓటర్ల జాబితా సవరణ

### జనవరి 1న ముసాయిదా.. 10న ఓటర్ల తుది జాబితా వెల్లడి

### అక్టోబర్ 1 నాటి అసెంబ్లీ ఓటర్ల జాబితానే ప్రామాణికం

### రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ

### 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లలో ఎన్నికల సందడి!




వైరా నేటి శుభోదయ: రాష్ట్రంలో మరోసారి ఎన్నికల వేడి రాజుకుంది. పురపాలక సంఘాల్లో కొత్త పాలకవర్గాలను ఎన్నుకునేందుకు ము న్సిపల్ ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం చుట్టిం ది.




ఇందులో భాగంగా అత్యంత కీలకమైన ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణకు సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం టీఎస్ఈసీ సోమవారం అధికారికంగా విడుదల చేసింది. రాష్ట్రంలోని 117 మున్సిపా లిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల నిర్వహణకు కమిషన్ సన్నాహాలు ప్రారంభించింది.అసెంబ్లీ జాబితా ఆధారంగానేగత అక్టోబర్ 1, 2025నాటికిఉన్న అసెంబ్లీ నియోజక వర్గాల ఓటర్ల జాబితానే ఈ మున్సిపల్ ఎన్నికలకు ప్రామాణికంగా తీసుకోనున్నారు ఆ జాబితాలోని డేటా ఆధారంగా మున్సిపల్ వార్డుల వారీగా ఫొ టోలతో కూడిన కొత్త ఓటర్ల లిస్టును సిద్ధం చేయాలని ఎన్నికల సంఘం మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులను ఆదేశించింది.

#### వారం రోజుల్లోనే ప్రక్రియ పూర్తి

ఓటర్ల జాబితా తయారీకి ఎన్నికల సం ఘం చాలాతక్కువసమయాన్ని కేటాయించింది. డిసెంబర్ 30 నుంచి ప్రక్రియ మొద లుపెట్టి, జనవరి 10 నాటికి తుది జాబితాను సిద్ధం చేయాల్సి ఉంటుంది. జనవరి 1న ముసాయిదా జాబితా విడుదల చేసి, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, అన్ని సవరణల అనంతరం జనవరి 10న ఫైనల్ లిస్ట్ ప్రకటించనున్నారు. ఈ జాబితా ఆధారంగానే త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది.

#### ఓటర్ల జాబితా షెడ్యూల్ ఇలా..

డిసెంబర్ 30: ఈసీఐ పోలింగ్ స్టేషన్ల డేటాను మున్సిపాలిటీల వారీగా వేరు చేయడండిసెంబర్ 31: 2025 వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్ల డేటా విభజన, జాబితా రూపకల్పనజనవరి 1: ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అభ్యంతరాల స్వీకరణ ప్రారంభంజనవరి 5–6: రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా/మున్సిపల్ స్థాయి సమావేశాలుజనవరి 10: తుది ఓటర్ల జాబితా ప్రచురణ

#### అభ్యంతరాలకు అవకాశం

జనవరి 1న ముసాయిదా జాబితా విడుదలైన వెంటనే, వార్డుల వారీగా ఓటర్లు తమ పేర్లను సరిచూసుకోవచ్చు. ఏవైనా తప్పులున్నా, పేర్లు గల్లంతైనా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు అవకాశం కల్పించారు. తుది జాబితా వెలువడిన తర్వాతే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన తదుపరి కార్యాచరణ ఉంటుందని అధికారులు తెలిపారు. దీంతో మున్సిపాలిటీల్లో ఎన్నికల సందడి మొదలుకానుంది.

# పల్లె పల్లెకు కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకువెళ్లే బాధ్యత యువజన కాంగ్రెస్ కార్యకర్తలదే

### గరిడెపల్లి కిషోర్ వైరా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు



వైరా నేటి శుభోదయ: వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ వైరా నియోజక వర్గస్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గరిడెపల్లి కిషోర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారుఈ సందర్భంగా అసెంబ్లీ అధ్యక్షులు గరిడెపల్లి కిషోర్ ఐదు మండలాల




యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మరియు నియోజకవర్గ మండలాల కార్యవర్గ సభ్యులను సభకు పరిచయం చేస్తూ సర్వసభ్య సమావేశం ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడంలో నిత్యం కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు, ఉచిత బస్సు ప్రయాణం నుండి నేటి సన్న బియ్యం వారికి అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే సొంతం అని వారు కొనియాడారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్ పై 500రూపాయల సబ్సిడీ,అర్హులైన ప్రతి పేదవారికి ఇందిర గృహాలు, సన్న బియ్యం, అర్హులైన ప్రతివారికి రేషన్ కార్డులు, హాస్టల్స్ లో విద్యార్థులకు మిస్ చార్జీల పెంపకం ఇలా అనేక విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ముందుకు సాగుతున్న వేళ ఈ




పథకాలన్నీ ప్రజలకుచేరవేయాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ దే అని యడ్లపల్లి సంతోష్ తెలిపారు.ఈ సందర్భంగా గరిడెపల్లి కిషోర్ మాట్లాడుతూవైరానియోజకవర్గంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలోజరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిందిగా వారు కమిటీలను స్పష్టమైన ప్రణాళికతో కూడినకార్యచరణనువివరించారు.మండలాల వారీగా యువజన కాంగ్రెస్ బలోపేతం చేస్తూ పనితీరు ఆధారంగా యువజన కాంగ్రెస్లో ప్రమోషన్ తో పాటు ఖాళీగా ఉన్నటువంటి పదవులకు కొత్త ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలురుపాడు, ఏన్కూర్, వైరా మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్, నిమ్మల నాగేశ్వరరావు, బొల్లం గోపీచంద్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పిడియాల వినోద్, ఏన్కూరు వైస్ ప్రెసిడెంట్ భూక్యారవిజూలూరుపాడు వైస్ ప్రెసిడెంట్ రాఘవ,వైరా వైస్ ప్రెసిడెంట్ జవజి సతీస్, రాచకొండ సాయి, వేముల శ్రీనాథ్, విజయ్, నిఖిల్, పాపకంట సాయి, సాయి ఆర్.సి, బెన్ని, విలియమ్స్, గోపీనాథ్, నోయల్, ఏదునూరు సాయి, ప్రశాంత్ రంజిత్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు

## ఆయిల్ ఫెడ్ సంస్థ బోనకల్ లో పామాయిల్ గెలలు సేకరణ కేంద్రం తక్షణమే ఏర్పాటు చేయాలి

### హార్టికల్చర్ శాఖలో ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయకుండా రైతులకు అవసరమైన సలహాలు ఇవ్వటం ఎలా సాధ్యం?

### రాష్ట్ర ప్రభుత్వం కు పామాయిల్ మొక్కలు నాటించడం పై ఉన్న శ్రద్ధ, రైతులకు అవసరమైన సలహాలు సూచనలు భాధ్యత గా అందించడం లో లేదు

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు




వైరా నేటి శుభోదయ: బోనకల్ మండలం లో పామాయిల్ సాగు చేయుచ్చిన ఆయిల్ ఫెడ్ సంస్థ గెలలు సేకరణ సెంటర్ ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని తక్షణమే బోనకల్ లో పామాయిల్ గెలలు సేకరణ సెంటర్ ఏర్పాటు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పామాయిల్ రైతు సంఘం నాయకులు తుంబూరు మహేశ్వర రెడ్డి కొంక్యెరపాటి పుల్లయ్య అన్నారు. బోనకల్ మండల కేంద్రము లో జరిగిన పామాయిల్ రైతు సదస్సులో రాంబాబు మహేశ్వర రెడ్డి, పుల్లయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రణాళికలు అమలు చేస్తున్నారు అని అన్నారు,హడావుడిగా పామాయిల్ మొక్కలు రైతులు



చేత సాగు చేయిస్తూ రైతులకు అవసరమైన సలహాలు సూచనలు హార్టికల్చర్ శాఖ అధికారుల ద్వారా మరియు ఆయిల్ పెయిడ్ సంస్థ ద్వారా అందించడంలో విఫలం చెందారని అన్నారు. పామాయిల్ తోటలో పెంపకంలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని రైతులకు ఏ విధమైన సస్యరక్షణ చర్యలు తీసుకోవాలో అర్థం కావడం లేదని ఖమ్మం జిల్లాలో ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకరు మాత్రమే హార్టికల్చర్ అధికారి ఉన్నారని, రైతులకు ఎలా సేవలు అందుబాటులో ఉంటాయని ప్రశ్నించారు. బోనకల్ మండలంలో పామాయిల్ తోటలు సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని ఆయిల్ పేడుకు గెలలు పంపించుటకు సేకరణ కేంద్రం బోనకల్ మండలం లో లేకపోవడంతో 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న వైరాగ తరలించాలంటే అదనపు ఖర్చు అవుతుందని అరకొర దిగుబడులతో ఆదాయం రాక ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులకు అదనపు భారం మరింత ఆర్థిక నష్టాన్ని చేకూరుస్తుందని వెంటనే ఆయిల్ పెయిడ్ సంస్థ బోనకలలో పామాయిల్ గెలలు సేకరణ సెంటర్ ఏర్పాటు చేయాలని లేకపోతే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఆయిల్ పేట సంస్థ సర్వగా చేసిన పామ్ ఆయిల్ మొక్కల్లో గెలలు రాణి మొక్కలు అధిక స్థాయిలో ఉండి రైతులు భయాందోళన గురవుతున్నారని నాసిరకం మొక్కలు పంపిణీ చేసిన ఆయిల్ పేట సంస్థ బాధ్యత వహించి రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పామాయిల్ రైతు సంఘం నాయకులు చలకాని వెంకట్రావు, దొడ్డ చక్రధర్ రెడ్డి,తెలంగాణ రైతు సంఘం మధుర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు పామాయిల్ రైతులు సూర్యదేవర రామ్మోహన్ రావు పారుపల్లి పూర్ణచంద్రరావు, కరివేత పిచ్చయ్య తన్నీరు పుల్లారావు, ఉమ్మినేని శ్రీనివాసరావు, ఆళ్ల ప్రసాద్, గాంధీ, తన్నీరు రత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# మీ తండ్రి ఆశయాలు ఎంత గొప్పవో సమాజానికి చెప్పాలే

సమాధానం చెప్పకుండా చెప్పుతో కొట్టిస్తాననిపిస్తున్న దుద్దిళ్ల శ్రీధర్

ఆనాడు అన్నం పెట్టి ఆదరిస్తే జవాబు చెప్పకుండా తిట్టిపిస్తున్నడు

దుద్దిళ్ల కుటుంబ చరిత్ర నాకు తెలిసినంత ఎవరికి తెలియదు

నన్ను చెప్పుతో కొడతానన్నోళ్లతోనే నిన్ను చెప్పుతో కొట్టిస్తా

ఎమ్మెల్యేగా చిత్తుగా ఓడించిన నేనే...నీ కుటుంబ చరిత్ర చిట్టా విప్పుతా

రాజ్యాంగం పట్టుకుని సమాజ మేల్కొలుపుకు ప్రయత్నం చేస్తున్నా

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని, డిసెంబర్-30, నేటిశుభోదయ: పదే పదే మా తండ్రి ఆశయాల సాధన కోసమే పనిచేస్తున్నానని చెప్తున్న మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మీ తండ్రి శ్రీపాదరావుకు నిజమైన వారసుడివి అయితే నీ తండ్రి ఆశయాలు ఏంటో ఈ సమాజానికి చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సవాల్ చేశారు. మంగళవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తండ్రి ఆశయాలంటే చిన్నకాళేశ్వరం పూర్తి చేస్తానని చెప్పి ఇప్పటి వరకు పూర్తి చేయకపోవడమేనా అనిప్రశ్నించారు. ఎమ్మెల్యేగా గెలిచిన రెండు రోజులకే ఇసుక బంద్ చేయిస్తానని మాట ఇచ్చి ఇప్పటి వరకు ఇసుక బంద్ చేయించకపోవడమేనా...యువకులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని మభ్యపెట్టి ఇప్పటి వరకు నలుగురికి ఉద్యోగాలు పెట్టించకపోవడమేనా తండ్రి ఆశయాలంటే అని ప్రశ్నించారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ చెప్పిన మాటలను రికార్డు ప్రకారం అడిగితే సమాధానం చెప్పకుండా దొంగచాటున చీకట్లో వీడియోలు పెట్టించడం, చెప్పులతో కొట్టిస్తానని అనిపిస్తున్నాడని ఆయన అన్నారు. తనను తిట్టేవాళ్లంతా తనవాళ్లేనని తనకు తెలుసునని, వాళ్లు తనకు శత్రువులు కాదని కేవలం దుద్దిళ్ల కుటుంబమే తనకు శత్రువులన్నారు. మూడు ఓట్లు, మూడు వందల కుటుంబాలు ఉన్న దుద్దిళ్ల కుటుంబానికి 40ఏండ్లు ఓట్లు వేసి అధికారం ఇస్తే ఆ కుటుంబం ఈ సమాజాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. 40ఏండ్లలో



మా ఆకలి కష్టాలు తీర్చాలని, అర్థం కావాలని మా కన్నీళ్లు తుడువాలని పోరాటం చేస్తున్నామని, ఈ సమాజాన్ని మేల్కొల్పాలనే తపన పడుతుంటే తనను తనవాళ్లతో చెప్పులతో కొట్టిస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడని, తాను ఊకదంపుడు బెదిరింపులకు భయపడనని, నేరుగా బాజాప్తా ప్రశ్నిస్తున్నానని అన్నారు. ఆనాడు శ్రీపాదరావు మరణిస్తే తాను దుద్దిళ్ల శ్రీధర్‌ను రాజకీయాల్లోకి తీసుకువచ్చి శ్రీధర్‌బాబు అని నామకరణం చేసి రాజకీయ ఓనమాలు నేర్పించానని గుర్తు చేశారు. అన్నం పెట్టి ఆదరిస్తే ఈనాడు తనను చెప్పులతో కొట్టిస్తానని ఒకరితో బుద్ధి చెప్పిస్తానని మరొకరితో తిట్టిపిస్తున్నాడని అన్నారు.ప్రజాస్వామ్యం విలువ, ఓటు విలువలు తెలిసిన వాళ్లు, దుద్దిళ్ల శ్రీధర్ మంచివాడు అనుకునే వాళ్లకు అర్థం కావాలని అంబేద్కర్ సాక్షిగా మాట్లాడుతున్నానని అన్నారు. తనకు దుద్దిళ్ల కుటుంబ చరిత్ర తెలిసినంతగా ఈ నియోజకవర్గంలో ఎవరికి తెలియదని, దుద్దిళ్ల శ్రీధర్ అన్నకు పిల్లలు కాకుండా ఉన్న విషయం, చిన్న చెల్లె సంసారం, మీ బార్యాభర్తల సంసారం, నీ తండ్రి చావు విషయాలు అని తెలుసునని, నీ తమ్ముడి బోగస్ కంపెనీలు ఎలా నడుస్తున్నాయో తెలుసునన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ మారకపోతే కుటుంబ చరిత్ర చిట్టా మొత్తం విప్పుతానని ఆయన స్పష్టం చేశారు. నన్ను చెప్పుతో కొట్టుతా అన్నోళ్లతోనే నిన్ను కొట్టించే వరకు విశ్రమించనని శపతం చేశారు. దుద్దిళ్ల శ్రీధర్‌పై 19వేల మెజార్టీతో చిత్తు చిత్తుగా ఓడించిన తనను చెప్పుతో కొట్టిస్తాననిపించడం ఎంత వరకు సమంజసమో సమాజం ఆలోచన చేయాలని, మాజీ ఎమ్మెల్యే స్థాయి నాయకుడినని, 35ఏండ్లుగా ప్రజాక్షేత్రంలో ఉన్న తనను తిట్టించడమేంటని ప్రశ్నించారు. తాను అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాక్షేత్రంలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని, తాను తుపాకి పట్టుకుని తిరుగడం లేదని రాజ్యాంగం పట్టుకుని తిరుగుతున్నానని ఆయన వివరించారు. ఆనాడు 900కోట్లు అని బదనాం చేసి ఇప్పటి వరకు 9రూపాయలు కూడా చూపించలేదని, తనను గుండా, రౌడీ మర్డరిస్ట్ అంటున్నారని, అలా అయితే ఈనాడు తనను ఎవరైనా చెప్పులతో కొడుతాననే ధైర్యం చేస్తారా అని ప్రశ్నించారు, ఈ సమాజాన్ని తాను పదేండ్లు ప్రేమించానని, నిజంగా దుద్దిళ్ల శ్రీధర్ అంటేనే భయపడుతున్నారనే విషయం ప్రతి ఒక్కరికి తెలుసునన్నారు. ప్రజల ఓట్లతో గెలిచినవాళ్లే ప్రజల ఆకలి కష్టాలు తీర్చుతారని, ఈ క్రమంలో తాను ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నానని, తన కంఠంలో తుది శ్వాస ఉన్నంత వరకు పోరాటం చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో జక్కు శ్రీహర్షిణి రాకేష్,శంకర్ లాల్, శ్రీనివాస్ యాదవ్, రాఘవ రెడ్డి,శంకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



ఏన్కూర్, నేటి శుభోదయం:: ఏన్కూరు మండల వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి ని ప్రజలు భక్తి శ్రద్దల తో నిర్వహించారు. ఆలయాల్లో అర్చనలు ,అభిషేకాలు ఘనంగా జరిగాయి. విష్ణుమూర్తి ఆశీస్సుల కోసం భక్తులు ఉపవాస దీక్షలు పాటించారు . ముక్కోటి ఏకాదశి సందర్భంగా పలు ఆలయాలలో ఉత్తర ద్వార దర్శనం నుంచి విష్ణుమూర్తిని భక్తులు దర్శించుకున్నారు. నాచారం , గార్ల ఓడ్డు ఆలయాల్లో భక్తులు కిటకిట లడారు.దర్శనం కోసం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అర్చకులు అందజేశారు. పలు ఆలయాల్లో నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విస్సన్నపేట మండలంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన -ర్యాలీ



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట మండలంలో 2025- 2026 సంవత్సరానికి గాను నాలుగు గ్రామాలు అనగా విస్సన్నపేట,నరసాపురం,తెల్లదేవరపల్లి, కలగర గ్రామాలను గుర్తించి ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు మహిళా సంఘాలు మరియు రైతులతో పెద్ద సంఖ్యలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీలో జాతీయ వ్యవసాయ మిషన్ పేరిట నినాదాలుగా అజోల్ల ఉండగా యూరియా ఎందుకు దండగ అంటూ నవధాన్యాలు వేయండి భూమికి జీవం పోయండి ఏక పంటలు వద్దు - పలు పంటలు ముద్దు మొదలగు నినాదాలతో అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,గ్రామస్థాయి నాయకులు గరిమళ్ళ భాస్కరరావు,నిగామాను సూరిబాబు గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## మహిళా భక్తుల భద్రత కోసం షీ టీమ్ డెకాయ్ ఆపరేషన్ లు



మంచిర్యాల డిసెంబర్ 30, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రముఖ దేవాలయాల్లో భారీగా మహిళా భక్తులు, బాలికలు తరలివస్తున్న నేపథ్యంలో, మహిళలపై వేధింపులను అరికట్టడానికి రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల షి టీమ్ సిబ్బంది మంగళవారం ప్రత్యేక డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాయి. దేవాలయ పరిసరాలు, క్యూ లైన్లు, బస్ స్టాండ్లు, పార్కింగ్ స్థలాలు, షాపింగ్ ఏరియాల్లో సివిల్ డ్రెస్‌లో షి టీమ్ సిబ్బందిని మోహరించి భక్తులతో కలిసిపోయి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. మహిళా భక్తులపై అసభ్యంగా ప్రవర్తించడం, మొబైల్ ఫోన్లలో ఫోటోలు, వీడియోలు తీయడం, ఈవ్‌టీజింగ్ వంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు. మహిళలు, యువతులు ఏ విధమైన వేధింపులు ఎదురైన వెంటనే డయల్ 100, షి టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700 ద్వారా సమాచారం ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మహిళలు, ఎలాంటి భయంలేకుండా పబ్లిక్ ప్రదేశాల్లో స్వేచ్ఛగా రక్షణ వాతావరణం కల్పించడం రామగుండం కమీషనరేట్ పోలీస్ పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని తెలిపారు.

## యూరియా సరఫరా చేయలేకపోవడం అసమర్థ పాలనకు నిదర్శనం

అధికారులు తక్షణమే స్పందించి

రైతులకు కొరత లేకుండా యూరియాని సప్లై చేయాలి

సంవత్సరాల కెసిఆర్ గారి పాలనలో యూరియా కొరత లేదు

తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాలో

మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



చింతకాని డిసెంబర్ 30(నేటిశుభోదయ): రైతులకు సరిపడా యూరియా అందించాలని చింతకాని తహశీల్దార్ కార్యాలయం వద్ద బి ఆర్ యస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ రైతులకు యూరియా సరిపడా సరఫరా చేయలేకపోవడం కాంగ్రెస్ పార్టీ చేతగానితనానికి నిదర్శనమని గత కెసిఆర్ పాలనలో రైతులు ఇబ్బందులు లేకుండా వ్యవసాయం చేసుకున్నారని అన్నారు. ఇప్పటికైనా మేల్కొని రైతులకు సరిపడ యూరియాని సరఫరా చేయాలని అన్నారు. పరిపాలనలో అనుభవంలేని వారిని ముఖ్యమంత్రిని చేస్తే ఇలానే ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం తహశీల్దార్ కి సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మాజీ ఎంపీపీ గురజాల హనుమంతరావు, రైతు నాయకులు మంకెన రమేష్, మండల నాయకులు గద్దం శ్రీను,వేముల నరసయ్య, పొనుగోతటి రత్నాకర్,బండి రామారావు, వకాయల సత్యం, కోల్లి బాబు,పిన్నెల్లి శ్రీనివాస్, తిమ్మినేనిపాలెం సర్పంచ్ కొమ్ము ప్రభు, కొమట్లగూడెం సర్పంచ్ పరిశుద్ధరావు, తిర్లాపురం సర్పంచ్ వీరబాబు, కోపూరి నవీన్, నాదెండ్ల వెంకటేష్,నాగిలి గొండ మాజీ సర్పంచ్ సురేష్, కొలేటి రాధ తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



చింతకాని డిసెంబర్ 30 (నేటి శుభోదయ): మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయ అర్చకులు నవీన్ శర్మ ప్రత్యేక పూజా కైంకర్యాలు నిర్వహించారు.భక్తులు ఆలయాన్ని రంగు రంగు పూలతో అలంకరించారు. మహావిష్ణు అవతార స్వరూపుడైన శ్రీరాముడు భక్తజనావళికి దేవాలయం ఉత్తరద్వారం నుండి దర్శనమిచ్చారు. గోవిందా గోవిందా జైశ్రీరామ్ అంటూ భక్తులు ఆనంద పారవశ్యంతో పులకించిపోయారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుచ్చిబాబు,నరేశ్ బాబు, బద్రి కాశి ,పోటు కృష్ణ, ఉమరావు, బద్రి నాగేశ్వరరావు, గోదా మంగయ్య,ఆళ్ళ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



## గోపా గౌడ సేవ సంస్థ ఆధ్వర్యంలో గోపా స్వర్ణోత్సవాలు



మంథని, డిసెంబర్-30, నేటి శుభోదయ: గోపా గౌడ సేవా సంస్థ మంథని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గోపా స్వర్ణోత్సవాల సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం, గౌడ సంఘం మంథని లో 50 మందికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ కమిటీ ఎంసీ నెంబర్ ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు దాత, ఐ ఆర్ సి ఎస్ పెద్దపల్లి చైర్మన్ కావేటి రాజగోపాల్ ఆర్థిక సహకారంతో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగినది. సూరయ్య పల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన ఆరెల్లి సూచిత వరుణ్ గౌడ్ దంపతులను మంథని డివిజన్ గోపా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో అరెల్లి మల్లయ్యగౌడ్, రవితేజ గౌడ్, డాక్టర్ బుద్దార్థి సతీష్ పటేల్, నరేందర్ రెడ్డి, మేడగోని రాజమౌళి గౌడ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కోసం రైతుల పడిగాపులు...



ఏన్కూర్, నేటి శుభోదయం:: యాసంగి పంటలను సాగు చేస్తున్న రైతుల కు యూరియా కష్టాలు తప్పడం లేదు.ఏన్కూరు మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయం వద్ద రైతులు బారులు తీరి ఉన్నారు. పాత పద్ధతిలోనే యూరియా కోసం బారులు తీరాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోయారు. యాప్ వచ్చినప్పటికీ ఫలితం లేదని,రైతులు క్యూ లైన్ లో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు అన్నారు. మంగళవారం తెల్లవారుజాము నుంచి సొసైటీ కార్యాలయం ముందు క్యూ లైన్ కట్టారు . ఉదయం నుండి తిండి తిప్పలు లేకపోయినా యూరియా కోసం ఉన్నామని రైతులు తెలిపారు. సొసైటీ కార్యాలయంలో వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరిన దృశ్యాలు కనిపించాయి. పోలీస్ పహారా మధ్య యూరియా పంపిణీ చేశారు.



## హజ్ యాత్రికుల కోసం శిక్షణ శిబిరం

– ముఖ్యఅతిథిగా మహమ్మద్ అలీ షబ్బీర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 30 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో బోధన్ రోడ్‌లోని నిజాం ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో ఈ ఏడాది హజ్‌కు వెళ్లనున్న యాత్రికుల కోసం హజ్ శిక్షణ శిబిరం మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఉదయం ప్రారంభమైన ఈ శిక్షణ శిబిరం మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగగా,జిల్లాకు చెందిన హజ్ యాత్రికులందరూ పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణ పొందారు.ఈ శిక్షణ శిబిరాన్ని ప్రభుత్వ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ సంక్షేమ శాఖల సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఖుస్రో పాషా పాల్గొని యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మత పండితులు హజ్ యాత్రకు సంబంధించిన ముఖ్యమైన ధార్మిక నియమాలు,విధి విధానాలు,హజ్ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు,ప్రయాణ ఏర్పాట్లు, వసతి, రవాణా తదితర లాజిస్టిక్ అంశాలపై యాత్రికులకు సమగ్ర అవగాహన కల్పించారు.హజ్ యాత్రలో ఎదురయ్యే సమస్యలు,వాటికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా స్పష్టంగా వివరించారు.మహిళా హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక సౌకర్యాలు,ప్రత్యేక కూర్చోవడం,మార్గనిర్దేశం ఏర్పాటు చేయడం విశేషం.శిక్షణ శిబిరంలో పాల్గొన్న హజ్ యాత్రికులు తమ సందేహాలను నేరుగా మత పండితులు,నిర్వాహకులను అడిగి నివృత్తి చేసుకున్నారు.ఈ శిక్షణ శిబిరం వల్ల హజ్ యాత్రను సక్రమంగా,భక్తి భావంతో,సురక్షితంగా నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని యాత్రికులు తెలిపారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ..హజ్ యాత్రికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.తెలంగాణ నుంచి హజ్‌కు వెళ్లే ప్రతి యాత్రికుడికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.మక్కాలో కూడా ఇక్కడి నుంచి వెళ్లే హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు,సహాయ సేవలు,సౌకర్యాలు అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యులు,జిల్లా నాయకులు,అధికారులు,పెద్ద సంఖ్యలో హజ్ యాత్రికులు పాల్గొని శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేశారు.



## వాటర్ షెడ్ తో నీటి సంరక్షణ సాధ్యం




పులిచెర్ల, డిసెంబర్ 30,(నేటి శుభోదయ) :వాటర్ షెడ్ పథకం ద్వారా నీటి సంరక్షణ సాధ్యమవుతుందని సర్పంచ్ గిరిధర్ రెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ గోవిందరెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం మతుకువారిపల్లిలో మంగళవారం వాటర్ షెడ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వాటర్ షెడ్ పిఓ తేజస్విని వాటర్ షెడ్ ప్రయోజనాలు, పనులు కల్పన . తదితర వాటిపై సమగ్రంగా వివరించారు. ఈ సమావేశంలో సభ్యులు రామచంద్రారెడ్డి, సురేంద్రనాథ రెడ్డి, వాణిశ్రీ, రమణయ్య, దామోదర్ రెడ్డి, హేమలత, రేవతి, సుభద్ర, రమేష్ బాబు,శాంతి తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల వారీగా ఓటరు జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్





డిసెంబర్ 30, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో గల వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ వలియత్ అలీ లతో కలిసి కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులతో వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా స్పష్టంగా రూపొందించాలని తెలిపారు. వార్డులలో నివాస ప్రాంతాలకు సమీపంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు మంచి ప్రాంతాలను గుర్తించాలని, పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లకు మించి ఉండకుండా ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు. జనవరి 1, 2026 నాడు పోలింగ్ కేంద్రాల వారీగా ముసాయిదా జాబితా తయారు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల పనులను త్వరగా పూర్తి చేయాలని, వేసవిలో త్రాగునీటికి సమస్య రాకుండా నిరంతరం ప్రతి నివాసానికి త్రాగునీరు అందించేందుకు ముందస్తు కార్యచరణ రూపొందించాలని తెలిపారు. పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని, సంబంధిత అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఆపదల్లోనూ.. అవసరాల్లోనూ ఉన్న కుటుంబాలను రికార్డ్ స్థాయిలో ఆదుకున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే..'

### జనసేన పార్టీ 'నా సేన కోసం.. నా వంతు' రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): 'ఆపదల్లోనూ.. అవసరాల్లోనూ ఉన్న కుటుంబాలను ఆదుకుని వారికి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని జనసేన పార్టీ 'నా సేన కోసం.. నా వంతు' రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలంలో పలువురు బాధితులకు శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సిఫార్సుతో సి.ఎం.ఆర్.ఎఫ్. నిధులు ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం జనసేన పార్టీ 'నా సేన కోసం.. నా వంతు' రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి లబ్ధిదారులకు ఇళ్లకు వెళ్లి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎంఆర్ ఎఫ్ నుండి రికార్డు స్థాయిలో ఎన్నో కుటుంబాలను ఆదుకుంటూ నిధులు మంజూరు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వాన్నిదేనన్నారు. శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సిఫార్సుతో ఎంఆర్ఎఫ్ నిధులు నుంచి ఆశ ఆకులకి రూ. 1,50,312- లు, ఆదివరపు లక్ష్మికి మంజూరు అయిన రూ. 40,000- ల చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి అందజేశారు. అలాగే గాదరాడ గ్రామానికి చెందిన యర్రా భార్గవి సంతోషికి మంజూరు అయిన రూ. 37,292- లు, పిన్నమరెడ్డి లక్ష్మికి మంజూరు అయిన రూ. 20,000- ల చెక్కులను శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి అందించారు. అదేవిధంగా కోరుకొండ, సీతానగరం మండలాలలోని పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోరుకొండ మండల అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బదిరెడ్డి దొర, సీనియర్ నాయకులు ముక్కా రాంబాబు, తాటికొండ బుజ్జి, కొచ్చర్ల బాబి, మండపాక శ్రీను, పసుపులేటి శివ, కొచ్చర్ల కావ్య, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## విద్యావంతులు,నిరుద్యోగ మహిళలకు నైపుణ్యాభివృద్ధి దిశగా మరో ముందడుగు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 30 నేటి శుభోదయ: నిజామాబాద్ పట్టణంలో విద్యావంతులు, నిరుద్యోగ మహిళ అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఇనిస్టిట్యూట్ బైతుల్ మాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కేంద్రంలో త్రైమాసిక ప్రమోషన్ స్కిల్స్ శిక్షణా కోర్సు పథకాన్ని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం 4% రిజర్వేషన్ అందించడం ద్వారా మైనార్టీ పిల్లలు ఇంజనీరింగ్ ఎంబీబీఎస్ చదివి డాక్టర్ ఇంజనీర్లు అవుతున్నారు.మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలంటే నైపుణ్య శిక్షణ ఎంతో కీలకమని అన్నారు.ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని,అందులో భాగంగానే బైతుల్ మాల్ సంస్థ ద్వారా ఉచిత శిక్షణా కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.ఈ శిక్షణ కేంద్రం మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి రోడ్ నిర్మాణానికి పది లక్షల రూపాయలు,భవన మొదటి అంతస్తు నిర్మాణానికి 25 లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు వెల్లడించారు.అదేవిధంగా సంస్థ మరింత అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో తన సొంత నిధుల నుంచి రెండు లక్షల రూపాయలను అందజేసినట్లు తెలిపారు.ఈ ఉచిత శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యావంతులైన నిరుద్యోగ మహిళలు,విద్యార్థులకు ఉపాధికి అనుకూలమైన పలు కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ముఖ్యంగా కంప్యూటర్ శిక్షణ,టైలరింగ్, మెహందీ డిజైన్,అడ్వాన్స్ బ్యూటీషియన్ వంటి కోర్సుల్లో నిపుణుల ద్వారా శిక్షణ అందించి,భవిష్యత్తులో స్వయం ఉపాధి సాధించేలా మార్గనిర్దేశం చేయనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో బైతుల్ మాల్ సంస్థ ప్రతినిధులు,స్థానిక నాయకులు,శిక్షణార్థులు పాల్గొని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కి కృతజ్ఞతలు తెలిపారు.మహిళల జీవితాల్లో మార్పుకు ఈ శిక్షణ కేంద్రం దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



## జంగుబాయి దేవాలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

### ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గొడం నగేష్

ఆసిఫాబాద్ డిసెంబర్ 30, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: జంగుబాయి దేవాలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గొడం నగేష్ అన్నారు.





మంగళవారం జిల్లాలోని కెరమెరి మండలం కోటపరంధోలి గ్రామంలో నిర్వహించిన జంగుబాయి జాతరలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, మహారాష్ట్ర లోని యావత్ మాల్ నియోజకవర్గ శాసనసభ్యులు తొడసం రాజు లతో కలిసి ఆలయ క్షేత్రాన్ని సందర్శించి జంగుబాయి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ పవిత్రమైన పుష్య మాసంలో జంగుబాయి క్షేత్రంలో నిర్వహిస్తున్న జాతరకు తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని, తదనగుణంగా క్షేత్రంలో జాతర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జంగుబాయి దేవతను భక్తితో కొలుస్తారని, ప్రకృతి ఒడిలో సహజ సిద్ధంగా జంగుబాయి దేవత కొలువై ఉందని తెలిపారు. గిరిజనులు తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని, భవిష్యత్తు తరాలకు అందించాలని, వచ్చే రోజులలో జంగుబాయి క్షేత్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. రహదారి సౌకర్యం, ఆలయ క్షేత్రం చుట్టూ ప్రహరీ నిర్మాణం, విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, త్రాగునీటి



వసతి కల్పిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ జంగు భాయ్ ఉత్సవాలకు ప్రభుత్వం ద్వారా ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దర్శనానికి వచ్చే భక్తులకు మరుగుదొడ్లు, మూత్రశాలలు, స్నానపు గదులు, రహదారి, ప్రహరీ నిర్మాణం, లైటింగ్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ వందల సంవత్సరాల చరిత్ర కలిగిన జంగుబాయి దేవస్థానం అభివృద్ధికి తెలిపారు. మహారాష్ట్రలోని యవత్ మాల్ శాసనసభ్యులు మాట్లాడుతూ జంగుబాయి దేవస్థానం అభివృద్ధికి ఇరు రాష్ట్రాల అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు మార్లవాయిలు జరిగే హైమన్ డార్ఫ్ వర్ధంతి కార్యక్రమ సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు.అంతకు ముందు కటోడీలు జాతరకు విచ్చేసిన అతిథులకు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జంగుబాయి ఉత్సవ కమిటీ చైర్మన్ సలాం శ్యామ్ రావు, అధ్యక్షులు కొడప జాకు, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ పట్టణంలో భారీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### రూ.6 కోట్ల 50 లక్షల వ్యయంతో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 30 నేటి శుభోదయ: నిజామాబాద్ పట్టణంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే సంకల్పంతో ప్రభుత్వం భారీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది.ఈ క్రమంలో రూ.6 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆధునిక వాటర్ ట్యాంకుల పనులకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శంకుస్థాపన చేశారు.అనంతరం పట్టణంలోని కేకే గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ప్రజాప్రతినిధులు,అధికారులు,పార్టీ నాయకులతో కలిసి అభివృద్ధి అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ..నిజామాబాద్ పట్టణంలో వేగంగా పెరుగుతున్న జనాభా,పట్టణ విస్తరణను దృష్టిలో పెట్టుకుని తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం ముందుచూపుతో నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు.గతంలో ఎన్నడూ లేనంతగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు."ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.నీరు ప్రజల ప్రాథమిక హక్కు.వేసవి కాలంలో ఒక్క ఇంట్లోనూ నీటి ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో ఈ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం" అని షబ్బీర్ అలీ అన్నారు.ఈ పనులు పూర్తయితే



పట్టణంలోని పలు ప్రాంతాల్లో సంవత్సరాలుగా ఉన్న నీటి కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టులో భాగంగా ఆటోనగర్ ప్రాంతంలో రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో 16 లక్షల లీటర్ల సామర్థ్యం గల భారీ వాటర్ ట్యాంకును నిర్మించనున్నట్లు తెలిపారు.దీని ద్వారా ఆటోనగర్‌తో పాటు పరిసర కాలనీలకు నిరంతర నీటి సరఫరా సాధ్యమవుతుందని అధికారులు వివరించారు. అలాగే సైలని నగర్‌లో రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో 9 లక్షల లీటర్ల సామర్థ్యం గల మరో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ ట్యాంక్ వల్ల ఆ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని చెప్పారు.ఇదే విధంగా మదీనా ఈద్గా సమీపంలో రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో 9 లక్షల లీటర్ల కెపాసిటీ కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు.ఈ ట్యాంక్ ద్వారా మదీనా ఈద్గా పరిసర కాలనీల ప్రజలకు నిరంతర,సమృద్ధి నీటి సరఫరా అందనుందని తెలిపారు.నిజామాబాద్ పట్టణ అభివృద్ధి నా బాధ్యత.రోడ్లు,డ్రైనేజీ,తాగునీరు,విద్యుత్ వంటి మౌలిక వసతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదు.ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపడమే మా విధానం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కార్పొరేషన్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మతోన్మాద రాజకీయాన్ని తిప్పికొట్టేందుకు కార్యకర్తలు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

**కార్పొరేషన్ మునిసిపల్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిపిఎం కార్యకర్తలు సిద్ధం కావాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.....**

**స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన విజయాలతో ప్రజా పోరాటాలను పెంపొందిద్దాం**

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు.**

**సిపిఎం పాలేరు డివిజన్ విస్తృత స్థాయి సమావేశంలో వక్తల పిలుపు.**

తిరుమలాయపాలెం డిసెంబర్ 30 ( నేటి శుభోదయ): కేంద్రంలో బిజెపి ఆర్ఎస్ఎస్ అలంబిస్తున్న మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా సిపిఎం కార్యకర్తలు సమశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. పిండిప్రోలు గ్రామంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ అధ్యక్షతన జరిగిన పార్టీ పాలేరు నియోజకవర్గ విస్తృస్తాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జాన్ వెస్లీ మాట్లాడుతూ కేంద్రంలో పరిపాలిస్తున్న బీజేపీ పార్టీ ఒకవైపున ప్రజల పైన ఆర్థిక బారాలు మోపుతూ మరొకవైపున మతోన్మాద రాజకీయాలు చేస్తుందని ఆయన అన్నారు. ప్రజలు ఆర్థిక భారాలు మోయలేక ఉద్యమాలకు రాకుండా మతోన్మాద మతోన్మాద రాజకీయాలు చేస్తూ ప్రజలను రెచ్చగొడుతుందని, ఆ మత్తులో ప్రజలను ఉంచి రాజకీయాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. అందుకే బిజెపి ఆర్ఎస్ఎస్ ను సైతాధికంగా ఎదుర్కోవటం కోసం సిపిఎం కార్యకర్తలు సిద్ధం కావాలని, మరొక పక్క వస్తున్న సమస్యలపై సమస్యల పోరాటాలకు కూడా సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని, హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను



అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆయన ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో సిపిఎం కు మద్దతు గెలిపించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా సిపిఎం పార్టీలో గెలిచిన సర్పంచులకు, ఉప సర్పంచ్లకు వార్డు మెంబర్లకు మరియు పోటీ చేసిన అభ్యర్థులకు సన్మాన



కార్యక్రమం ఏర్పాటు చేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ పాలేరు డివిజన్ వ్యాప్తంగా 8 సర్పంచులు ఏడుగురు ఉప సర్పంచ్లు 100కు పైగా వార్డులు గెలుచుకున్నామని, అనేక ప్రలోభాలు పెడుతున్నప్పటికీ పోరాడే వాడి కోసం ఓట్లు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన నాయకులందరూ ఆ పదవి ప్రజల కోసం ఉపయోగించాలని ఆయన అన్నారు. మంచి పరిపాలనందించి సిపిఎం వారసత్వాన్ని గతంలో ప్రజాప్రతినిగా పనిచేసిన వారి వారసత్వాన్ని పెంచాలని ఆయన ఈ సందర్భంగా గెలిచిన ప్రజాప్రతిని సూచన చేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ కేంద్ర కమిటీ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ఇచ్చే పిలుపులను పాలేరు నియోజకవర్గం వ్యాప్తంగా అమలు చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని, స్థానిక ఎన్నికల్లో ప్రజలు తీర్పుతో మరింత ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లి రానున్న ఎన్నికల్లో సిపిఎం కి మరిన్ని స్థానం వచ్చే విధంగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని అనిపిస్తుంది. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బండి పద్మ, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.. ఈ విస్తృత సమావేశంలో పార్టీ డివిజన్ నాయకులు కొమ్ము శ్రీను, నంద్ర ప్రసాద్, సుదర్శన్ రెడ్డి, గౌడవర్తి నాగేశ్వరరావు, మల్లెల స నుమంతరావు, కె.వి.రెడ్డి, దాసరి మహేందర్, పుల్లూరి నాగేశ్వరరావు, పద్మనాభుల సుధాకర్, బింగి రమేష్, వెంకన్న, తెగినాటి మంగ తాయారు, సుగుణమ్మ, గెలిచిన సర్పంచులు పిండిప్రోలు సర్పంచ్ కామల్ల సువార్త, ఆరంపల వినోద ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్ లతో పాటుగా పార్టీ డివిజన్,మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శిలు, పార్టీ ముఖ్యులు మొత్తం 700 మంది పైగా పిండిప్రోలు గ్రామ శాఖ కార్యదర్శి దొడ్డ లింగస్వామి, మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి, రామనబోయిన రవి, చల్లా వెంకటేశ్వర్లు, దొండేటి నిర్మల్ రావు, పిట్టల పాపారావు, పప్పుల ఉపేందర్, పప్పుల ప్రసాద్, కాంపాటి బాబురావు, దాసరి మహేందర్, కొత్తపల్లి వెంకన్న, కామల్ల వీరభద్రం, పప్పుల చిన ఉపేందర్, తుళ్లూరు నాగేశ్వరరావు, వశపొంగు వీరన్న, బండారు సైదులు, నేరుసుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# సమిష్టి కృషితో నేరాల నివారణ

## రోడ్డు ప్రమాదాలు తగ్గించగలిగాం

## డ్రంకన్ డ్రైవ్ తనిఖీలతో సత్ఫలితాలు

## వార్షిక క్రైమ్ రిపోర్ట్ వెల్లడించిన సీపీ సాయి చైతన్య

## డ్రగ్స్ పై ఇక యుద్ధం చేస్తామని ప్రకటన




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 30 నేటి శుభోదయ: పోలీస్ సిబ్బంది అంకితభావం,ప్రభుత్వ విభాగాల సమన్వయం,ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకు కృషి చేస్తున్నట్టు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్.,తెలిపారు.పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో 2025 వార్షిక క్రైమ్ రిపోర్ట్ ను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే ఓవరాల్ గా క్రైమ్ రేటు తగ్గినట్టు తెలిపారు.గతేడాది మొత్తం 8983 వివిధ నేరాలు నమోదు కాగా,2025లో 8624 కేసులకు తగ్గినట్టు తెలిపారు.పిల్లలపై జరిగే నేరాల సంఖ్య 120 నుంచి 168కి పెరిగినట్టు తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చినట్టు సీపీ తెలిపారు.బ్లాక్ స్పోర్ట్స్ గుర్తించి ఆయా చోట్ల రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలతో రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గినట్టు తెలిపారు.గతేడాది మొత్తం 857 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా 353 మంది మృతిచెందగా,782 మంది గాయపడ్డారని,2025వ సంవత్సరంలో 780 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా 276 మంది మృతిచెందినట్టు తెలిపారు.ప్రమాదాలను తగ్గించడంతో పాటు మృతుల సంఖ్యను తగ్గించగలిగినట్టు తెలిపారు.డ్రంకెన్ డ్రైవ్ పై ఉక్కుపాదం డ్రంకెన్ డ్రైవ్ నిరంతరం చేపట్టిన తనిఖీలతో మంచి ఫలితాలు వస్తున్నట్టు తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణలో సైతం ఈ తనిఖీలు దోహదం చేస్తున్నట్టు తెలిపారు.గతేడాది మొత్తం 8410 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు కాగా.. ఈసారి విస్తృత తనిఖీలతో ఆ సంఖ్య 17,627 కు చేరిందని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడంతో వారితో పాటు ఎదుటి వారికి కూడా ప్రమాదకరమని కావున ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.డ్రగ్స్ పై యుద్ధం రానున్న సంవత్సరంలో కొన్ని లక్ష్యాలతో ముందుకు వెళ్తున్నట్టు సీపీ తెలిపారు.ప్రధానంగా డ్రగ్స్ పై యుద్ధం చేయనున్నామని తెలిపారు.ఇది వరకే కళాశాలల్లో, గ్రామాల్లో పలు చోట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని ఇది మరింత విస్తరించనున్నట్టు తెలిపారు.నిజామాబాద్ జిల్లాకు ప్రధానంగా జాతీయ రహదారులను ఆనుకొని ఉండటంతో అంతర్ రాష్ట్ర దొంగలు దోపిడీలకు పాల్పడుతున్నారని, వీటిని నివారించడ కోసం డైనమిక్గా పెట్రోలింగ్ చేపట్టనున్నట్టు తెలిపారు.ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించినట్టు తెలిపారు. వరదలతో వెంటనే సాయం చేసేందుకు వీలుగా డీడీఆర్ఎఫ్ ఫోర్స్ను పోలీస్ శాఖ నుంచే సిద్ధం చేస్తున్నామని తక్షణం రెస్పాండ్ అయ్యేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సైబర్ నేరాలపై మరింత అవగాహన




కల్పిస్తున్నామని వెల్లడించారు.అడ్డంకి కాము..కానీ హద్దు మీరొద్దు కాగా న్యూయర్ వేడుకలపై సీపీ పలు సూచనలు సలహాలు ఇచ్చారు.సంబరాలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ అడ్డంకి కాదని,కానీ హద్దులు మీరొద్దని సూచించారు. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా మరింత విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించనున్నట్టు తెలిపారు.మద్యం తాగి రోడ్లమీద వాహనాలు నడిపిస్తే రూ.10 వేలకు మించిన ఫైన్తో పాటు జైలు శిక్ష సైతం పడనున్నట్టు హెచ్చరించారు.ఈ సందర్భంగా అదనపు డి.సి.పి(అడ్మిన్)జి.బస్వా రెడ్డి,నిజామాబాదు ఏసిపి రాజా వెంకటరెడ్డి,బోధన్ ఎసిపి శ్రీనివాస్,ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర్ రెడ్డి,ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ,సైబర్ క్రైమ్ ఏసిపి వై.వెంకటేశ్వర్ రావ్,స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీశైలం,సిఐలు,ఎస్సైలు,సిసిఆర్బి సీఐ వీరయ్య,ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## తిరుమలయ పాలెం మండల నూతన సర్పంచులకు, ఉప సర్పంచ్లకు, వార్డు మెంబర్లకు మండల నాయకులకు, కార్యకర్తలకు ఆహ్వానం



తిరుమలాయపాలెం డిసెంబర్ 30 (నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలంలోని నూతన సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు రేపు అనగా 31.12.2025 న ఉదయం 10.30.నిమిషాలకు ఎస్ఆర్ గార్డెన్ నందు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం కలదు. కావున మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు హాజరు కావాల్సింది కోరుతూ మీ. బెల్లం శ్రీనివాస్ తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

## బోధన్ రోడ్‌లో నూతన ఈద్గా ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 30 నేటి శుభోదయ: నిజామాబాద్ పట్టణంలోని పాత ఈదుగా-బోధన్ రోడ్ ప్రాంతంలో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఈద్గా ను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈద్గా ను ప్రారంభించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రసంగిస్తూ..ఈద్గా అనేది ముస్లిం సమాజానికి పవిత్రమైన ఆధ్యాత్మిక కేంద్రం మాత్రమే కాకుండా సామాజిక సౌహార్దం,ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.పాత ఈదుగా ప్రాంతంలో మౌలిక వసతుల కొరతను దృష్టిలో ఉంచుకొని ప్రజల అవసరాల మేరకు ప్రభుత్వం రూ.10 లక్షల నిధులను మంజూరు చేసి ఈ నూతన ఈద్గా నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు.రంజాన్,బక్రీద్ వంటి ముఖ్యమైన పండుగల సందర్భంగా వేలాది మంది భక్తులు సౌకర్యవంతంగా నమాజ్ నిర్వహించుకునేలా విశాల ప్రాంగణం,అవసరమైన మౌలిక సదుపాయాలతో ఈద్గా నిర్మించబడిందని తెలిపారు.మైనారిటీ వర్గాల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ అభివృద్ధి పనులు చేపడుతున్నదని స్పష్టం చేశారు.ప్రజల విశ్వాసం,సహకారంతోనే ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు సాధ్యమవుతాయని పేర్కొంటూ,భవిష్యత్తులో కూడా నిజామాబాద్ పట్టణ అభివృద్ధికి,ముఖ్యంగా మైనారిటీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,మైనారిటీ నాయకులు,మత పెద్దలు,వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.చివరగా ఈద్గా నిర్మాణానికి సహకరించిన ప్రభుత్వానికి,ప్రజాప్రతినిధులకు ముస్లిం సమాజ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

## 'సంక్రాంతి సంబరాలు, క్రీడా పోటీలు, సాంప్రదాయ బద్ధంగా, నిర్వహించుకోవాలి..'

### 'రామసేన' అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు

### శ్రీ రంగపట్నలో సంక్రాంతి క్రీడా, ఆటల పోటీలకు కంబాల లక్ష రూపాయలు విరాళం





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా గ్రామ యువత నిర్వహిస్తున్న క్రీడా, ఆటల పోటీలకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం సోమవారం రాత్రి గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద అందజేశారు. శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన గ్యాంగ్ స్టార్ యువత కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి సంక్రాంతి సందర్భంగా గ్రామంలో పలు క్రీడా, ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని, సహాయ, సహకారాలు అందించాలని కోరారు. స్పందించిన ఆయన లక్ష రూపాయలు చెక్ ఆర్థిక సహాయాన్ని యువతకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు, క్రీడా పోటీలు, సాంప్రదాయ బద్ధంగా, నిర్వహించుకుని, ఎటువంటి గొడవలు, కొట్లాటలకు తావు లేకుండా జరుపుకోవాలని సూచించారు. ప్రతిభగల క్రీడాకారులకు తనవంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. అనంతరం యువకులు కంబాల శ్రీనివాసరావుని ఘనంగా సత్కరించారు.

## రచ్చపల్లి గ్రామాభివృద్ధికి సహకారం అందించాలి

### ఆర్జీ 3 జీఎంను సన్మానించిన రచ్చపల్లి పాలకవర్గం

### గ్రామసర్పంచ్ కనవేన స్వప్న - శ్రీనివాస్



మంథని రూరల్, డిసెంబర్-30, నేటిశుభోదయ: : మంథని మండలం లోని రచ్చపల్లి గ్రామసర్పంచ్ కనవేన స్వప్న - శ్రీనివాస్ పాలక వర్గం తో కలసి మా గ్రామ అభివృద్ధి కీ సింగరేణి సంస్థ ద్వారా సంపూర్ణ సహకారం అందించాలని ఆర్జీ 3 జీఎం సుధాకర్ను కోరారు. మంగళవారం ఆర్జీ 3 జీఎం సుధాకర్, ఓసీపీ 2 పీఓ రాజశేఖర్లను రచ్చపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె గ్రామ సమస్యలను జీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఆనాడు సింగరేణి సంస్థ కోసం తాము సర్వం ధారపోశామని, తమకు ఏర్పాటు చేసిన ఆర్ అండ్ ఆర్ కాలనీలో పలు సమస్యలు ఉన్నాయన్నారు. సూరయ్యపల్లి నుండి రచ్చ పల్లి ఆర్అండ్ఆర్ కాలనీ వెళ్ళటానికి సరైన రోడ్డు వసతి లేదని, నిత్యం రాకపోకలు సాగించే ఈ రహదారి పూర్తిగా గుంతలమయమై ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ రహదారికి డబుల్ రోడ్డు మంజూరీ చేయాలని, అలాగే కమ్యూనిటీ హాల్ లో డిన్నర్ హాల్ మంజూరు చేయాలని కోరుతూ జీఎంకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రం సృజన సదానందం, వార్డ్ మెంబెర్ గుర్రాల స్వప్న రాంమూర్తి. సింగనవే న కీర్తన కుమార్. జాగిరి భూమేష్. మాజీ వార్డ్ మెంబెర్ కొల్లూరి భాగ్య నాగరాజు. ఆశాడాపు సాయి తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్లు నరికిన వారిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### గీత కార్మికుల డిమాండ్. సీలింగ్ భూముల్లో తాటిచెట్లను రాత్రికి రాత్రే నరికేశారు.

### తాము ఉపాధి కోల్పోతున్నామని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గీత కార్మికుల డిమాండ్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 30: ఇబ్రహీంపట్నం మండలం బొంగ్లూర్ లోని ఘటన. ఏండ్లుగా కల్లు గీతనే జీవనాధారంగా బ్రతుకుతున్న తమ వృత్తిని ప్రశ్నార్థకంగా చేస్తూ కొందరు యథేచ్ఛగా తాటిచెట్లను నరికేస్తున్నారని గీతకార్మికులు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం బొంగ్లూర్ లోని సర్వే నంబరు.80 నుండి 88 లల్లో ఉన్న చెట్లల్లో రాత్రికి రాత్రే దాదాపు 35 చెట్లను ఇటీవలే తొలగించారు. గత రెండు రోజుల క్రితం సాయంత్రం కల్లుకోసం లోట్లు కట్టిన గీత కార్మికులు ఉదయం కల్లు గీసేందుకు వెళ్లగా ఆ చెట్లను తీసేసారన్నారు. దీంతో ఆందోళన చెందిన గీతకార్మికులు ఇబ్రహీంపట్నం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్, ఆర్డీవో కార్యాలయం, జిల్లా కలెక్టరేట్ లో ఫిర్యాదు చేశారు. పలువురు గీత కార్మికులు మాట్లాడుతూ ఏండ్లుగా కల్లు గీస్తు బ్రతుకుతున్నామని, రాత్రికి రాత్రే 35 తాటి చెట్లను యథేచ్ఛగా నరికేశారని, మా ఉపాధి పోకుండా చూడాలని, తమకు న్యాయం చేయాలని కోరుతున్నారూ. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు శేఖర్ గౌడ్, సదానంద గౌడ్ నరసింహ గౌడ్ ,యాదగిరి గౌడ్, భాస్కర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధపు హామీలపై రాజ్యమేలుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



గజ్వేల్ నియోజకవర్గం 30 డిసెంబర్ 2025 : (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా : జగదేపూర్ మండలం ఉపసర్పంచులు అందరు కలిసి జగదేపూర్ మండలం ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా కంచర్ల స్వామిని ఎన్నుకోవడం జరిగింది. ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కంచర్ల స్వామి, ఉపాధ్యక్షులు కస్తూరి అమరేందర్ రెడ్డి, గోవింద్ పావులు, పాకల బాబు రాచకొండ లావణ్య అంజనేయులు, గౌరవ ఉపాధ్యక్షుడిగా కర్రే యాదగిరి, ప్రధాన కార్యదర్శి బి నాగరాజు, సహాయ కార్యదర్శులు ఎర్రోళ్ల నరేష్, రాజు, కళ్యాణి రామచంద్రం, సలహాదారులు శ్రీనివాస్ రెడ్డి, క్యాషియర్ గణేష్, ప్రచార కార్యదర్శి లక్ష్మణ్, కార్యదర్శులు రేణుక నర్సింలు, జయరాజు, జహంగీర్, కరుణాకర్లు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత అబద్ధపు హామీలపై అబద్ధ పునాదులపై రాజ్యమేలుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని గ్రామాలలో ఏ వీధి చూసిన అపరిశుభ్రతతో దర్శనమిస్తున్నాయని, చెత్త సేకరణ ట్రాక్టర్లకు ఈ ప్రభుత్వం డీజిల్ కూడా పోయించకపోవడం చాలా దారుణమని, పారిశుద్ధ కార్మికులకు జీతాలు చెల్లించకపోవడంతో పారిశుద్ధ కార్మికులు జీతాలు రాక కుటుంబం గడవక సతమతమవుతున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం సర్పంచులు గెలిచి కూడా వారం రోజులు అవుతున్న ఇప్పటివరకు గ్రామపంచాయతీ ఎకౌంట్లో ఉన్న డబ్బులను గ్రామాభివృద్ధికి ఇవ్వకపోగా ఆ ఎకౌంట్లోను ఫ్రీజ్ చేయడం చాలా బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రీజింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ ఎకౌంటులను ఫ్రీజింగ్ తీసివేసి సర్పంచులకు నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని అన్నారు కలెక్టర్లు గ్రామపంచాయతీ అకౌంట్లో ఉన్న నిధులను గ్రామ సర్పంచులు గ్రామాల అభివృద్ధికి వినియోగించుకునే విధంగా వీలు కల్పించాలని సర్పంచుల తరఫున కోరారు వాటితో సర్పంచులు చిన్నచిన్న పనులు చేయించుకుంటారని తెలిపారు.

## రహదారి అభివృద్ధికి డి.ఎం.ఎఫ్.టి ద్వారా 3 కోట్ల 75 లక్షల నిధులు మంజూరు



మంథని రూరల్, డిసెంబర్-30, నేటిశుభోదయ: : మంథని మండలం గుమ్మనూరు గ్రామపంచాయతీలోని లక్ష్మీపూర్ నుండి కాకర్ల పల్లె మీదుగా దంతాలపల్లి వరకు బీటి రోడ్డుకు మూడు కోట్ల 75 లక్షలతో డి ఎం ఎఫ్ టి నిధులు మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయడం జరిగిందని దంతాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల నరేష్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్ర పటానికి గుమ్మనూరు, దంతాలపల్లి గ్రామస్తులు పాలాభిషేకం చేశారు. శ్రీధర్ బాబుకు జీవితాంతం రుణపడి ఉంటామని అభినందనలు తెలియజేశారు. 1990 సంవత్సరంలో శ్రీపాదరావు దంతలపల్లి గ్రామాన్ని నిర్మించారని, మంథని మండలంలోనే అతి చిన్న గ్రామం దంతాలపల్లి నిరుపేదల కోసం శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేసి మాకు మళ్ళీ 3కోట్ల 75 లక్షల రూపాయలు రోడ్డు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ దంతాలపల్లి గ్రామంలో 25 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని నరేష్, గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది పిల్లలను సన్మానించి, అభినందించిన పోలీస్ కమిషనర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 30 నేటి శుభోదయ: మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ముగ్పల్ పోలీస్ స్టేషన్ యందు విధులు నిర్వహిస్తున్నటువంటి హరికృష్ణ పిసి 989 పిల్లలు మధి మోహన్ దుర్గ,మధి వినమ్ర లు స్విమ్మింగ్ యందు ఈ మధ్యకాలంలో రాష్ట్రస్థాయిలో అనేక పథకాలు సాధించినందుకు మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయం యందు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య,ఐపీఎస్.,ఘనముగా సన్మానించి,అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..నిజామాబాదుకు పథకములు తెచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని,నేడు వీరి కృషి వలన రాష్ట్రంలో నిజామాబాదుకు ఎంతో మంచి పేరు వచ్చిందని ఇదేవిధంగా జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో జరిగే స్విమ్మింగ్ పోటీలలో మన తెలంగాణ రాష్ట్రం నుంచి అనేక పథకాలు సాధించడానికి కృషి చేయాలని కొనియాడుతూ వీరిని అభినందించడం జరిగింది.అలాగే క్రీడల పట్ల సిబ్బందికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు ప్రోత్సాహకాలు అందిస్తామని వారికి ఎలాంటి సందేహాలు ఉన్నను తమ దృష్టికి తీసుకురావాలని సిబ్బంది అందరూ క్రీడలు,స్విమ్మింగ్ పట్ల సమయం కేటాయించాలని తగు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు డీసీపీ అడ్మిన్ జి.బస్వా రెడ్డి,నిజామాబాదు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి,సౌత్ రూరల్ సి.ఐ ఎన్.సురేష్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఏజెన్సీ గ్రామాల అస్తిత్వాన్ని దెబ్బతీస్తే సహించం

### వలస వచ్చిన గిరిజనేతరుల పై చర్యలకు డిమాండ్.

### కొమరం భీమ్ సభ్యుల డిమాండ్.



ఏన్కూర్, నేటి శుభోదయం:: ఏన్కూరు మండల పరిధిలోని ఏజెన్సీ గిరిజన గ్రామాల హోదాను మార్చేందుకు కొందరు గిరిజనేతరులు చేస్తున్న కుట్రలను అడ్డుకోవాలని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొమరం భీమ్ ఫౌండేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.... మండలంలోని ఏన్కూర్, నాచారం, ఆరికాయలపాడు, జన్నారం గ్రామాలను ఏజెన్సీ గ్రామాలు కావని చిత్రీకరించేందుకు కొందరు స్వార్థపరులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కృష్ణా జిల్లా, ఇతర మైదాన ప్రాంతాల నుండి ఉపాధి కోసం 1970, 80 లలో వలస వచ్చిన కొందరు స్థానిక గిరిజన చట్టాలకు, భారత రాజ్యాంగ హక్కులకు విఘాతం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షెడ్యూల్డ్ ప్రాంతాలలో బయటి వ్యక్తులు స్థిరపడటం రాజ్యాంగంలోని ఆర్టికల్ 19/5 ప్రకారం ఉల్లంఘన క్రిందకు వస్తుందని గుర్తుచేశారు.

### చరిత్రను వక్రీకరిస్తున్నారు.



1949 నాటి ఫసీలీ 1359 గెజిట్ నోటిఫికేషన్, 1954 ఫిబ్రవరి 2 నాటి నోటిఫికేషన్ ప్రకారం జన్నారం, నాచారం, ఆరికాయలపాడుతో సహా 33 గ్రామాలు పాల్వంచ తాలూకా పరిధిలోని ఏజెన్సీ గ్రామాలుగా స్పష్టంగా గుర్తించబడ్డాయని తెలిపారు. అయితే, ప్రస్తుతం కొందరు తప్పుడు ఆధారాలతో 75 ఏళ్ల క్రితం నాటి గెజిట్‌ను సవాలు చేస్తూ కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల సుప్రీంకోర్టు యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ రాకేష్ కుమార్ కేసులో, హైకోర్టులు ఇచ్చిన తీర్పుల ప్రకారం, ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరుల జోక్యం చెల్లదని స్పష్టం చేసిన విషయాన్ని వారు ప్రస్తావించారు. గిరిజన గ్రామాల చరిత్రను వక్రీకరిస్తూ, రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్న వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూసం సుధీర్ కుమార్, వర్సా రాంబాబు, వాసం శ్రీకాంత్, వర్షా నాగరాజు, లింగాల శ్రీకాంత్, బండ్ల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు దావత్ ను బహిష్కరించే షార్ట్ ఫిల్మ్ ప్రోమోను ఆవిష్కరించారు -కొండేల మారుతీ




మంథని, డిసెంబర్-30, నేటిశుభోదయ: మంథని విద్యార్థి యువత కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షులు కొండెల మారుతి అధ్యర్యంలో 31డిసెంబర్ (జీరో డే )దావత్ ను బహిస్కరించే ఉద్దేశం తో తీసిన షార్ట్ ఫిల్మ్ ను ప్రోమో ను ఆవిష్కరించడం జరిగింది. మారుతి మాట్లాడుతూ.... 31డిసెంబర్ రోజున సమాజం లోని యువత పార్టీలని దావత్ లని అధిక ఖర్చు తో జల్సాలు చేస్తున్నారు. జల్సాలు దావత్ లు చేసుకోకుండా ఏదైనా ఒక మంచి పనికి ఆ ఖర్చు ను ఉపయోగించాలనే ఆలోచతో తీసిన షార్ట్ ఫిల్మ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్ నారమల్ల. కృష్ణ, కెమెరామెన్ అండ్ ప్రొడ్యూసర్ చరణ్ రాజ్ (ఛిన్న ) నటినటులు శ్రీనివాస్ గౌడ్, పుప్పాల సతీష్, విజయ్ భాస్కర్, బొమ్మకంటి మల్లేష్, ఆకుల అజయ్, కరుణాకర్,రమేష్ పాల్గొన్నారు.

## పదవి విరమణ గణిత శాస్త్ర ఉపాధ్యాయులు మహమ్మద్ అలీ

**జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు.**

**ఉపాధ్యాయులు టెక్నాలజీ వినియోగం పెంపొందించుకోవాలి.**

**ఉపాధ్యాయులు టెక్నాలజీ వినియోగించడం.**




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి డిసెంబర్ 30: యాచారం మండల కేంద్రంలోని కొత్తపెల్లి




గ్రామంలో మహమ్మద్ అలీ పదవీ విరమణ కార్యక్రమంలో మాట్లాడుతూ,రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి సుశీందర్ రావు అన్నారు. కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులు మహమూద్ అలీ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడారు. టెక్నాలజీ వినియోగం వలన విద్యార్థులకు సులభ రీతిలో పాఠాలు బోధించవచ్చని, పాఠశాల వివరాలు కచ్చితంగా నమోదు చేయవచ్చని వారు అన్నారు. అందుకే ప్రధానోపాధ్యాయులకు టెక్నాలజీ వినియోగించడం కొరకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టినట్లు వారు తెలిపారు. సీనియర్ ఉపాధ్యాయులుగా ఉన్న అలీ గారు టెక్నాలజీ వినియోగం బాగా చేయగలరని అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు పుట్టపాక ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గణిత ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ చేస్తున్నందున విద్యార్థులకు నష్టం జరగకుండా తక్షణమే ఉపాధ్యాయున్ని నియమించాలని డీఈవోని కోరారు. టి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు పాండురంగారెడ్డి, రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి, టి పి యు ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వెన్నెల, నాయకులు హబీబుద్దీన్, సంఘ నాయకులు బాలకృష్ణ, అంజయ్య, మల్లేష్, లింగం, ధనరాజ్, శ్రీనివాస్ నాయక్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు

**వాహనదారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలి**

**మంచిర్యాల ట్రాఫిక్ ఎస్ఐ.రాములు**



మంచిర్యాల్ డిసెంబర్ 29, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో : మంచిర్యాల జిల్లా కేంద్రంలో సిఐ సత్యనారాయణ పర్యవేక్షణలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం ఓవర్ బ్రిడ్జి కూడలి, ఐబి చౌరస్తాలో హెల్మెట్ లేకుండా వచ్చేవారిని, అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ద్వారా వాహనాలు నడుపుతున్న వారిని ఆపి తనిఖీలు చేస్తున్నామని ట్రాఫిక్ ఎస్ఐ రాములు తెలిపారు.. ఈ సందర్భంగా ఎస్ఐ రాములు మాట్లాడుతూ.. పోలీసులకు అన్ని రకాల వాహనదారులు అలాగే ప్రజలు పూర్తి సహకారం అందించాలని ట్రాఫిక్ ఎస్ఐ రాములు విజ్ఞప్తి చేశారు.. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలను నడపాలని, అదేవిధంగా మద్యం సేవించి నడపవద్దని కోరారు. ఈ రెండు కారణాలతో ప్రమాదాలకు గురి అవుతూ ప్రాణాలను కోల్పోవద్దని, తీవ్రంగా గాయపడి మానసిక క్షోభతో జీవితకాలం బాధలు పడవద్దని ప్రతి ఒక్కరికి కౌన్సిలింగ్ ఇచ్చి వారిని పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాల్లో వాహనదారులు కావచ్చు ప్రజలు కావచ్చు ప్రతి ఒక్కరూ తమకు సహకరించాలని, వారు ఇబ్బంది పడవద్దు తమను ఇబ్బంది పెట్టవద్దని కోరారు. ఎక్కువగా యువత ఈ రెండు కారణాలతో తనిఖీల్లో తమకు దొరుకుతున్నారని ఎన్ని సార్లు కౌన్సిలింగ్ ఇచ్చినా కొంత మంది అవే తప్పు చేస్తున్నారని, వారి తల్లితండ్రులు పిల్లలకు ఇలాంటి విషయాల్లో నచ్చ జెప్పాలని సలహా ఇచ్చారు. కొందరు వాహనదారులు ఇలాంటి సందర్భంగా పోలీసులను చూసి సందుల్లో గొందుల్లో పారిపోవడానికి ప్రయత్నిస్తూ కూడా ప్రమాదలకు గురి కావద్దని తెలిపారు.. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ కోరారు. ఈ వాహన తనిఖీలో ఎస్సైతో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర

**ఉపాధ్యక్షులుగా ఘన్పూర్ వెంకటేశ్వర్లు**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 30 నేటి శుభోదయ: తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఘన్పూర్ వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు రాబర్ట్ బ్రూస్ తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాబర్ట్ బ్రూస్ నియామక పత్రాన్ని ఘన్పూర్ వెంకటేశ్వర్లుకు మంగళవారం రాష్ట్ర సంఘ కార్యాలయం కోఠి,హైదరాబాద్ నందు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఘన్పూర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలని తప్పకుండా నెరవేరుస్తూ, నిజామాబాద్ జిల్లాలో తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం యూనియన్ ను బలోపేతం చేస్తానని తెలియజేశారు.అదేవిధంగా నిరంతరం ఉద్యోగుల సమస్యలపై స్పందిస్తూ,ఉద్యోగుల సంక్షేమంకై పాటుపడతానని,ఉద్యోగుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేలా చూస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# గూడూరు గ్రామంలో జోరుగా ఇందిరమ్మ చీరల పంపిణీ

**మహిళల ముఖాల్లో చిరునవ్వులు ప్రభుత్వంపై ప్రశంసల వెల్లువ, గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా,**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 30: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో సర్పంచ్ ఉప్పల్ దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా మాట్లాడుతూ మధ్యతరగతి మహిళలకు గౌరవం భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రారంభించిన ఈ కార్యక్రమం ప్రజల్లో విశేష ఆదరణ పొందుతోంది అని పండుగల వేళ మహిళలకు నాణ్యమైన చీరలు అందజేయడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి గ్రామీణ ప్రాంతాలే కాకుండా పట్టణ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ చీరల పంపిణీ జోరుగా సాగుతోంది స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో లబ్ధిదారులకు చీరలను అందజేస్తున్నారు పంపిణీ కేంద్రాల్లో క్రమబద్ధమైన ఏర్పాట్లతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం కొనసాగుతోంది

మహిళా సంక్షేమానికి పెద్దపీట

ఇందిరమ్మ చీరల పథకం మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతూ ప్రభుత్వంపై నమ్మకాన్ని మరింత బలపరుస్తోంది పేద కుటుంబాల మహిళలకు ఇది ఆర్థిక ఊరటగా మారిందని పలువురు అభిప్రాయపడుతున్నారు అర్హులైన ప్రతి మహిళకు చీర అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు

పారదర్శకంగా అమలు ప్రజల ప్రశంసలు గతంతో పోలిస్తే పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా వేగంగా సాగుతోందని అధికారులు తెలిపారు లబ్ధిదారుల జాబితాలు ముందుగానే సిద్ధం చేయడంతో ఎలాంటి గందరగోళం లేకుండా చీరల పంపిణీ జరుగుతోంది అన్నారు ఈ కార్యక్రమంలో గూడూరు మహిళా సంఘ అధ్యక్షులు గట్టు అనురాధ వడ్ల సరిత కుమ్మరి ఇంద్రమ్మ

మాజీ సర్పంచులు మనీలా సంజీవ, రాందాస్ నాయక్,

ఉప సర్పంచులు మీసాల ఆరోగ్యం,గట్టు చంద్రయ్య లక్ష్మి,వార్డు సభ్యులు,శివ చారి,మోడీ వినోద దర్శన్,మైలారం శ్రీదేవి దయానంద్,అరవింద్ గౌడ్, గుండు జ్ఞానేశ్వర్,మైలారం దేవేందర్, మీసాల స్వప్న సదానందం,సుజనమ్మ గూడూర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కల్వకోల్ సిద్దు గౌడ్, చేగుర్ కోపరేట్ బ్యాంక్ వైస్ చైర్మన్ పద్మారావు,మల్లేష్, యాదమ్మ, కల్పన, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ముక్కోటి వేళ.. దేవాలయానికి పోటెత్తిన భక్త కోటి

**జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు**

**స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అనురాధ దంపతులు**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దంపతులకు ఆలయంలో ఘన స్వాగతం**

**ఎమ్మెల్యే దంపతులకు ఆశీస్సులు అందజేసిన అర్చకులు**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దంపతులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు**

**భక్తులకు అన్నప్రసాదాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనురాధ దంపతులు**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 30 : వైకుంఠ ఏకాదశి సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం భక్తుల గోవిందా గోవింద నామస్మరణతో మార్మోగుతుంది. తెల్లవారుజాము నుంచే దేవాలయ వైకుంఠ ద్వారం తెరుచుకోవడంతో దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. జానంపేట శ్రీవారి ఆలయంలో తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో వైకుంఠ ద్వారాలు తెరుచుకున్నాయి. మాజీ ఎమ్మెల్యే, ఆలయ భక్తుడు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆధ్వర్యంలో అంతకుముందు మూల విరాట్టుకు అర్చకులు ఏకాంతంగా కైంకర్యాలను నిర్వహించారు. ప్రత్యేక పూజాది కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం వైకుంఠ ద్వారాలను అర్చకులు తెరిచారు. వేకువజామున నుంచి ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులను శ్రీవారి వైకుంఠ ద్వారా దర్శనానికి టీటీడీ అధికారులు అనుమతించారు.



### సతీ సమేతంగా శ్రీవారిని దర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారిని దర్శించుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ అనురాధ దంపతులతో పాటు స్థానిక నేత తిరుపతిరెడ్డి, లింగారెడ్డిగూడెం ఉపసర్పంచ్ అశోక్, కాంగ్రెస్ మహిళా నేత రమాదేవి దంపతులు తదితరులు ఆలయానికి చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు, అదేవిధంగా ఆలయ అర్చకులు ప్రత్యేక స్వాగత సత్కారాలు ఏర్పాటు చేశారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతుల కుటుంబ సభ్యుల పేరుపై అర్చకులు అర్చన చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బక్కని ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులను మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తుల కోసం ఆలయంలో ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకర్ అనురాధ దంపతులు ప్రారంభించారు. ఇదిలా ఉండగా ఉదయం 5.00 గంటలకు సర్వదర్శనం భక్తులకు వైకుంఠ ద్వారా దర్శనాన్ని కల్పించారు. భక్తులకు వైకుంఠ ద్వారా దర్శనాని కల్పించారు. ఈ వైకంఠ ద్వార దర్శనానికి వేలాది మంది భక్తులు తరలిరానున్న నేపథ్యంలో.. భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనాన్ని



కల్పించనున్నారు. ఈ దర్శనాలకు భారీగా భక్తులు తరలిరానున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆధ్వర్యంలో ఆలయ నిర్వాహకులు పటిష్టమైన చర్యలు చేపట్టింది

# ముందుంది మున్సిపాలిటీ పండగ

**షాద్ నగర్ లో రిజర్వేషన్లపై అభ్యర్థుల్లో ఉత్కంఠ..**

**సమాయత్తమవుతున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణులు..**

**"చైర్మన్ సీటే" లక్ష్యంగా ఇరు పార్టీల పోరాటం..**

**గతంలో బీఆర్ఎస్ దెబ్బకు రెండు స్థానాలపై పరిమితమైన కాంగ్రెస్..**

**ఈసారి ప్రతీకారం తీర్చుకుంటుందా..?**

**షాద్ నగర్ మున్సిపాలిటీలో మొదలైన ఎన్నికల చర్చ..**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 30 : సర్పంచ్ ఎన్నికల సందడి పూర్తయిపోయింది.. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల సందడి మొదలైంది.. జనవరిలో నోటిఫికేషన్ వస్తుంది.. ఫిబ్రవరిలో ఎన్నికలు పూర్తవుతాయని సంకేతాలు పార్టీ వర్గాలకు వస్తుండడంతో ఇప్పటినుండే ఆశవాహులు తమ దుకాణాలు సర్దుకుంటున్నారు. ఒకవైపు రిజర్వేషన్ల కేటాయింపు పై అభ్యర్థుల్లో ఉత్కంఠ.. మరోవైపు ఎన్నికల్లో ఆధిపత్యాన్ని చాటడంపై అటు కాంగ్రెస్, ఇటు బిఆర్ఎస్ లలో వ్యూహాలు, ఓటు బ్యాంకును పెంచుకునే దిశగా బిజెపి అడుగులు.. ఈ నేపథ్యంలో ఎక్కడ చూసిన ఇదే చర్చ. పట్టణ పరిధిలో జరిగే ఎన్నికలు కావడంతో ఈ ఎన్నికలపై మరింత ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఒక్కసారి గత ఎన్నికలను, వర్తమాన పరిస్థితులను నెమరు వేసుకున్నట్లయితే..

### గత ఎన్నికలు ఇలా..

2019లో జరిగిన షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికలను తీసుకుంటే మున్సిపాలిటీలో 28 వార్డులకు పోటీ జరిగింది. మొత్తం 42 వేల134 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఇందులో పురుషుల సంఖ్య 21, 412 మహిళల సంఖ్య 20,720 ఇతరులు ఇద్దరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.




రిజర్వేషన్లకు సంబంధించి 7,9,26,16,24,28 వార్డులు జనరల్ కు కేటాయించగా 18,8,6,23,20,25,2,10 వార్డులను జనరల్ మహిళలకు కేటాయించారు. ఇక బీసీలకు సంబంధించి మొత్తం 11 స్థానాలు రిజర్వ్ చేయగా ఇందులో 1,17,4,21,13,14 వార్డులు బిసి పురుషులకు 12,19,11,27,22 వార్డులు బీసీ మహిళలకు కేటాయించారు. ఇక 3వ వార్డు ఎస్సి పురుషుడికి, 15వ వార్డు ఎస్సీ మహిళలకు కేటాయించారు. ఐదవ వార్డు ఎస్టీకి కేటాయించడం జరిగింది. 6657 మంది ఓసి పురుషులు,6260 మంది ఓసి మహిళలు, 13068 మంది బీసీ పురుషులు, 12777 మంది బీసీ మహిళలు, 602 మంది ఎస్టీ పురుషులు, 518 మంది ఎస్టీ మహిళలు, 1085 మంది ఎస్సీ పురుషులు, 11 67 మంది ఎస్సీ మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక ఆసక్తికరంగా సాగిన ఈ పోటీలో బీఆర్ఎస్ ఘనవిజయం సాధించింది. 28 స్థానాలలో 25 స్థానాలను సాధించి చైర్మన్ కైవసం చేసుకుంది. కాంగ్రెస్ కేవలం రెండు సీట్లకు పరిమితం కాగా, ఎమ్ఐఎమ్ ఒక స్థానాన్ని పొందింది. పురపాలక చైర్మన్ గా కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ గా ఎమ్మెస్ నటరాజన్ పదవులు పొందారు. ఇక వర్తమానం లోకి వస్తే..

### కాంగ్రెస్ దెబ్బ కొడుతుందా..

గత ఎన్నికల నాటికి పరిస్థితి వేరు.. కీలకమైన నాయకులంతా బీఆర్ఎస్ పార్టీ వైపు వెళ్లిపోవడంతో కాంగ్రెస్ పార్టీ ఒంటరి పక్షిగా మిగిలిపోయింది. దీనితో ఆశించిన స్థాయిలో ఓట్లు రాక అన్నిచోట్ల దెబ్బతిన్నది. కానీ ఈసారి పరిస్థితి ఎలా కాదు.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఒక్కొక్క ఇటుక పేర్చి పార్టీని పటిష్టంగా మార్చారు. ఫలితంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రాగలిగారు. ఈ విడత కాంగ్రెస్ అన్ని రకాలుగా వార్డుల వారీగా పటిష్టంగా ఉంది. అలాగని బిఆర్ఎస్ ను కూడా తక్కువ అంచనా వేయడానికి వీలులేదు. వార్డుల వారీగా జనం ఆదరించే నాయకులు ఆ పార్టీలో కూడా ఉన్నారు. దీనితో సర్పంచ్ ఎన్నికల తరహాలోనే పోటీ రసవత్తరంగా సాగుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎక్కువ స్థానాలు సాధించి చైర్మన్ స్థానాన్ని ఎవరు కైవసం చేసుకుంటారు అనే దాని మీదే ప్రస్తుతం చర్చ నడుస్తుంది. బలంగా ఉన్న రెండు పార్టీలు ఢీ అంటే ఢీ అంటూ ముందుకు సాగు అవకాశం అయితే స్పష్టంగా ఉంది. బిజెపి కూడా పురపాలక పరిధిలో అంతో ఇంతో ఓటు బ్యాంకు ఉన్న పార్టీ కాబట్టి ఆ పార్టీ నుంచి కూడా అభ్యర్థులు పోటీలో ఉండడం సహజం. అయితే స్థానాల కన్నా ఈ పార్టీ అవతలి రెండు పార్టీల గెలుపు ఓటములను శాసించే పరిస్థితి తప్పకుండా ఉంటుంది. ఎన్నికల శంఖారావం మోగడానికి సమయం దగ్గర పడుతుండడంతో అన్ని పార్టీలు పోటీకి సమాయత్తమవుతున్నాయి.

### ఆ పొరపాట్లు సరి చేస్తారా..

పోటాపోటీగా ఢీకొట్టే కాంగ్రెస్, బిఆర్ఎస్ లలో సర్పంచ్ ఎన్నికల్లో జరిగిన కొన్ని పొరపాట్లు ఇరు పార్టీలకు నష్టం చేకూర్చాయి. కాంగ్రెస్ విషయానికి వస్తే రెబల్స్ రంగంలో ఉండడం ఆ పార్టీకి తలనొప్పిగా మారింది. పలుచోట్ల బీఆర్ఎస్ గెలుపుకు ఇది దోహదం చేసింది.రెబల్స్ బెడద లేకుండా చేసుకుంటేనే కాంగ్రెస్ పార్టీ చైర్మన్ కుర్చీని సాధించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఇక టిఆర్ఎస్ విషయానికి వస్తే మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిల మధ్య అగాధం సర్పంచ్ ఎన్నికల్లో ఆ పార్టీకి నష్టం చేకూర్చింది. ఈ మున్సిపల్ ఎన్నికల్లో నైనా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు వ్యవహరించకుండా కలిసికట్టుగా పనిచేస్తేనే కాంగ్రెస్ ను దీటుగా ఎదుర్కొన్నందుకు అవకాశం ఉంటుంది. మరి ఈ విషయంలో అగ్ర నాయకత్వం చొరవ చూపుతోందా.. కాంగ్రెస్ కు గట్టి పోటీ ఇస్తుందా.. అన్నది వేచి చూడాలి..

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## ఘనంగా ఉద్యోగ పదవి విరమణ మహోత్సవం సభ

**సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర**

**ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు**

**జిల్లా విద్యాధికారి ఇ. శ్రీనివాస్ రెడ్డి**





నేటి శుభోదయ సిద్దిపేట రిపోర్టర్: సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని మండల విద్యాధికారి ఇ. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం తోగుట మండల పరిధిలోని గుడికందుల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా అతని ప్రస్థానం లగిశెట్టి కృష్ణవేణి - బిక్షపతి పదవీ విరమణ సన్మాన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విధి నిర్వహణలో భాగంగా తోగుట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడికందుల గ్రామంలో స్కూల్ అసిస్టెంట్ సైన్స్ ఉపాధ్యాయునిగా పనిచేసి పదవి విరమణ పొందారు. ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థులు, గ్రామస్థుల మన్ననలు పొందారని కొనియాడారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అన్నారు. అంకితభావంతో పనిచేసి ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవి విరమణ సన్మాన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ ను అందించిన లగిశెట్టి కృష్ణవేణి - బిక్షపతి పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలన్నారు. పదవి విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమార్తె మెరుగు మౌనిక అల్లుడు మెరుగు శ్రీహరి మనవరాలు విహాన్వీ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ (ఎ. ఎ. పి. సి ) పాఠశాల ప్రధానోపాధ్యాలు , ఉపాధ్యాయ ఉపాధ్యాయుల బృందం, స్నేహితులు, విద్యార్థి విద్యార్థులు, బంధువులు,గ్రామస్థులు, పూర్వ విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ రోడ్డు వెడల్పు కోరుతూ ప్రభుత్వ సలహాదారుడు మొహమ్మద్ అలీ షబ్బీర్‌కు ఎంపీజె మెమోరాండం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 30 నేటి శుభోదయం: నిజామాబాద్-బోధన్ ప్రధాన రహదారిలోని అర్సాపల్లి నుంచి నెహ్రూనగర్ వరకు రోడ్డు వెడల్పు చేపట్టాలని కోరుతూ ఎంపీజే(మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్)ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు మొహమ్మద్ అలీ షబ్బీర్ కి మెమోరాండం అందజేశారు.ఈ రోడ్డుపై డివైడర్ లేకపోవడం,వెడల్పు తక్కువగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఎంపీజె నాయకులు వివరించారు.ప్రజల ప్రాణాలకు ప్రమాదంగా మారిన ఈ రహదారిని వెంటనే అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అర్సాపల్లి నుంచి నెహ్రూనగర్ వరకు 4 లైన్ రోడ్డు నిర్మాణంతో పాటు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి ప్రజల భద్రతకు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీజే అధ్యక్షుడు జహీరుద్దీన్,సభ్యులు షేక్ హుస్సేన్,సజ్జాద్ హుస్సేన్,షేక్ అస్లం,రఫిక్,అమ్జద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల వారీగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**





మంచిర్యాల డిసెంబర్ 30, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: రాష్ట్రంలోని మున్సిపాలిటీ లలో వార్డుల వారీగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలోని వార్డులలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం అందించిన ఓటర్ల జాబితాను టి ఈ పోల్ పోర్టల్ లో అందుబాటులో ఉంచడం జరిగిందని, అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు జాబితా ఉంటుందని, మున్సిపల్ కమిషనర్లు తమ వివరాలతో లాగిన్ తీసుకొని వారికి సంబంధించిన మున్సిపల్ ఓటర్లను వార్డుల వారి మ్యాపింగ్ చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ చేపట్టాలని, ఈ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే సంబంధిత నోడల్ అధికారి ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలలో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలయత్ అలీ, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంథని లో ఎలక్ట్రాన్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక







మంథని, డిసెంబర్-30, నేటిశుభోదయ: మంథని డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నికను మంగళ వారం మంథని డివిజన్ ఎలాక్ట్రానిక్ మీడియా 12 మంది సభ్యులతో నూతన కార్యవర్గం అందరి సమక్షంలో ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులుగా జంజర్ల శంకర్ - హెచ్ఎంటీవీ , ఉపాధ్యాక్షులుగా యం డి ఖాన్ - ఎన్టీవీ , ప్రధాన కార్యదర్శిగా కిరణ్ గౌడ్ 6 టీవీ , కార్యదర్శిగాబండ లక్ష్మీ నారాయణ - ఆర్ టి వి , కోశాధికారిగా మాచిడి రాజేంద్ర ప్రసాద్ గౌడ్ - వి6 న్యూస్ , సంయుక్త కార్యదర్శిగా మూగ శ్రీకాంత్ - టీ న్యూస్, కార్యవర్గ సభ్యులుగా యం. శివ ప్రసాద్, చిట్లిమెల్ల. సంతోష్, రావికంటి. సతీష్ కూమార్, గౌరవ అధ్యక్షులు మేడగోని గోపాల్ గౌడ్, గౌరవ సలహాదారలు పినగాని. శ్రావణ్ కుమార్, మేడగోని. సత్యనారాయణ గౌడ్ లను ఎన్నుకున్నారు.

### వెల్జాల్, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో

## వైకుంఠ ఏకాదశి పూజలు

**మూడు కోట్ల దేవతలతో భూలోకానికి వచ్చి భక్తులకు దర్శనమిస్తాడని, వైకుంఠ ద్వారాలు తెరుచుకుంటాయని భక్తులు నమ్ముతారు**

**నాగులపల్లి ముకుందరావు**





డిసెంబర్30 తలకొండపల్లి:నేటి శుభోదయ : తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారిని అలంకరించిన గ్రామస్తులు నాగులపల్లి ముకుందరావు. మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి,దీనినే వైకుంఠ ఏకాదశి అని కూడా అంటారు,ఇది ధనుర్మాసంలో వచ్చే ఒక ముఖ్యమైన హిందూ పర్వదినం, ఈ రోజున మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి వచ్చి భక్తులకు దర్శనమిస్తాడని,వైకుంఠ ద్వారాలు తెరుచుకుంటాయని నమ్ముతారు,ఈ ఒక్క ఏకాదశి ఉపవాసం మిగిలిన 24 ఏకాదశుల ఫలితాన్ని ఇస్తుందని, ఇది మోక్షాన్ని ప్రసాదిస్తుందని భావించి, ఉత్తర ద్వారం గుండా దర్శనానికి భక్తులు ఆలయాలకు పెద్ద సంఖ్యలో రావడం జరిగింది. మా వెల్జాల్ గ్రామంలో భక్తులందరూ శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగిందని, ప్రతి సంవత్సరం స్వామి వారికి అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు.

## సేవాలాల్ గుడికి మైక్ సెట్ వితరణ

**అందజేసిన జరపలా శివకృష్ణ - లావణ్య దంపతులు**



బోనకల్, డిసెంబర్ 30 :: **(నేటి శుభోదయ):** మండల కేంద్రంలోని స్థానిక గిరిజన తండాలో ముక్కోటి ఏకాదశి రోజున జరపలా శివకృష్ణ - లావణ్య దంపతులు, వారి కుటుంబ సభ్యులు తన కుమారుడి 7 వ పుట్టినరోజు సందర్భంగా సేవ్ లాల్ మహారాజ్ గుడికి మైక్ సెట్ ను మంగళవారం వితరణగా అందజేశారు. ఈ మైక్ సెట్ ను బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ, గిరిజన తండా పెద్దల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శివకృష్ణ దంపతులు మాట్లాడుతూ.. లంబాడీల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ ను స్మరించుకోవడం ఎంతో గొప్ప విషయమని, బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా పునాదులు వేసిన గొప్ప మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని, ఇతర కులాల వారికి కూడా ఆదర్శంగా నిలిచిన మహనీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తండా పెద్దలు మండల మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, 10 వ వార్డ్ మెంబర్ తాళ్లూరి జ్యోతి, బి పి నాయక్, భూక్య సైదా ( గుర్కా), గుగులోతు శ్రీను, గుగులోతు స్వామి, ధరావత్ వెంకటేశ్వర్లు, గుగులోతు నాగేశ్వరరావు, బాదావత్ గంగు , భానోత్ వెంకటేశ్వర్లు ( ఠాగూర్), భూక్యా నరేష్, బానోతు మురళి తదితర తండా పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



## యూరియా కొరత లేదు

**మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర**



బోనకల్, డిసెంబర్ 30 :: **(నేటి శుభోదయ):** మండలంలోని రైతులకు యూరియా కొరత లేదని మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర అన్నారు. ప్రస్తుతం యాసంగి సీజన్ లో మదిర డివిజన్లో మొక్కజొన్న పంట అధికంగా సుమారు 73000 ఎకరాల్లో పండిస్తున్నారని, 26 వేల ఎకరాల్లో వరి పండిస్తున్నారని, రైతులకు కావాల్సిన యూరియా ఎప్పటికప్పుడు సొసైటీల ద్వారా ప్రైవేట్ డీలర్స్ ద్వారా సరఫరా చేయటం జరుగుతుందన్నారు. జిల్లాలో యూరియా నిల్వలు సరిపడినంత ఉన్నాయని తెలిపారు. ఎప్పటికప్పుడు అవసరాన్ని బట్టి సొసైటీలకు, ప్రైవేటు డీలర్స్ కు జిల్లా వ్యవసాయ అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సరఫరా చేస్తున్నారన్నారు. కాబట్టి రైతులు ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్మారు. రైతులు సిఫారసు చేసినంత యూరియా మాత్రమే వాడాలని, అధికంగా యూరియా వాడటం వలన ఎన్నో దుష్ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా భూ కాలుష్యం, వాతావరణ కాలుష్యం పెరిగి అలాగే పంటలకు రోగాలు అధికంగా వచ్చి రైతులకు సాగు ఖర్చు పెరిగే అవకాశం ఉంది కాబట్టి సిఫారసు చేసిన మోతాదు మాత్రమే యూరియాని పంటలకు వాడాలి ఈ సందర్భంగా తెలియజేశారు.

## వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న పూజల హరి కృష్ణ...



నేటి శుభోదయ సిద్దిపేట రిపోర్టర్: ముక్కోటి ఏకాదశి సందర్భంగా సిద్దిపేట వెంకటేశ్వర ఆలయం ను దర్శించు కొన్న సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ... కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరస్వామి మంగళకరమైన దీవెనలు సిద్దిపేట మరియు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని వేడుకొన్న ఇంచార్జి పూజల హరికృష్ణ... ఈ ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా సిద్దిపేటలోని గల వెంకటేశ్వర స్వామి ఆలయం లో సిద్దిపేట నియోజకవర్గం ఇన్చార్జి పూజల హరికృష్ణ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని రాష్ట్ర ప్రజలందరూ సిద్ధిపేట ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటూ సిద్దిపేట నియోజకవర్గం ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని దేవాలయాలు అభివృద్ధి చెందడానికి నిధులు కేటాయించడం చాలా సంతోషకరమని అన్నారు. అలాగే ధూప దీప నైవేద్యం కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని వారికి కూడా అధిక నిధులు కేటాయించడం చాలా సంతోషకరం అన్నారు.



దానితోపాటు సిద్దిపేటలో గల అన్ని దేవాలయాలు అభివృద్ధి గురించి మౌలిక సదుపాయాల గురించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సిద్దిపేట నియోజకవర్గంలో గల అన్ని దేవాలయాలకు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు. అలాగే సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరికీ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. వెంకటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేస్తున్నటువంటి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈరోజు దేవస్థానం కమిటీ నిర్వాహ కమిటీ అధికారులు డైరెక్టర్లు పోలీస్ శాఖ అధికారులు అందరు కూడా కృషిచేసి భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా మంచి ఏర్పాట్లు చేయడం చాలా సంతోషకరమని అన్నారు. భక్తులు కూడా అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అమరేష్ విష్ణు,ఆలయ ఈఓ మారుతీ,రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ,పూజల గోపిక్రిష్ణ,కొత్త మహిపాల్ రెడ్డి,ఎర్ర మహేందర్,టీఎంపీస్ జిల్లా అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్,నర్సింహులు,ఎల్లు శ్రీనివాస్ రెడ్డి,వెంకటేశ్వరా ఆలయ డైరెక్టర్స్,దాస శ్రీనివాస్,ఉప్పెరెట్ల సంతోష,బుక్క గోపి,వంగరి నాగరాజు,వంశీ,నవీన్ ముదిరాజ్,రజని,సన తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో నూతన రహదారి పనులు

**దగ్గరుండి పర్యవేక్షించిన మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 30 : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మున్సిపాలిటీ అభివృద్ధి పనులను ముమ్మరం సాగుతున్న కుమ్మరిగూడ, ఫాతిమాపూర్ నూతన తారు రోడ్డు రహదారుల నిర్మాణ పనులని ఈరోజు ప్రారంభమయ్యాయి, స్థానిక ప్రజల రవాణా అవసరాలను తీర్చేందుకు చేపట్టిన ఈ పనులను సుదర్శన్ గౌడ్ స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, కమ్మరి జనార్ధన్ చారి, జెనిగ జగన్,కర్రోళ్ళ సురేందర, నరసింహ,చింతసాయి తేజేశ్వర్, , పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కడంపల్లి బాబు తీగాపూర్ మైస గల రవి ,మరియు నాయకులతో కలిసి, రహదారి నిర్మాణానికి ఉపయోగిస్తున్న ఆధునిక VÖGELE పేవర్ మెషిన్ వద్ద నిలబడి పనుల నాణ్యతను, వేగాన్ని పరిశీలించారు. రహదారి నిర్మాణం నాణ్యత విషయంలో రాజీ పడకుండా, ప్రజలకు సుదీర్ఘ కాలం పాటు ఉపయోగపడే విధంగా పనులు చేయాలని కాంట్రాక్టర్లకు మరియు అధికారులకు ఆయన గట్టి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ, కొత్తూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం ఇప్పటికే మౌలిక వసతుల కల్పనలో భాగంగా అనేక రహదారుల నిర్మాణాలను, మరమ్మత్తులను చేపట్టాం, ఈ నూతన రహదారి ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వస్తుంది,నిర్ణీత సమయంలోనే ఈ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం అని పేర్కొన్నారు.

## ఫ్యూచర్ సిటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సుధీర్ బాబు



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 30: నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనర్ గా మంగళవారం సాయంత్రం సుధీర్ బాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు.ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నేను ఈ రోజు ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని, రాష్ట్ర అభివృద్ధిని ప్రపంచ దేశాలకు తెలిసేలా ఇటీవల గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహించుకోవడం జరిగినదని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా కొత్తగా నాలుగు పోలీసు కమిషనరేట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగా నేను ఈ రోజు ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు బాధ్యతలను నిర్వహిస్తామని అన్నారు. అన్న%ౌ

## నూతన సర్పంచులకు ఘనంగా సన్మానం..

**గ్రామపంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలి**

**ఉత్తమపంచాయతీలుగా తీర్చిదిద్దాలి**

**నాయకులు తోట భాస్కర్, టైగర్ రవీందర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, అరెటి మల్లేష్ యాదవ్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 30 : ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన నందిగామ మండలం, మేకగూడ సర్పంచ్ రమావత్ మారు రాజు నాయక్, ఇన్ ముల్ నర్వ సర్పంచ్ ఎల్ లలిత గోపాల్ నాయక్ లను మంగళవారం ఫరూఖ్ నగర్ మండల్ కొండన్నగూడ తాజా మాజీ సర్పంచ్ పి లక్ష్మణ్ నాయక్, ఎంపీటీసీ టైగర్ రవీందర్ నాయక్ ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు మంచి సేవలు అందించి, ఉత్తమ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిఆర్ఎస్ కొత్తూరు మండల మాజీ అధ్యక్షులు పి యాదగిరి, నాయకులు అరెటి మల్లేష్ యాదవ్, జంగయ్య, కోట్య నాయక్, కుమార్, నాను నాయక్, గోవింద్, లింగం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## చిల్లర చేతలు చేస్తే తాట తీస్తాం..!

**షాద్ నగర్ సీఐ విజయ్ కుమార్**

**ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 30 : నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవడంలో యువత బరితెగింపు చేష్టలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, చిల్లర చేతలు చేస్తే తాట తీస్తామని షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ హెచ్చరించారు. న్యూ ఇయర్ వేడుకల కోసం రోడ్లపై డ్యాన్సులు చేయడం, మద్యం సేవించి న్యూసెన్స్ చేయడం వంటి చిల్లర వ్యవహారాలు చేయడం తగదన్నారు. డిసెంబర్ 31న రాత్రి కీలకమైన చోట్ల పికెట్లు ఏర్పాటు చేసి పెట్రోలింగ్ నిర్వహిస్తూ నిఘా పెడతామని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీధుల్లో కేకులు కట్ చేయడం, డీజేలు పెట్టి హంగామా చేయరాదన్నారు. సైలెన్సర్ తీసి డ్రైవింగ్ చేసిన.. రాష్ డ్రైవింగ్ చేసిన ఆ బైక్లను సీజ్ చేస్తామన్నారు. అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత రోడ్లపై తిరగకూడదని, ఎవరైనా పోలీస్ ఆంక్షలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. సౌండ్ పొల్యూషన్ ఏ విధంగా ఉన్న చర్యలు చేపడతామని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు..

## ఉద్యోగ పదవి విరమణ మహోత్సవం

**జిల్లా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు నాగేందర్.**

**మంచాల మండల టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షుడు అజ్మత్ ఖాన్ శుభాకాంక్షలు తెలిపారు.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 30:: తెలంగాణ రాష్ట్రంలో తను పనిచేస్తున్న జిల్లాల్లో అనేక రకాల సేవలు అందించిన నాగేందర్ దాదాపు 23 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తి లో ఉండి ఉద్యోగ బాధ్యతలో భాగంగా విద్యార్థుల అభ్యునతికి కృషి చేసి, విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించి పదవీ విరమణ చేసిన అజిలాపూర్ వెల్దండా మండలం నాగర్ కర్నూల్ జిల్లా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు నాగేంద్రం సార్ కు మంచాల మండల టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం తమ శుభాకాంక్షలు తెలియ జేసింది. మంచాల మండల టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు, మరియు ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆజ్మత్ ఖాన్, తుల్జా రాం, మరియు కమిటీ సభ్యులు నాగేంద్రంకి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియ జేశారు.నాగేంద్రం సార్ సామాజిక చైతన్యాన్ని జీర్ణించుకున్న చైతన్య వాది,ఆయనది అన్యాయాన్ని సహించని వ్యక్తిత్వం, ప్రశ్నించే గొంతుక నిగర్వి నిరాడంబరజీవనాన్ని అలవర్చుకున్న సాధారణులలో అసాధారణ ఉపాధ్యాయుడని వారు కొని యాడారు. ఇట్టి సమావేశంలో జిల్లా కౌన్సిలర్ మోతి లాల్, వెంకట్ నర్సయ్య, కోశాధి కారి ప్రభు, ఉపాధ్యక్షులు మండల యాదయ్య, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.



## నాగారం సబ్ స్టేషన్లో కొత్త పవర్ ట్రాన్స్ఫార్మర్



మంథని రూరల్, డిసెంబర్-30, నేటిశుభోదయ: మంథని డివిజన్ లో నాగారం సబ్ స్టేషన్ లో కొత్త పవర్ ట్రాన్స్ఫార్మర్ 5 ఎం వి ఏ చార్జ్ చేయడం జరిగింది. ముఖ్య అతిధులు ఎస్సీ గంగాధర్, డి ఈ ప్రభాకర్, ఏ డి ఈ వెంకటనారాయణ, మంథని ఏఈ రాజేష్ తో పాటు సిబ్బంది తదితరులు ఉన్నారు.

### గొర్రెలకు,మేకలకు ఉచితంగా నటన నివారణ మందులు,

## సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్



డిసెంబర్ 30 తలకొండపల్లి: నేటిశుభోదయ: తలకొండపల్లి గ్రామంలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు స్థానిక సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్,వైద్య సిబ్బంది గ్రామ పెద్దలు,వార్డు సభ్యుల సమక్షంలో వెయ్యడం జరిగింది.సర్పంచ్ మాట్లాడుతూ రైతులు విధిగా తమకు చెందిన పశువులకు నట్టల నివారణ మందును వేయించాలని సూచించారు,గొర్రెలు,మేకలు,పశువుల్లో నట్టల వల్ల శారీరక బలహీనతతో పాటు ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు,పశువుల్లో అనారోగ్యాలకు నట్టలు కారణమన్నారు,గొర్రెలు,మేకలు ఉన్నటువంటి రైతులకు ఉచితంగా నట్టాలనివారణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్,కోటీశ్వర్ మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,మరియు వార్డు పార్టీ సభ్యులు వేటినరీ డాక్టర్స్ జూనియర్ పశు వైద్యాధికారులు,ఆఫీస్ సిబ్బంది,రైతులు గ్రామ ప్రజలు,వార్డు ఇటమోని వెంకటేష్,పోతుగంటి కుమార్,జంగయ్య,నాయిని లక్ష్మి కాంత్ గౌడ్,పెరుమాండ్ల అలివేలు,ఆంజనేయులు,రవికుమార్,పాండు యాదవ్,శేఖర్,శివ,తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆకుల రాధాకృష్ణ కి గంపలగూడెంలో ఘన సన్మానం



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): ఆకుల రాధాకృష్ణ తెలుగుదేశం పార్టీ యన్ టి అర్ జిల్లా నుండి కార్యనిర్వాహణ కార్యదర్శిగా పదవీ భాధ్యతలు టిడిపి అధిష్టానం నుండి స్వీకరించిన సందర్బంగా గంపలగూడెం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు గారు,మండల పార్టీ అధ్యక్షులు మానికొండ రామకృష్ణ, సీతారాంప్రసాద్ (మాజీ ఏయంసి చైర్మన్),దిరిశాలకృష్ణారావు(మాజీ జడ్పీటీసీ),తదితర గంపలగూడెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి తెలుగుదేశం పార్టీ యన్ టి అర్ జిల్లా నుండి విస్సన్నపేట మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులైన ఆకుల రాధాకృష్ణకి ఘన సన్మానం నిర్వహించి అభినందనలు శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఆమనగల్ ఎక్సైజ్ సిఐ.బద్యనాథ్ చౌహాన్ కు సన్మానం

### శాలువాతో సన్మానించిన గౌడ సంఘం నాయకులు




డిసెంబర్30 తలకొండపల్లి:నేటిశుభోదయ: ఆమనగల్ ఎక్సైజ్ సిఐ.బద్యనాథ్ చౌహాన్ కు ఎక్సైజ్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా బద్యనాథ్ చౌహాన్,రాష్ట్ర ఎక్సైజ్ గెజిటెడ్ అధికారుల ఫోరం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఆమనగల్ ఎక్సైజ్ సిఐ.బద్యనాథ్ చౌహాన్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆమనగల్లు ఎక్సైజ్ కార్యాలయంలో కల్వకుర్తి తాలూకా గౌడ సంఘం కన్వీనర్ మోకరాల అశోక్ గౌడ్,వెల్జాల్ తిరుమణి రాఘవేందర్ గౌడ్ శాలువతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలకుంట రామకృష్ణ,రాఘవేందర్ గౌడ్,శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా గీతావాహిని ఆధ్వర్యంలో గీతా పారాయణం



నేటి శుభోదయ వికారాబాద్ 30 డిసెంబర్ : గీతావాహిని ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతి ఏకాదశికి గీతా పారాయణం జరుగుతుంది... అలాగే ఇవాళ కూడా ముక్కోటి ఏకాదశి సందర్భంగా



గీత వాహిని ఆధ్వర్యంలో గణేష్ కట్ట, మైసమ్మ గుడి, శివాజీ నగర్ వద్ద గీతా పారాయణం చేసుకోవడం జరిగింది. గీత వాహిని సభ్యులు వివిధ ఆలయాలలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకుని గణేష్ కట్ట వద్ద పారాయణంలో పాల్గొనడం జరిగింది. ముక్కోటి ఏకాదశి అంటే ఈ ఒక్క ఏకాదశి జరుపుకున్న మూడు కోట్ల ఏకాదశి జరుపుకున్న పుణ్యం వస్తుంది ఇవాళ పుత్ర పుత్రద ఏకాదశి కూడా అంటారు.. అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా గీత వాహిని ఆధ్వర్యంలో వివిధ పుణ్యక్షేత్రాలలో సంపూర్ణ భగవద్గీత పారాయణ కార్యక్రమం చేయడం జరిగింది.. దాంట్లో భాగంగా జనవరి 19, 2026 న 85 మంది గీతా వాహిని సభ్యులచే ద్వారకాలో సంపూర్ణ భగవద్గీత పారాయణానికి బయలుదేరడం జరుగుతుంది. ముక్కోటి ఏకాదశి పారాయణం లో గీతా వాహిని కమిటీ సభ్యులు శ్రీదేవి, లావణ్య, విజయ ,మాధురి, సునీత ,స్వాతి ,ఝాన్సీ రాణి, నీరజ ,నాగరాణి, వరలక్ష్మి, మమత ,లక్ష్మి సరల, సరిత, కె. విజయ్ గారు పాల్గొనడం జరిగింది.

# షాద్ నగర్ పోలీసు శాఖ పునర్వ్యవస్థీకరణ

**ఇకపై షాద్ నగర్ కు డీసీపీ అధికారి ఏర్పాటు**
**షాద్ నగర్ డిసిపి జోన్ పరిధిలో 9 మండలాలు**
**షాద్ నగర్, ఆమన్ గల్ ప్రాంతాలకు వేరువేరుగా ఇద్దరు ఏసీపీలు**
**షాద్ నగర్ ఏసిపి పరిధిలో చౌదరి గూడెం, కొందుర్గు, కొత్తూరు, నందిగామ, షాద్ నగర్**
**ఆమన్ గల్ ఏసిపి పరిధిలో అమన్ గల్, కేశంపేట, మాడుగుల, తలకొండపల్లి**
**ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోకి షాద్ నగర్ నియోజకవర్గం**
**ప్రజలకు మెరుగైన సేవలు**
**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



షాద్నగర్ నియోజకవర్గం మీరు శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 30: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ కమిషనరేట్లను పునర్వ్యవస్థీకరణ చేస్తూ నిర్ణయం తీసుకోవడంతో నూతనంగా ఏర్పాటుచేసిన ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోకి షాద్ నగర్ చేరింది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గెజిట్ లో షాద్ నగర్, ఆమన్ గల్ లను కలిపి ఒక డిసిపి జోన్ గా ఏర్పాటు చేశారు. ఇందులో షాద్ నగర్ డిసిపి జోన్ హెడ్ క్వార్టర్ కార్యాలయంగా ఉండడం విశేషం. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఫ్యూచర్ సిటీ కోసం కొత్త కమిషనరేట్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఇప్పుడు షాద్ నగర్ కు డిసిపి అధికారి కొత్తగా నియామకము జరుగుతుంది. షాద్ నగర్ డిసిపి జోన్ పరిధిలో మొత్తం తొమ్మిది మండలాలు చేరాయి. ఇందులో షాద్ నగర్ ఏసిపి పరిధిలో చౌదరి గూడెం, కొందుర్గు, కొత్తూరు, నందిగామ, షాద్ నగర్ ప్రాంతాలు ఉండగా అమన్ గల్ ఏసిపి పరిధిలో అమన్ గల్, కేశంపేట, మాడుగుల, తలకొండపల్లి మండలాలు ఉన్నాయి. అయితే నియోజకవర్గంలోని కేశంపేట మండలం ఆమన్ గల్ ఏసిపి పరిధికి వెళుతుంది. మిగతా పోలీస్ స్టేషన్లను షాద్ నగర్ ఏసిపి పరిధిలోకి వస్తాయి. ప్రభుత్వం ఈ నూతన నిర్ణయం తీసుకోవడంతో గతంలో నందిగామ, కొత్తూరు మండలాలకు శంషాబాద్ ఏసిపి పరిధి నుండి విముక్తి లభించినట్టు అయింది.

### ప్రజలకు మెరుగైన సేవలు - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు శాంతిభద్రతలలో మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఫ్యూచర్ సిటీతో ఈ ప్రాంతాన్ని అనుసంధానం చేయడం ఆసక్తికర పరిణామం అని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గతంలో నందిగామ కొత్తూరు ఈ నియోజకవర్గం నుండి వేరుగా శంషాబాద్ ఎసిపి పార్థికి వచ్చేవని ఇప్పుడు షాద్ నగర్ హెడ్ క్వార్టర్ గా డిసిపి అధికారి కార్యాలయం మనవద్దని ఏర్పాటు కావడం సంతోషించదగ్గ పరిణామం ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు శాంతి పద్ధతుల పరిరక్షణ నేర నియంత్రణలో భాగంగా పోలీస్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరణ చేసిన ప్రభుత్వం భవిష్యత్తులో ఫ్యూచర్ సిటీ నిర్మాణం కోసం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం విశేషమని చెప్పారు. అదేవిధంగా డిసిపి జోన్ గా ఈ ప్రాంతాన్ని ఏర్పాటు చేసే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డిని తాను కలిసినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎస్పి రంక్ అధికారి షాద్ నగర్ కేంద్రంగా ఉండడం శుభపరిణామం శాంతిభద్రతల విషయంలో మెరుగైన సేవలు అందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేశంపేట మండలం ఏసిపి పరిధి ఆమన్ గల్ ఏర్పాటు కావడంతో తిరిగి ఆ మండలాన్ని ఇక్కడ చర్చేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడతానని ఎమ్మెల్యే ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

# ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం పుణ్యఫలం

### ఈ ఏడాది చివరి మంగళవారం పుష్య మాసం

మంథని, డిసెంబర్-30, నేటిశుభోదయ: ఈ సంవత్సరం చివర మంగళవారం పుష్య మాసంలో వచ్చిన ముక్కోటి ఏకాదశి ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీ





నారాయణ స్వామి దేవాలయంలో ఉదయం నాలుగు గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామివారు భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనమిచ్చారు. ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. విశేష సంఖ్యలో భక్తులు స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుని పునీతులయ్యారు.



### ముక్కోటి ఏకాదశి ప్రాముఖ్యత:

ముక్కోటి ఏకాదశి పర్వదినం రోజున శ్రీ విష్ణుమూర్తి ని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకుంటే అనంతమైన పుణ్యఫలం దక్కుతుంది. ఉత్తర దిక్కుకు ధనము, సంపద వంటి వాటికి ప్రాముఖ్యత ఉంటుంది. అన్నింటికంటే మించి ఈ విశాల విశ్వమంతా కూడా తన చుట్టూ తానూ తిరుగుతూ సూర్యుడి చుట్టూ తిరుగుతుంది అనుకుంటే ఈ విశ్వంలో ఉండే అంతర్భాగము ఆక్సిల్ అంటారు. ఉత్తర దిగ్భాగ మార్గాన్ని అనుసరించి ఇంక రెండు మూడు రోజులలో సూర్యనారాయణ మూర్తి ఉత్తర దిగ్భాగంలో ప్రయాణం చేస్తూంటాడు. ఈరోజున మనం ఉత్తర దిగ్భాగంతో ప్రయాణం ప్రారంభం చేసినట్లయితే తప్పకుండా కైవల్యం లభిస్తుంది. ఈ భూమితో ఉండే ఆకర్షణ సంబంధిత సంబంధాలన్నీ కూడా తొలగిపోయి ఆ శ్రీమన్నారాయణ మూర్తిని చేరుకుంటాము. భవ బంధనాలన్నీ కూడా తొలగిపోతాయి. వైకుంఠ ఏకాదశి కథ, ముప్పది మూడు కోట్ల దేవతలతో ఆ స్వామి ఈనాడు మనకు దర్శనమిస్తాడు. మూడు కోట్లతో రంగధాముని దర్శనమిస్తాడు. ఇలా చెప్పి ఆలయాల వైపు మనల్ని మరల్చారు. స్వామి దర్శనం చేసుకోండి అంటూ అనుజ్ఞనిచ్చారు. మన ప్రయత్నం కాకుండా గురువుతో ప్రయత్నం కావాలి. స్వప్రయత్నం ధర్మము. కాబట్టి నారాయణుడే అటువంటి మనలో జ్ఞానమును ప్రేరేపించు వాడు. ఆయన ప్రపన్నుడు. అడిగిన వాళ్ళందరికీ కూడా ఆశ్రయం ఇచ్చే ప్రపన్నుడు. ఎవరిని రక్షించాలా? అని సంసిద్ధుడై ఉంటాడుట. కాబట్టి ఉత్తర ద్వార దిశగా మనం ప్రయాణం చేస్తే తప్పకుండా కోరిన కోరికలు నేరవేరుతాయి. అన్నింటికంటే కోరవలసినది ఏమున్నది? - ఈ లోకంతో భవ బంధనాలనుంచి విముక్తి. మోక్షము అంటే "ముచిల్ మోక్షణే" అని అర్థం. బంధనాలనుంచి ముక్తిని పొందడము, విముక్తిని కలిగించుకోవడము అని అర్థం. అందుకే ఉత్తర దిశ ఇంత ప్రాముఖ్యం కలది, ఇంతగా విశేషత ఈ పండుగకు ఉన్నది.

# రైతులకు న్యాయమైన రుణ పరిమితులు నిర్ణయించడమే లక్ష్యం

**ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**రైతులకు మరింత మేలు చేసే వైవిధ్యమైన పంటలను ప్రోత్సహిస్తూ రుణ విధానాలు**
**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పంటల వారీగా రుణ పరిమితుల ఖరారు**
**ఖమ్మం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నందు 2026-27 సంవత్సరానికి వ్యవసాయ రుణాల స్కేల్ ఆఫ్ ఫైనాన్స్పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: వ్యవసాయ ఖర్చులు ఏటేటా పెరుగుతున్న క్రమంలో రైతులకు వాస్తవికంగా, న్యాయంగా రుణ పరిమితులు నిర్ణయించాల్సిన అవసరం ఉందని, రైతులకు సహకార



బ్యాంకులే ఆర్థికంగా ప్రధాన ఆధారంగా నిలవాలని డిసిసి బ్యాంక్ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ పరిధిలో 2026%-%27 సంవత్సరానికి సంబంధించి వివిధ పంటలపై స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిర్ణయాలపై డిసిసి బ్యాంక్ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్, జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సమావేశ మందిరంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పంటల సాగు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చోట సవరణలు చేసేందుకు సమావేశంలో చర్చ జరిగింది. ముందుగా డిసిసి బ్యాంక్ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత బ్యాంకు సందర్శించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బ్యాంకు కార్యకలాపాలను పరిశీలించారు. 2026 నూతన సంవత్సర




క్యాలెండర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎరువులు, విత్తనాలు, సాగునీరు, కూలీల ఖర్చులు, యంత్రాల అద్దె వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని భూమి స్థాయిలో రైతులకు మేలు చేసే విధంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఉండాలని అన్నారు. రైతు వ్యవసాయంలో లాభసాటిగా ప్రోత్సహించేందుకు అవసరమైన ఆర్థిక భరోసా కు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిజమైన ఖర్చులకు అనుగుణంగా ఉండాలన్నారు. సహకార బ్యాంకులు రైతుల నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవశ్యకత ఉందని స్పష్టం చేశారు. వరి, జొన్న, మక్క, రాగి, సజ్జలు, గోధుమలు, మైనర్ మిల్లెట్స్, రెడ్గ్రామ్ , మినుములు, పెసర్లు, వేరుశనగ, పత్తి, నువ్వులు, చెరుకు, పలు రకాల పూలు, కూరగాయలు, పైకప్పు తోటలు, వివిధ రకాల పండ్లు, సాగు తోటలు, తదితర పంటలకు ప్రాంతాల సాగు పరిస్థితులు, పాడి పశువులు, ఆవులు, గొర్రెలు, మేకలు పెంపకంపై ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల అనుగుణంగా ప్రతిపాదిత రుణ పరిమితులపై విస్తృతంగా చర్చ జరిగింది. అవసరమైన చోట సవరణలు చేసి తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. రైతు వ్యవసాయం చేసేందుకు ధైర్యంగా ముందుకు వచ్చేందుకు, దానికి అవసరమైన ఆర్థిక భరోసా ఇవ్వాల్సిన బాధ్యత సహకార బ్యాంకులది అన్నారు . రైతు నష్టపోకుండా ప్రతి రూపాయి రుణం రైతు పంటకు, రైతు అభివృద్ధికి గుర్తింపుగా మారాలని, పారదర్శకంగా, సమయానికి రుణాలు అందించడం ద్వారా రైతుల నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో బ్యాంకు అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. రైతులకు గరిష్ట ప్రయోజనం చేకూర్చేలా తుది నిర్ణయాలు తీసుకుని ప్రతిపాదనలు పంపనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో డిసిసి బ్యాంక్ సీఈఓ వెంకట అదిత్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక మరణం కుటుంబాన్ని కలచివేసింది

## బాధిత కుటుంబానికి అండగా సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: మండలంలోని పోమాల్ పల్లి గ్రామంలో గత రాత్రి చింతగూడెం బాలయ్య ఆకస్మిక మరణం చెందారు.విషయం తెలుసుకున్న సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి కుటుంబాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ఖర్చుల కోసం గాను సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,పూజారి రవి నగదు ఇవ్వడం జరిగింది.బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో వార్డు సభ్యులు నిదురం జంగయ్య యాదవ్,రాఘవేందర్ జీ, హనుమగళ్ల బాలయ్య, దాసరి నర్సింలు,యువకులు మీసాల జంగయ్య,పోలేపోగు శ్రీకాంత్, దాసరి హనుమంతు,బ్యాగరి శ్రీశైలం,గ్రామస్తులు ఉన్నారు...

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు కలెక్టర్ కార్యాలయానికి వచ్చే వారు బొకేలు, పుష్ప గుచ్ఛాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపు నిచ్చారు



నేటి శుభోదయ వికారాబాద్ 30 డిసెంబర్ : నూతన సంవత్సరం సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు బొకేలు,శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, దుప్పట్లు ఇతర సామాగ్రి ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. పేద విద్యార్థులకు ఉపయోగ పడతాయని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పేద పిల్లలకు విద్యా సామాగ్రి ఇవ్వడం ద్వారా పిల్లల చదువుకు ఉపయోగ పడతాయని, చలి కాలం దుప్పట్లు అందించడం వలన వారి ఆరోగ్యపరంగా ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు.

# రైతు బజార్ ను సందర్శించిన

## వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు



నేటి శుభోదయ వికారాబాద్ 30 డిసెంబర్ : రైతుల సంక్షేమమే మా ధ్యేయం: వికారాబాద్ (వి ఎం సి) చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం.. వారి సమస్యల పరిష్కారమే మా మొదటి ప్రాధాన్యత" అని వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన మొదటి పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు కీలక అంశాలను వెల్లడించారు: అభివృద్ధి పనులు: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ గారి సహకారంతో వికారాబాద్ రైతు బజారును అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.

### రైతు కార్డుల జారీ:

కూరగాయలు విక్రయించే రైతులకు మరియు వ్యాపారస్తులకు ప్రత్యేకంగా 'ఐడి కార్డులను' అందజేస్తామని దీనివల్ల నిజమైన రైతులకు మార్కెట్‌లో సరైన గుర్తింపు, సౌకర్యాలు లభిస్తాయని పేర్కొన్నారు.

### సమస్యల పరిష్కారం:

పాలక మండలి వైస్ చైర్మన్, డైరెక్టర్ల సూచనల మేరకు రైతుల సమస్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం రైతు బజారును సందర్శించి, క్షేత్రస్థాయిలో రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య వచ్చినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం, కమిటీ డైరెక్టర్లు , మార్కెట్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నూతి సత్యనారాయణను కలిసిన వనమా హరిబాబు



వైరా నేటి శుభోదయ : ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని గొల్లపూడి పులిగొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్దకు విచ్చేసిన డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణను మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన వనమా హరిబాబు మర్యాదపూర్వకంగా కలసి ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పులిగొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం చుట్టుపక్కల ప్రాంతాలైన పాలడుగు గొల్లపూడి గన్నవరం రాపల్లి గ్రామాల్లో గల పేదవారిని గుర్తించి దేవాలయం దగ్గర అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తే ఒక నూతన గ్రామం ఏర్పడి ఆలయ అభివృద్ధికి తోడ్పడుతుందని, ఈ దేవాలయం చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న పేదవారిని దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమానికి శ్రీకారంచుట్టాలనితెలియజేశారు.డిసిసిఅధ్యక్షులునూతిసత్యనారాయణ సానుకూలంగా స్పందించి తప్పకుండా ఇట్టి విషయాన్ని నాపై నాయకులకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు.

# సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి. -పాదిలి హరినాథ్



వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ 14 వ వార్డు బాలాజీ నగర్ నందు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గోడ గడియారాల ను వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్, మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు రాంపూడి రోశయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదిలి హరినాథ్ మాట్లాడుతూ.వైరా నియోజకవర్గంలో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో వైరా మున్సిపాలిటీ 14 వ వార్డు నందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఫోటో ఉన్న గోడ గడియారాలును నూతన సంవత్సర సందర్భంగా వార్డు ప్రజలకు అందించామని ఈ సందర్భంగా తెలిపారు ప్రభుత్వ కార్యక్రమాలను వార్డు ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆశీర్వదించాలని తెలిపారు 14 వ వార్డులో మిగిలిపోయిన పనులన్నీ ఇందిరమ్మ ఇళ్ళను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలుతీసుకుంటున్నామని ఈ సందర్భంగా తెలిపారు . కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తుందని ఈ సందర్భంగా వారికి వివరించారు ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు గద్దె నీరజ, సోమవరం గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు పమ్మి వెంకయ్య, భూక్యా రాముడు, ధీరావత్ వెంకటేశ్వర్లు, వాంకుడోతూ భిక్యా, తేజవత్ నాగేశ్వరరావు, రేగళ్ళ శ్రీను, ఏదునూరి కోటయ్య, పమ్మి విజయ్ కుమార్, కర్లకంటి రాజా, కర్లకంటి నవీన్, తేజవత్ స్వామి, పమ్మి గోపాల్ రావు, బోడా శ్రీను, వెంకటి, తదితర పాల్గొన్నారు....

# ఏదులాపురం మున్సిపాలిటీలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతాం

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
## ఏదులాపురం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, ఏదులాపురం, నేటి శుభోదయ ::: ఏదులాపురం మున్సిపాలిటీలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి



అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ లో ఏదులాపురం చెరువు నాలాపై రూ. 20.25 లక్షలతో చేపట్టనున్న కల్వర్ట్ నిర్మాణ పనులకు, సాయి గణేష్ నగర్ లోని ఎన్.ఎస్.పి. కాల్వపై రూ. 15.70 లక్షలతో చేపట్టనున్న కల్వర్ట్, పోలేపల్లి డబుల్ బెడ్ రూం కాలనీలో రూ. 25 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నేడు ఏదులాపురం మున్సిపాలిటీలో 2 కల్వర్ట్ లు, డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీలో అవసరమైన సిసి రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎటువంటి వెనకడుగు వేయకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో వందకు వంద శాతం ప్రతి రోడ్డును సిమెంట్ రోడ్డుగా మారుస్తామని, దాంతో పాటు డ్రైనేజ్ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి ఎక్కడ ఇబ్బందులు లేకుండా చేసి ఏదులాపురంను రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ మున్సిపాలిటీగా తయారు చేస్తామని తెలిపారు. శాశ్వతంగా త్రాగునీటి తో సహా స్థానికంగా కావలసిన మౌళిక వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చేందుకు ప్రభుత్వం పని చేస్తున్నదని, పేదలకు సన్న బియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుతో పాటు పాత రేషన్ కార్డులో పేర్లను చేర్చడం, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, పిల్లలకు మంచి విద్య అందించాలనే లక్ష్యంతో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. రైతును రాజు చేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వచ్చిన మొదటి 9 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలు 25 లక్షల రైతన్నలకు చెందిన రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తూ, ప్రతి సోమవారం నాడు లబ్ధిదారులు కట్టిన ఇంటి లెవెల్ ననుసరించి చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో పాలేరు నియోజకవర్గంలో మరిన్ని కార్యక్రమాలు చేయడంతో పాటుగా ఏదులాపురం మున్సిపాలిటీలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తెలంగాణలోనే రోల్ మోడల్ మున్సిపాలిటీగా చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పోలేపల్లి డబల్ బెడ్ రూంల 56 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో జి.



నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవో 252లో కొన్ని సవరణలు చేయండి

## మంత్రి పొంగులేటికి టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం అభ్యర్థన



హైదరాబాద్ నేటి శుభోదయ ::: జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో, కొత్త మార్గదర్శకాలతో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 252లో కొన్ని సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జీవో పై చర్చించడంతో పాటు వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన తమ సంఘం ముఖ్యుల సమావేశం, 252జీవో ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, జర్నలిస్టుల నుండి వ్యక్తం అవుతున్న అభ్యంతరాలు, జీవో లో లోటుపాట్లపై చర్చించి, కొన్ని సవరణలు అవసరమనే అభిప్రాయానికి వచ్చినట్లు మంత్రితో తెలిపారు. గతంలో అక్రెడిటేషన్ కార్డులతో డెస్క్ జర్నలిస్టులందరికీ కాకుండా కొందరికి మాత్రమే న్యాయం జరిగేదని, ప్రస్తుతం అలా కాకుండా బస్ పాస్ లతో సహా ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డెస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవో లో సవరించాలని ఆయన కోరారు. కేబుల్ టీవీ ఛానెల్స్ కు సంబంధించి, జీవో లో పేర్కొన్న అస్పష్టతను సరిచేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా, సదరు మండలంలో ప్రధాన డేట్ లైన్ లను గుర్తించి, వాటి ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేందుకు జీవో ను సవరించాలని కోరారు. చిన్న పత్రికలకు సర్క్యులేషన్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. ప్రధాన పత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెల్స్ కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాలయాల సిఫారసుల మేరకు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషా కనక, ఇతర భాషల సర్క్యులేషన్ లతో, గ్రేడింగ్ లతో వాటిని పోల్చకుండా, ఉర్దూ పత్రికలు సర్క్యులేట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కేటగిరి క్రింద జిల్లా, మండల స్థాయిల్లో ఉర్దూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేలా జీవో లో పొందుపర్చాలని కోరారు. వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందడానికి, జీవో లో పేర్కొన్న వృత్తి అనుభవాన్ని కొంత తగ్గిస్తూ సవరించాలని మంత్రిని ఆయన కోరారు. టీయూడబ్ల్యూజే అభ్యర్థనపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, త్వరలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి, ఏమైనా లోటుపాట్లుంటే సరిచేసుకుందామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వి.యాదగిరి, రాష్ట్ర కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, ఎం.డి.గౌస్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు ఉన్నారు.

### టీయూడబ్ల్యూజే సూచనలను పరిశీలిస్తాం

జీవో 252పై తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం లిఖిత పూర్వకంగా చేసిన సూచనలను పరిశీలిస్తామని, మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాలు శాఖ కమిషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత సమావేశాన్ని నిర్వహించి జర్నలిస్టు సంఘాల అభిప్రాయాలు స్వీకరిస్తామన్నారు.

# 'ఉభయ తెలుగు రాష్ట్ర ప్రజలకు ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు'

## బిజెపి సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు ముక్కోటి ఏకాదశి మహా పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారని బిజెపి సీనియర్ నేత నీరుకొండ వీరన్న చౌదరి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్ర తెలంగాణ ఉభయ రాష్ట్ర తెలుగు ప్రజలకు వైకుంఠ ఏకాదశినిపురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి శుభాకాంక్షలు తెలియజేశారు.తూర్పుగోదావరి జిల్లా కోరుకొండలో కొలువైఉన్న స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ముక్కోటి ఏకాదశి నిపురస్కరించుకొని స్వామివారిని మంగళవారం వీరన్న చౌదరి దర్శించుకునిప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో



మాట్లాడుతూ,ప్రతి ముక్కోటి ఏకాదశికి కోరిన కోర్కెలు తీర్చే కోరుకొండశ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ప్రతి సంవత్సరం ఉత్తర ద్వార దర్శనానికి ఆనమయితీగా స్వామి వారి సన్నిధికే వస్తున్నానని వీరన్న చౌదరి పేర్కొన్నారు. భక్తులు స్వామివారి దర్శనానికి విచ్చేసి ఆలయం దినదిన అభివృద్ధికి తోడ్పడుతున్నారని, వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఎండోమెంట్ అధికారులు



ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణలో కొంత అలసత్వం వహిస్తున్నట్లు తెలుస్తుందన్నారు. అలాగే ప్రజలు భక్తి భావంతో వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారన్నారు. రానున్న పుష్కరాలను కూటమి నాయకులు రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, స్థానిక పార్లమెంట్ మెంబర్ దగ్గుబాటి పూరందేశ్వరి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు అనంత వెంకటరమణ చౌదరిలు విజయవంతం చేయడానికి పటిష్టమైన ప్రణాళికలు రూపొందిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరఫున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంటిపూడి రాజేంద్రప్రసాద్, ముల్లపూడి మురళీకృష్ణ, కోయిలమూడి వెంకటేశ్వరరావు, రెడ్డి వెంకన్న దొర, తగరంపూడి గణపతి, ఉప్పలపాటి అబ్బులు,దాసరి సుబ్బారావు, చీర్ల ఆది విష్ణు,పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్పాహారం అందించిన మందా బుచ్చిబాబు



రఘునాథపాలెం, నేటి శుభోదయ ::: మండల కేంద్రమైన రఘునాథపాలెంలోని శ్రీశ్రీశ్రీ బాలాంజనేయ స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు మందా బుచ్చిబాబు ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారాన్ని అందించారు. మంగళవారం ముక్కోటి సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు అల్పాహారాన్ని అందించి తన భక్తిభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పూలమాలతో సీతారామ చంద్రుల వారిని అలంకరించి ఆ దేవుని సన్నిధిలో" హరే రామ ,హరే కృష్ణ "ఏక నామంతో దేవుని ప్రాంగణం మొత్తం భక్తులు భక్తి పారవశ్యం, భజన కార్యక్రమాలతో మారుమ్రోగింది. భజన కార్యక్రమం చేసిన భక్తులందరికీ అల్పాహారాన్ని ఏర్పాటు చేయించిన మందా బుచ్చిబాబును భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కన్నేటి పూర్ణయ్య , జంగాల నరసింహారావు, జంగాల సాయి, బోడ నాగేశ్వరరావు, బోడ కృష్ణ, బండారు రామ్మూర్తి, కన్నేటి రజిత, చావ సరోజిని, నల్లమోతు అప్పమ్మ, తక్కెళ్ళ పాటి పద్మావతి, తక్కెళ్ళ పాటి లక్ష్మి, ఈలపోల రమణ, లక్ష్మి, వాం క్లోత్ భద్రమ్మ, అల్లిక అనసూర్య, మొదలగు భక్తులు భజన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వికారాబాద్ ఆదర్శ నగర్ లో త్రాగు నీటి కష్టాలు పట్టించుకొని మున్సిపల్ అధికారులు



నేటి శుభోదయ వికారాబాద్ 30 డిసెంబర్ : వికారాబాద్ పట్టణం, ఆదర్శ నగర్‌లో త్రాగు నీటి మోటారు ఖరాబ్ – ప్రజలు అవస్థలు వికారాబాద్ పట్టణంలోని ఆదర్శ నగర్ ప్రాంతంలో త్రాగునీటి సరఫరాకు ఉపయోగించే మోటారు ఆఫ్ కావడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొన్ని రోజులుగా నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో ఇళ్లలో త్రాగునీటికి తీవ్ర కొరత ఏర్పడింది. మోటారు చెడిపోవడంతో ట్యాంకులకు నీరు చేరకపోవడం వల్ల ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రజలు నీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకోవాల్సి రావడంతో రోజువారీ పనులకు ఆటంకం కలుగుతోందని, అధికారులు వెంటనే స్పందించి మోటారును మరమ్మతు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించాలని శివాజీ నగర్ వాసులు కోరుతున్నారు.



## నూతన సంవత్సర స్వాగతానికి సిద్ధమైన పూల బొకేలు

### జోరందుకున్న అమ్మకాలు

### కడియం నుంచి రాష్ట్ర నలుమూలలకు



ఏలూరు, నేటి శుభోదయ ::: "2026" నూతన సంవత్సరానికి శుభాకాంక్షలు తెలపడంలో పూల బొకేలు కీలకపాత్ర పోషిస్తాయి. పలు రకాల పువ్వులు,ఆకులతో ఈ బొకేలు తయారు చేస్తుంటారు.పూలకు ప్రసిద్ధి చెందిన తూర్పుగోదావరి జిల్లా కడియం మండల వ్యాప్తంగా తయారయ్యే ఈ బొకేలు రాష్ట్రం నలుమూలలకు సరఫరా అవుతాయి.గురువారం జరిగే ఈ నూతన సంవత్సర వేడుకలకు అవసరమైన బొకేలను మంగళవారం నుంచి పెద్ద ఎత్తున తయారీ మొదలుపెట్టారు. కడియపులంక కేంద్రంగా తయారయ్యే ఈ బొకే లకు ఎక్కడలేని డిమాండ్ ఉంటుంది. కడియపులంకతో పాటు బుర్రిలంక, కడియం, కడియపుసావరం తదితర గ్రామాల్లో ఈ బొకేల తయారీ చేపడుతున్నారు. కడియపులంక అంతర్రాష్ట్ర పూల మార్కెట్లో పువ్వులు కొనుగోలు చేసి రాష్ట్ర నలుమూలలకు బస్సులు,రైళ్లు ద్వారా సరఫరా చేస్తారు.అదే మాదిరిగా ఈ బొకేలను ఆర్డర్లపై తయారు చేస్తున్నారు. వందలాది మంది ఇప్పుడు ఈ బొకేల తయారీలో నిమగ్నమై ఉన్నారు. వంద రూపాయలు బొకే నుంచి ఆర్డర్ పై పదివేల రూపాయల విలువైన బొకే లను కూడా ఇక్కడ తయారు చేస్తున్నారు. బెంగుళూరు, ఊటీ తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పూలను దిగుమతి చేసుకొని బొకేలు తయారు చేస్తున్నారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, గుంటూరు, కృష్ణా జిల్లాలతోపాటు ఉభయగోదావరి జిల్లాలకు ఇక్కడ బొకేలు పెద్ద మొత్తంలో తీసుకెళ్లి రిటైల్ గా అమ్మకాలు సాగిస్తుంటారు.ఈ బొకేల తయారీలో ఇతర రాష్ట్రాలనుండి దిగుమతి చేసుకున్న జర్బరా,ఆర్కెడ్,స్నోన్ బాల్,గ్లాడ్,తార్నుషన్, రిషాంత్,డచ్చీ రోజెస్ వంటి ఖరీదైన పూలను వినియోగిస్తారు.అలాగే వీటిని తయారు చేసే కార్మికులను కూడా ఇతర రాష్ట్రాలనుండి తీసుకొచ్చారు.

## కోరుకొండ క్షేత్రంలో కన్నుల పండువగా ముక్కోటి ఏకాదశి వేడుకలు.. స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం..!

### శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్తర ద్వార దర్శనం కోసం బారులు తీరిన భక్తజనం..

### హాజరైన 'రుడా' చైర్మన్ 'బొడ్డు'.. బీజేపీ నేత 'నీరుకొండ'....ఇతర ప్రముఖులు..





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): అతి పవిత్ర ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం కన్నుల పండుగ గా జరిగింది. జిల్లా నలుమూలల నుంచి స్వామివారు భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి పోటెత్తారు. అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్.పి



రంగరాజ బట్టర్ నేతృత్వంలో ఆలయ ప్రధాన అర్చకుల సారధ్యంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆలయం ప్రాంగణం నందు వేకువజామునే నిర్వహించిన స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో రాజమహేంద్రవరం 'రుడా' చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.



అలాగే బిజెపి సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో హాజరైన భక్తులు స్వామివారిని దర్శనం చేసేందుకు బారులు తీరారు. అనంతరం స్వామివారిని పల్లకిలో ప్రత్యేకంగా అలంకరించి, మంగళ వాయిద్యాలు, వేద పండితులతో గ్రామంలో ఊరేగింపు జరిపారు.



అనంతరం స్వామి వారి ఆలయ ప్రాంగణంలో భక్తులకు తీర్థ ప్రసాదలను పంపిణీ చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తులకు భారీ అన్న సమారాధన చేపట్టారు. ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం అధికారులు, స్థానిక నాయకులు, అదేవిధంగా వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో 14 వేల 388 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు లభ్యం

### - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి యూరియా పంపిణీ ప్రారంభం

### యూరియా లభ్యతపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 14 వేల 388 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు 10 వేల 88 మెట్రిక్ టన్నుల స్టాక్ వచ్చిందని, జిల్లాలో మరో 4300 మెట్రిక్ టన్నుల స్టాక్ రిజర్వ్ ఉందని కలెక్టర్ తెలిపారు. యూరియా సరఫరాలో ఎటువంటి కొరతలు లేవని తెలిపారు. మన జిల్లాలో ఇప్పటివరకు రైతులకు 18 వేల 982 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో యూరియా బుకింగ్ యాప్ వచ్చే వరకు ఆఫ్ లైన్ పద్ధతిలో రైతు పట్టాదారు పాస్ పుస్తకం పరిశీలించి యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 82 ప్యాక్స్ కేంద్రాలు, 84 ప్రైవేట్ డీలర్ల ద్వారా యూరియా సరఫరా చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో యూరియాకు ఎటువంటి కొరత లేదని, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ప్రతి కొనుగోలు కేంద్రం ద్వారా యూరియా అందిస్తున్నామని రైతులు ఆందోళన చెందకుండా అవసరమైన మేర మాత్రమే యూరియా కొనుగోలు చేసి తీసుకుని వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎస్ ఎం విజయ్ కుమార్.,, ఐపిఎస్

### సిద్దిపేట పోలీస్ కమిషనర్



**నేటి శుభోదయ సిద్దిపేట రిపోర్టర్: చేర్యాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ పొన్నమల్ల నరేందర్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను, చికిత్స వైద్యులు డిసెంబర్ 29న 'బ్రెయిన్ డెడ్' గా ప్రకటించారు. ఆయన భార్య పొన్నమల్ల రుక్మిణి తన భర్త అవయవాలను దానం చేసేందుకు సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. నరేందర్ నుండి సేకరించిన రెండు కిడ్నీలు, కాలేయం మరియు గుండెను నలుగురు ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు అమర్చి వారికి పునర్జన్మ ప్రసాదించారు. ఈ నిర్ణయం తీసుకున్న నరేందర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ కృతజ్ఞతలు తెలియజేశాడమైనది.**

## భూపాలపల్లి ఎస్సీ హాస్టల్ లో విద్యార్థిని కొట్టిన ఘటన పై వార్డెన్ సస్పెండ్

### పోలీస్ కేసు నమోదు...

### భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



మంథని/భూపాలపల్లి, డిసెంబర్-30 నేటి శుభోదయ: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో విద్యార్థిని కొట్టిన ఘటనపై వార్డెన్ ను సస్పెండ్ చేసి పోలీస్ కేసు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్సి హాస్టల్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో ముఖాముఖీ అయ్యి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డిగ్రీ చదువుతున్న హాస్టల్ విద్యార్థిని కొట్టడం చాలా బాధాకరమని, తక్షణమే ఎస్సి అభివృద్ధి అధికారి ద్వారా విచారణ నిర్వహించి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఈ



ఘటనపై సమగ్ర విచారణ జరిపి వార్డెన్ పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. హాస్టల్లో జరిగిన ఈ ఘటనపై ప్రాథమిక విచారణ అనంతరం, విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు మరియు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినందుకు వార్డెన్ను తక్షణమే సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు బాధ్యురాలిపై శాఖాపరమైన చర్యలే కాకుండా, క్రిమినల్ కేసు కూడా నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంక్షేమ అధికారిని ఈ ఘటనపై ప్రత్యేక విచారణాధికారిగా నియమించామని, ఇప్పటికే హాస్టల్ను సందర్శించి, విద్యార్థినులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించామన్నారు. బాధిత విద్యార్థినికి మరియు హాస్టల్లోని ఇతర విద్యార్థినులకు తగిన కౌన్సెలింగ్ ఇచ్చి, వారిలో మనోధైర్యాన్ని నింపేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. హాస్టల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తామని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు మరియు రెసిడెన్షియల్ స్కూళ్లలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేసేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. విద్యార్థుల భద్రత ప్రథమ ప్రాధాన్యతని, చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్ట పరంగా కఠినంగా శిక్షించబడతారని ఆయన స్పష్టం చేశారు. హాస్టల్ లో ప్రవేశించిన వ్యక్తి ఎవరు అనేది విచారణ జరుగుతున్నదని, విచారణ నివేదిక రాగానే సంబంధిత వ్యక్తిపై పోలీస్ కేసు నమోదుతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎస్సీ అభివృద్ధి అధికారి ఇందిర, సంక్షేమ అధికారి మల్లేశ్వరి, డీఈఓ రాజేందర్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం సర్వే పనులను జనవరి 15 వరకు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రజల దరఖాస్తులను అనవసరంగా తిరస్కరించ వద్దు

### ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సమగ్ర నివేదిక అందించాలి

### భూ సర్వే పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్







ఖమ్మం, నేటి శుభోదయ ::: నిబంధనల ప్రకారం సర్వే పనులను జనవరి 15 వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భూ సర్వే పనులపై మండలాల వారీగా సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ భూ సేకరణ పూర్తి చేయడంలో సర్వే శాఖ కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజలు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు అన్ని సైతం సర్వే సరిగ్గా చేయడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. మండలాల వారీగా సర్వేయర్ పని తీరుపై సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి రెగ్యులర్ గా రివ్యూ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు అందించిన దరఖాస్తులలో అధికంగా తిరస్కరించడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దరఖాస్తులను తిరస్కరించే సమయంలో తప్పనిసరిగా కారణాలు ఉండాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సర్వేకు సంబంధించి మండలాలకు వచ్చిన పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. చిన్న, చిన్న కారణాలకు ప్రజలు అందించిన దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. మండలాల్లో పెండింగ్ ఉన్న భూ సర్వే పనులు జనవరి 15 వరకు నిబంధనల వరకు ప్రకారం పూర్తి చేయాలని, ప్రస్తుతం భూ భారతిలో ఉన్న ప్రభుత్వ భూమి ఫీల్డ్ పొజిషన్ డి మార్క్ చేసి ఎంత అందుబాటులో ఉందో వివరాలు కూడా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో ప్రభుత్వ భూమి అధికంగా ఉన్న 5 సర్వే నెంబర్లను తీసుకొని డి మార్క్ చేసి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి పరిధి, విస్తీర్ణం, ఆక్రమణలకు గురైన భూమి, ఎంత ఆక్రమణకు గురైంది వాటి వివరాలతో జనవరి లోగా సమగ్ర నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, మండల సర్వేయర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్మన్ భాష శిక్షణ, ఉద్యోగం కోసం నర్సులు దరఖాస్తులు చేసుకోవాలి

### - జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక, ఉపాధి, శిక్షణ కర్మాగారాల శాఖ క్రింద రిజిస్టర్ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ఆధ్వర్యంలో అర్హత కలిగిన నర్సులకు ఉచితంగా జర్మన్ భాష శిక్షణ అందించి, జర్మనీలో పేరొందిన ఆసుపత్రుల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించుట కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జర్మన్ భాషా శిక్షణ, ఎన్రోల్మెంట్ ప్రోగ్రాం కోసం దరఖాస్తు చేసుకోవాలని, బిఎస్సి లేదా జిఎన్ఎమ్ కోర్సు చేసి ఉండి 22 నుండి 38 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉన్నవారు, కనీసం ఒక సంవత్సరం క్లినికల్ పనిచేసిన అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బి-1 స్థాయివరకు భాషా శిక్షణ అందించి, విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత జర్మనీలో స్టాఫ్ నర్స్ గా పనిచేసే అవకాశం ఉంటుందని, నెలకు సుమారు 2.5 లక్షల నుండి 3 లక్షల వరకు ఆకర్షణీయమైన వేతన ప్యాకేజీ ఉంటుందని, ఇతర వివరాలకు, నమోదు కోసం 9440051581నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనం చేసుకున్నారు...



సిద్దిపేట జిల్లా : నేటి శుభోదయ సిద్దిపేట రిపోర్టర్: వైకుంఠ ఏకాదశి పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకొని, సిద్దిపేట జిల్లా టీఎంపీస్ అధ్యక్షుడు చెంది శ్రీనివాస్ ముదిరాజ్ ఈ రోజు కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు పొందిన వారు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, కోటిలింగాల డైరెక్టర్ చెంది అనూష, లోకేష్, రాకేష్ తదితరులు పాల్గొని, సమాజానికి శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి కలగాలని స్వామివారిని ప్రార్థించారు.

## అనుమతులు లేకుండా భారీ భవనాలు నిర్మిస్తున్నారు అని ఆరోపణలు వివరణ ఇవ్వని అధికారులు




నేటి శుభోదయ వికారాబాద్ 30 డిసెంబర్ : వికారాబాద్ పట్టణంలో అక్రమ నిర్మాణాలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. అనుమతులు లేకుండానే భారీ భవనాలు నిర్మిస్తున్నారన్న ఆరోపణలపై అధికారులు మౌనం వహించడంపై



స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. పూర్తి వివరాలు. వికారాబాద్ పట్టణంలోని శిరక్ష సిటీ స్క్వేర్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాలు ఇప్పుడు వివాదాస్పదంగా మారాయి. నిబంధనలకు విరుద్ధంగా, అవసరమైన అనుమతులు లేకుండానే భారీ భవనాలు నిర్మిస్తున్నారన్న ఆరోపణలు స్థానికుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా 60 అడుగుల రహదారి పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రహదారి విస్తరణకు అడ్డుగా భవనాలు నిర్మించడంతో భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో కొంతమంది



రాజకీయ నాయకులు, అధికారులకు ముడుపులు అందాయన్న ఆరోపణలు కూడా పట్టణంలో చర్చకు దారితీస్తున్నాయి. ఈ కారణంగానే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘించినా అనుమతులు ఎవరు ఇచ్చారు? అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు? ముడుపుల ఆరోపణలపై విచారణ ఎప్పుడు జరుగుతుంది? అక్రమ నిర్మాణాలపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇక ఈ వ్యవహారంపై మున్సిపల్ అధికారులు ఎలా స్పందిస్తారన్నది ఆసక్తిగా మారింది. విచారణ జరుగుతుందా? అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉంటాయా? అన్నది వేచి చూడాల్సిందే

## సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్ ఎం విజయ్ కుమార్...




(నేటి శుభోదయసిద్దిపేట రిపోర్ట్రిపోర్టర్... లింగాల బాబు): పోలీస్ శాఖ తరపున సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు : పోలీస్ కమిషనర్ ఎస్ ఎం విజయ్ కుమార్... తాత్కాలిక ఆనందం కోసం భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. ఆనందంగా వేడుకలు జరుపుకోండి కానీ చట్టానికి లోబడి మాత్రమే డిసెంబర్ 31వ తేదీ రాత్రి 10.00 గంటల నుండి సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించబడుతుంది. డ్రంకెన్ డ్రైవ్లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి, బైండ్ఓవర్ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జిల్లాల ప్రజలు డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలకు దూరంగా ఉండాలని పలు సూచనలు చేస్తూ పోలీస్ కమిషనర్ ఎస్ ఎం విజయ్ కుమార్... ఒక ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, షీ టీమ్స్, మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో కలిసి ప్రమాదాల నివారణ, అక్రమ సిట్టింగులు, బహిరంగంగా మద్యం సేవించడం, గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధించడం వంటి సంఘటనలను అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణతో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించబడుతుంది. ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలను అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు పొందాలి. కార్యక్రమాల్లో అశ్లీల నృత్యాలకు అనుమతి ఉండదని, అలాగే వేడుకల ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు, సెక్యూరిటీ సిబ్బంది నియామకం తప్పనిసరి అని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్కెస్ట్రా, డీజేలు, మైకుల వినియోగం, బాణసంచా పూర్తిగా నిషేధించబడింది. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. మద్యం దుకాణాలు, వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లు ప్రభుత్వము అనుమతించిన సమయపాలనను తప్పనిసరిగా పాటించాలి. డిసెంబర్ 31 రాత్రి 10.00 గంటల నుండి నిర్వహించే స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్లో మద్యం సేవించి నిర్లక్ష్యంగా, వేగంగా వాహనాలు నడిపిన వారిని అదుపులోకి తీసుకొని వాహనాలు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం, బైండ్ఓవర్ వంటి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. ముఖ్యంగా యువత పై ఏదైనా కేసు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు, విదేశీ ప్రయాణాల కోసం వీసాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. యువత మద్యం సేవించకుండా జాగ్రత్త వహించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వేడుకల సందర్భంగా ఎలాంటి అపశ్రుతులు జరగకుండా వాహన తనిఖీలు, పెట్రోలింగ్, పికెట్స్, మఫ్టీ టీమ్స్, ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు వంటి ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, కుటుంబ సమేతంగా తమ ఇళ్లలో సంతోషంగా, చట్టబద్ధంగా నిర్వహించుకోవాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్ ఎం విజయ్ కుమార్... ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620